/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
25-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 266
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, బుధవారం, తిథి : ఏకాదశి మ.12.32 వరకు, నక్షత్రం: శతభిష, మ:01.30 వరకు, వర్జ్యం: సా.07.21-08.49 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.37-12.23 వరకు, రాహుకాలం: మ.12.00-01.26 వరకు



## ప్రతి ఒక్కరూ పది ప్రతిజ్ఞలు చేయాలి

ఒక్క పేద కుటుంబాన్నైనా ఆదుకోవాలి

ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

భారత్ ఆయుధాలు వాడేది ఆత్మరక్షణకే..
ఆధిపత్యం మా విధానం కాదు: మోదీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 24 :** దేశంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క పేద కుటుంబ సామాజిక ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంలో సహాయపడాలని కోరారు ప్రధాని నరేంద్ర మోదీ. మంగళవారం ఢిల్లీలో జరిగిన దసరా వేడుకల్లో పాల్గొన్న మోదీ.. రావణ దహనం చేశారు. దేశంలోని ప్రతి ఒక్కరూ పది ప్రతిజ్ఞలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. కనీసం ఒక్క పేద కుటుంబ సామాజిక ఆర్థిక స్థితిగతులను ..మిగతా 2లో



## దేశ వ్యాప్తంగా ఘనంగా దసరా ఉత్సవాలు

తవాంగ్‌లో సైనికులతో కలిసి ఆయుధపూజ చేసిన రక్షణ మంత్రి

దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 24 :** దేశ వ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఆయుధ పూజ ఘనంగా నిర్వహిస్తున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ వార్ మెమోరియల్ వద్ద విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాళులర్పించారు. అరుణాచల్ ప్రదేశ్ పర్యటనలో సరిహద్దులను కాపాడుతున్న సైనికులను రక్షణ మంత్రి కొనియాడారు. పుష్పగుచ్ఛం ఉంచిన అనంతరం సైనికులను ఉద్దేశించిరక్షణ ..మిగతా 2లో



## ప్రచారంలో ఇక కాంగ్రెస్ దూకుడు

రేపటి నుంచి గ్రామాల్లో నేతల ప్రచారం

మరోమారు ప్రచారంలోకి రానున్న రాహుల్, ప్రియాంక

ఈ నెల 31న కొల్లాపూర్‌లో 'పాలమూరి ప్రజాభేరి' పేరుతో భారీ బహిరంగ సభ

వివరాలు.. 2లో

## రెండో విడత జాబితాపై కాంగ్రెస్ దృష్టి

నేడు సిఇసి భేటీలో జాబితాకు తుదిరూపు

సీట్లపై ఆసక్తిగా చూస్తున్న కాంగ్రెస్ సీనియర్లు

టికెట్ల కేటాయింపుల విషయంలో పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడొద్దు



**న్యూఢిల్లీ/హైదరాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్) :** మలివిడత జాబితాపై కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు కాంగ్రెస్ సీఈసీ సమావేశం కానుంది. ఈ సమావేశంలో రెండో విడత అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేయనుంది. తొలి విడతలో 55మంది అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. రెండో జాబితాలో ఎంత మంది పేర్లను ప్రకటిస్తుందో వేచి చూడాలి. ఇక ..మిగతా 2లో



## తీవ్ర తుఫానుగా హామూన్..

ఏడు రాష్ట్రాలకు అలర్ట్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 24 :** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారి.. తుఫానుగా మారిన తర్వాత ఈ తుఫానుకు 'హమున్' అని పేరు పెట్టారు. వాతావరణ శాఖ ప్రకారం.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన లోతైన అల్పపీడనం గంటకు 13 కి.మీ వేగంతో ఉత్తరం, ఈశాన్య దిశగా కదిలింది. 'హమూన్' తీవ్ర తుఫానుగా మారిందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఒడిశా, పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌కు దగ్గరగా ఉందని స్పష్టం చేసింది. తుఫాను ప్రస్తుతం ఒడిశాలోని పారాదీప్‌కు 290 కి.మీ, పశ్చిమ బెంగాల్‌కు 270 కి.మీ, బంగ్లాదేశ్లోని ఖేపుపరాకు నైరుతి దిశలో 230 కి.మీ దూరంలో ఉందని వెల్లడించింది. బుధవారం సాయంత్రం ఖేపుపరా, చిట్టగాంగ్ మధ్య బంగ్లాదేశ్ తీరానికి చేరడానికంటే ముందే 'హమూన్' బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నేటికి మళ్లీ తుఫానుగా మారుతుంది. గాలి వేగం గంటకు 65 నుంచి 75 కి.మీ వరకు ఉంటుందని ఐఎమ్‌డి తన తాజా నివేదికలో తెలిపింది. దాదాపు ఏడు రాష్ట్రాల్లో వర్షపాతం ..మిగతా 2లో



## మిజోరాంలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

రూ.750కి ఎల్పిజి సిలిండర్

నెలకు రూ.2 వేలు పెన్షన్

రూ.15 లక్షల వరకు ఆరోగ్య బీమా ఇస్తామని హామీలు

కోలుకోలేని రోగుల కోసం పార్టీ రూ.5 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తాం

మిజోరాం యువతకు 1 లక్ష ఉద్యోగాలను ఇవ్వడం లక్ష్యం

వివరాలు.. 2లో



## తమిళనాడులో రోడ్డు ప్రమాదం..

ఏడుగురు మృతి!

14 మందికి తీవ్ర గాయాలు



## సీఎం పర్యటనలో స్వల్ప మార్పు

రేపు నాగర్ కర్నూల్ సభ రద్దు

ఆ రోజు అచ్చంపేట, వనపర్తి, మునుగోడ సభల ఏర్పాటు

నవంబర్ 9న గజ్వేల్, కామారెడ్డిల్లో నామినేషన్ దాఖలు

**హైదరాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ నియోజకవర్గాల పర్యటన, ప్రచార షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్ 15న శంఖారావం పూరించిన బీఆర్ఎస్ అధినేత నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. అయితే అక్టోబర్ 26,27 తేదీలలో నియోజకవర్గాల్లో కేసీఆర్ పర్యటన షెడ్యూల్‌లో మార్పులు జరిగాయి. వాస్తవానికి అక్టోబర్ 26న అచ్చంపేట, నాగర్‌కర్నూలు, మునుగోడులో కేసీఆర్ పర్యటించాల్సి ఉంది, కానీ ఆరోజు బీఆర్ఎస్ అధినేత అచ్చంపేట, వనపర్తి, మునుగోడు సభలలో పాల్గొననున్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో కేసీఆర్ పర్యటన లేదని పార్టీ స్పష్టం చేసింది. షెడ్యూల్ ప్రకారం కేసీఆర్ అక్టోబర్ 27న పాలేరు, స్టేషన్ ఘన్‌పూర్‌లలో పర్యటించాల్సి ఉండగా.. పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేట కేంద్రాల్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సభలలో పాల్గొని ప్రసంగించనున్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో ..మిగతా 2లో

## కాంగ్రెస్ సునామి సృష్టిస్తుంది

హుజూర్‌నగర్‌లో 50వేల మెజార్టీతో గెలుస్తా

ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరుతున్న ముఖ్యనాయకులు



**హుజూర్‌నగర్, అక్టోబర్ 24, (మనంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ 70స్థానాలకుపైగా గెలిచి సునామి సృష్టించి అధికారంలోకి వస్తుందని ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మండలాలలో ముఖ్యప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, సొసైటి డైరెక్టర్లు, మార్కెట్ కమిటీచైర్మన్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మార్కెట్‌కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వేపలసింగారం ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, లింగగిరి ఎంపీటీసీ వల్లబనేని విజయలక్ష్మిలు వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ.. నవంబర్ 30న జరగనున్న 5రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుని రాహుల్‌గాంధీకి కానుకగా ఇస్తామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 50వేల మెజార్టీతో గెలుస్తానని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తానని ముఖ్యనాయకులు, కార్యకర్తలు కొత్తగా వచ్చిన వారిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీని ..మిగతా 2లో



## వచ్చే పదేళ్లలో నేనే సీఎం

కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

వివరాలు.. 2లో

## కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో కరెంటు కష్టాలు

కాంగ్రెస్ పాలన చూసి చూసి ప్రజలు విసుగెత్తిపోతున్నారు

వ్యవసాయానికి చాలీచాలని కరెంటు ఇస్తున్నారు

ముందుంది మొసళ్ల పండుగ అంటే ఇదేనేమో

కాంగ్రెస్‌పై మంత్రి కేటీఆర్ సెటైర్

వివరాలు.. 2లో





## వందేళ్లయిన ఉండాల్సినవి.. పదేళ్లలోపే పాడవుతున్నాయి..

మొన్న టేకుమట్ల బ్రిడ్జి.. నేడు లక్ష్మీ బ్యారేజ్ వంతెన..

పిల్లర్లు కుంగడం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమేనా..?

జిల్లాలో వెత్తుతున్న ఆరోపణలు..

**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 24 (మనం ప్రతినిధి) :** వంతెనలు, ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టితే వందేళ్లయినా చెక్కుచెదరకుండా ఉండాల్సినవి. నేటి పరిస్థితుల్లో పదేళ్లలోపే కూలిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వంతెనలు, బ్యారేజీలు పగుళ్ల ఏర్పడి ..మిగతా 2లో

## మంచిమాట

మనదగ్గర విద్య, విజ్ఞానం, సంపద ఎంత ఉన్నా వినయం, విధేయత, మానవత్వం ఉన్నప్పుడే వాటి విలువ గుర్తించబడుతుంది.

శుభోదయం

## లక్ష్మి బ్యారేజీని సందర్శించిన కేంద్ర బృందం

దెబ్బతిన్న పిల్లర్లు పరిశీలన..

అధికారులతో చర్చించి తిరుగు ప్రయాణం..



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 24, (మనం ప్రతినిధి) :** కేంద్ర జలవనరుల సంఘం సభ్యుడు అనిల్ జైన్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ మంగళవారం లక్ష్మీ బ్యారేజీని సందర్శించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ..మిగతా 2లో

## మిజోరాంలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

ఐజ్వాల్, అక్టోబర్ 24 : మిజోరాం అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ తన మేనిఫెస్టోను విడుదల చేసింది. అధికారంలోకి రాగానే రూ.750కి ఎల్పిజి సిలిండర్, నెలకు రూ.2 వేలు పెన్షన్, రూ.15 లక్షల వరకు ఆరోగ్య బీమా ఇస్తామని హామీలు ఇచ్చారు. మిజోరం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఎంపీసీసీ) ముఖ్య అధికార ప్రతినిధి రోనాల్డ్ సప తలై మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సమర్థంగా, పారదర్శకంగా, అవినీతి రహిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో కనెక్టివిటీ, విమానాశ్రయం, విద్యుత్ తదితర మెరుగైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అంతేకాకుండా.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, పారిశ్రామికవేత్తలకు స్టార్టప్ ఫండింగ్ కేటాయింపు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడితే.. కాంగ్రెస్ యంగ్ మిజో ఎంటర్‌ప్రెన్యూర్ ప్రోగ్రామ్‌ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా.. మిజో యువతకు 1 లక్ష ఉద్యోగాలను ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగి లేని కుటుంబాలకు రూ.15 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజీకి తమ పార్టీ మద్దతు ఇస్తుందని కాంగ్రెస్ మేనిఫెస్టోలో తెలిపింది. కోలుకోలేని రోగుల కోసం పార్టీ రూ.5 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తామన్నారు. అలాగే.. వృద్ధాప్య పింఛను నెలకు రూ.2000 ఇస్తామని తెలిపారు. ఏఏవై, పీహెచ్హెచ్ కార్డుదారులు, మహిళా కుటుంబ సభ్యులకు సబ్సిడీపై ఎల్పీజీ సిలిండర్‌పై రూ.750 అందజేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ పది ప్రతిజ్ఞలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

మెరుగుపరచడంలో సహాయపడాలని కోరారు. ఢిల్లీ ద్వారకాలోని డీడీఏ మైదానంలో మంగళవారం సాయంత్రం జరిగిన దసరా వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన తర్వాత ఆయన రావణ దహనం చేశారు. 'దేశ ప్రజలందరికీ నవరాత్రి, విజయదశమి శుభాకాంక్షలు. చెడుపై మంచి సాధించిన విజయానికి ఈ పండుగ ప్రతీక. చంద్రుడిపై కాలుమోపిన రెండు నెలల తర్వాత ఈ పండుగ జరుపుకోవడం చాలా సంతోషం. రావణ దహనం అనేది కేవలం రావణుడి దిష్టిబొమ్మ దహనం చేయడమే కాదు. కులతత్వం, ప్రాంతీయత పేరుతో దేశాన్ని విభజించేందుకు యత్నిస్తున్న శక్తులకు సంబంధించినది కూడా. విజయదశమి సందర్భంగా ఆయుధ పూజ చేయడం కొన్ని తరాలుగా ఆనవాయితీగా వస్తోంది. భారత్‌లో ఆయుధ పూజ కేవలం తమ సంక్షేమం కోసమే కాకుండా ప్రపంచ సంక్షేమం కోసం చేస్తారన్నారు. అంతకుముందు డీడీఏ మైదానానికి చేరుకున్న ప్రధాని మోదీకి కార్యక్రమ నిర్వాహకులు రామ్ దర్బార్ విగ్రహంతో ఘన స్వాగతం పలికారు. రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు పాత్రలు పోషించి వేదికపై రామ్ లీలా ప్రదర్శన ఇచ్చిన కళాకారులకు మోదీ హారతులిచ్చారు. మరోవైపు, ఢిల్లీలోని ఎర్రకోటలో ధార్మిక లీలా కమిటీ ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి ప్రసంగించారు. 'నేడు మనం అవినీతి నుంచి ఉగ్రవాదం వరకు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాం. ఆ సవాళ్లను అధిగమించడానికి శ్రీరాముడి సిద్ధాంతాలు మనకు ఉపయోగపడతాయి. రాముడు రావణుడిని ఓడించినట్లే మనం ఆధునిక 'రావణుడిని' కూడా ఓడించాలి' అని ముర్ము పిలుపునిచ్చారు. ఎర్రకోట మైదానంలో నవశ్రీ ధార్మిక రామ్ లీలా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన దసరా వేడుకలకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ హాజరయ్యారు. రావణ దహనం చేశారు. పంజాబ్‌లోని షేయార్‌పుర్, మొహాలీ, జలంధర్, అమత్‌సర్, లుథియానా, పటియాలా, హరియాణాలోని పంచ్‌కుల, అంబాలా, కర్నాల్, పానీపట్, రోహ్‌తక్, బివానీ, గురుగ్రామ్, ఫరీదాబాద్‌లో రావణుడు, అతని కుమారుడు మేఘానాథుడు, సోదరుడు కుంభకర్ణ దిష్టిబొమ్మలను దహనం చేశారు. షియార్‌పుర్‌లో జరిగిన దసరా వేడుకల్లో సీఎం భగవంత్ మాన్ పాల్గొన్నారు. బిహార్ రాజధాని పట్నాలోనూ విజయదశమి వేడుకలు ఆనందోత్సవాల మధ్య ముగిశాయి. వేడుకల చివరి రోజు గాంధీ మైదానంలో రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. రామలక్ష్మణ పాత్రధారులు.. బాణం సంధించి పది తలల రావణుడి దిష్టి బొమ్మను దహనం చేశారు

## కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో కరెంటు కష్టాలు

హైదరాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్): కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో కరెంటు కష్టాలు చూసి చూసి ప్రజలు విసుగెత్తిపోతున్నారు. వ్యవసాయానికి చాలీచాలని కరెంటు ఇవ్వడంతో అన్నదాతల్లో ఆగ్రహం కట్టలు తెచ్చుకుంటున్నది. ఈ క్రమంలోనే కరెంటు ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్న అధికారులపై ఆగ్రహంతో రైతన్నలు ఏకంగా సబ్‌స్టేషన్‌కు మొసలిని పట్టుకొచ్చారు. మాకు కరెంటు ఇస్తారా మొసలిని సబ్‌స్టేషన్‌లో వదలాలా అంటూ నిలదీశారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో రాష్ట్రమంత్రి కేటీఆర్ కూడా ఈ వీడియోను రీట్వీట్ చేశారు. ముందుంది మొసళ్ల పండుగ అంటే ఇదేనేమో అంటూ సెటైర్ వేశారు.కరెంటు కష్టాలపై మంత్రి కేటీఆర్ చేసిన రీట్వీట్‌పై జనాలు కూడా భారీగా స్పందిస్తున్నారు. ఇలాంటి పండుగలను కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాలకే పరిమితం చేద్దాం.. ఈ దిక్కుమాలిన పండుగలను తెలంగాణకు తీసుకురాకుండా కాంగ్రెస్, బీజేపీలను తరిమికొడదామని ఓ నెటిజన్ కామెంట్ చేశాడు. కరెంటు లేక జిరాక్స్ సెంటర్ దగ్గర రెండు గంటలు కరెంటు కోసం నిలబడిన రోజులు మళ్లీ వస్తాయోమో అని ఇంకో నెటిజన్.. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కటిక చీకట్లే అని మరో నెటిజన్ కామెంట్లు పెట్టారు.

# వందేళ్లయిన ఉండాల్సినవి.. పదేళ్లలోపే పాడవుతున్నాయి..

(మొదటిపేజీ తరువాయి)

కూలడానికి సిద్ధమవుతున్నాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, నాణ్యతా లోపం వెరసి వంతెనలు ఆదిలోనే కుంగిపోతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల, రాఘవరెడ్డిపేట మధ్య గల వంతెన గత కొద్ది నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు వరదలు ఉప్పొంగడంతో పిల్లర్లు కుంగిపోయి, వంతెన కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయి, రెండు ప్రాంతాల ప్రజలకు నానా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ క్రమంలో కొద్ది నెలల్లోనే ఇదే జిల్లాలోని మేడిగడ్డ వద్దగల లక్ష్మి బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడం ఆందోళనలను కలిగిస్తుంది. గత మూడు రోజుల క్రితం లక్ష్మీ బ్యారేజ్ వద్ద భారీ శబ్దం రావడం, 15నుండి 20వ పిల్లర్ల వరకు కుంగిపోవడం జరిగింది. వంతెనలు ప్రాజెక్టులు నిర్మాణం చేబడితే వందేళ్ళ వరకు అయినా చెక్కుచెదరకుండా ఉండాలి. కానీ నేటి పరిస్థితుల్లో అవి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. లక్ష్మీ బ్యారేజ్ వంతెన పిల్లర్లు కుంగడంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు రాకపోకలను నిలిపివేశారు. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉండడంతో రెండు వైపులా తాత్కాలిక గేట్లు ఏర్పాటు చేసి రాకపోకలు జరుగకుండా చేశారు. అధికారులు మినహా ఎవరిని అనుమతించడం లేదు.

**కుంగిపోవడానికి కారణాలేంటి..?**

వంతెనలు, ప్రాజెక్టులు కుంగడానికి అసలు కారణాలేంటని జిల్లా ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంజనీర్ల పర్యవేక్షణలో కాంట్రాక్టర్లు నిర్మించిన ఈ పనులు నాణ్యత లోపంతో జరిగాయా..? లేక మరేదైనా తప్పిదమా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కాంట్రాక్టర్లు కాసులకు కకత్తి పడి నాణ్యత లోపంతో నిర్మాణాలు చేపట్టడం పరిపాటిగా మారింది. ఈ క్రమంలో ఇంత పెద్ద ప్రాజెక్టులు కూడా నాణ్యత లోపంతో నిర్మించి చేతులు దులుపుకున్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. నిర్మాణాలు నాణ్యతతో నిర్మిస్తే ఇలాంటి సంఘటనలు ఎందుకు ఉత్పన్నమవుతాయని ఈ ప్రాంత ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. కోట్లాది రూపాయల నిధులతో ప్రాజెక్టులను నిర్మించినప్పటికి ఆదిలోనే పగుళ్లు ఏర్పడడం పిల్లర్లు కుంగిపోవడం జరగడం వెనక అసలు కారణాలు ఏంటి అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. వంతెనలు ప్రాజెక్టులు కుంగిపోవడం వెనక అసలు కారణాలు వెలికి తీసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**నీటిని దిగువకు వదులుతున్న అధికారులు..**

లక్ష్మీ బ్యారేజ్‌లో నీరు నిలువ లేకుండా సంబంధిత అధికారులు దిగువకు నీటిని వదులుతున్నారు. లక్ష్మీ బ్యారేజ్ ప్రాజెక్టులో మొత్తం 16.17 టీఎంసీల నీరు నిల్వ చేసే సామర్థ్యం ఉన్నప్పటికీ కొన్ని గేట్లను ఎత్తివేసి ఎగువ నుండి వస్తున్న నీటిని పంపిస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజీలో రెండు టీఎంసీల నీరు మాత్రమే ఉండేలా చర్యలు చేపడుతున్నారు. ప్రాజెక్టులో నీరు లేకుండా చేసి పిల్లర్ల అడుగు భాగంలో ఎలా ఉందనే విషయాన్ని పరిశీలించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు బ్యారేజ్‌లో నీరు నిలువ లేకుండా చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే పలువురు అధికారులు పరిశీలించగా పిల్లర్లు పగుళ్ల ఏర్పడినట్టు గుర్తించారు.

**సంఘవిద్రోహ శక్తుల పని అయి ఉంటుంది..**

లక్ష్మీ బ్యారేజీ పిల్లర్లు కుంగడం వెనుక సంఘవిద్రోహశక్తుల హస్తం ఉంటుందని కొంతమంది ఇంజనీరింగ్ అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిసింది. ఈ నెల 21న బ్యారేజీలో భారీ శబ్దం రావడం, తర్వాత పిల్లర్లు కుంగిపోవడం జరిగిందని, దీని వెనుక ఎవరైనా కుట్ర దారులు ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా కేంద్ర జలవనరుల సంఘం నుండి ఆరుగురు సభ్యులతో కూడిన బృందం మంగళవారం లక్ష్మీ బ్యారేజీని సందర్శించి పరిస్థితిలను అంచనా వేస్తున్నారు. తొందరలో నివేదికను కేంద్రానికి పంపనున్నారు.

# ప్రచారంలో ఇక కాంగ్రెస్ దూకుడు

హైదరాబాద్, అక్టోబర్ 24 (మనం న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో వేగం పెంచాలని నిర్ణయించు కుంది. 26వ తేదీన అభ్యర్థుల రెండో జాబితాను ప్రకటించిన తర్వాత పూర్తి స్థాయిలో ప్రచార బరిలోకి దిగనున్నారు. ఇప్పటికే రాహుల్, ప్రియాంక గాంధీలు బస్సు యాత్ర నిర్వహించారు. కార్నర్ మీటింగ్‌లు, బహిరంగసభలు విజయవంతం కావడంతో మరిన్ని సభలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ నెల 31న కొల్లాపూర్‌లో 'పాలమూరి ప్రజాభేరి' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు ప్రియాంక గాంధీ హాజరుకానున్నారు. నవంబర్ మొదటి వారంలో రాహుల్ గాంధీ మరోమారు రాష్ట్రంలో పర్యటించనున్నారు. రాహుల్, ప్రియాంక రెండో విడత బస్సులో యాత్రలో పాల్గొననున్నారు. ఈ నెల 26 నుంచి రాష్ట్ర కాంగ్రెస్ నేతలు రేవంత్, కోమటిరెడ్డి, ఉత్తమ్ తోపాటు పార్టీ ఇంచార్జి థాక్రే కూడా ప్రజల్లోకి వెళ్లనున్నారు. రోజుకు రెండు నియోజకవర్గాల్లో వీరంతా పర్యటించనున్నారు. ఈ నెల 26, 27 తేదీలలో కాంగ్రెస్ నేతలు ఇంటింటికి ప్రచారానికి వెళ్లనున్నారు. ఈనెల 26న ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్లగొండ, హైదరాబాద్‌లలో, 27న ఉమ్మడి రంగారెడ్డి, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్‌లలో పర్యటనలు ఉండనున్నాయి. రెండు రోజుల్లో 40 నియోజకవర్గాల్లో పర్యటించేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. 10మంది నేతలు రోజుకు రెండు నియోజకవర్గాల్లో ప్రచారం చేయనున్నారు. ఇంఛార్జి థాక్రే, రేవంత్ రెడ్డి, భట్టి, ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, మధుయాష్కీ, సీతక్క డోర్ టూ డోర్ క్యాంపెయిన్ చేయనున్నారు. రాహుల్, ప్రియాంక ఇద్దరూ పూర్తిస్థాయిలో తెలంగాణ ఎన్నికల ప్రచారాన్ని తమ భుజాల మీద వేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దీనికి తోడు పోలింగ్ టైం దగ్గరపడుతున్నప్పుడు ఒక భారీ బహిరంగ సభ పెట్టి సోనియాను ఆహ్వానించాలని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒకసారి అధికారం ఇవ్వమని ఆమెతోనే అప్పీల్ చేయించాలన్న ప్లాన్ ఉన్నట్టు తెలిసింది.లోక్‌సభ ఎన్నికలు కూడా సమీపిస్తున్న టైంలోతెలంగాణలో గెలిచి సానుకూల వాతావరణాన్ని సృష్టించుకోవడం చాలా అవసరం అని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నారు. అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజీ పడలేదు. గెలుపు గుర్రం అనుకున్న ప్రతి ఒక్కరికీ పిలిచి మరీ టిక్కెట్లు ఇచ్చింది. నియోజకవర్గాల్లో బలమైన నేతలు లేరు అనుకున్న చోట బీఆర్ఎస్ నేతలను పిలిచి మరీ టిక్కెట్లు ఇస్తోంది. రెండో విడత ప్రకటించబోయే జాబితాలో.. పది మందికిపైగా వలస నేతలు ఉంటారని చెబుతున్నారు. వీరిలో ఎక్కువ మంది గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేసిన వాళ్లే.

## దేశ వ్యాప్తంగా ఘనంగా దసరా ఉత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి మాట్లాడుతూ.. తమ విధి నిర్వహణలో సైనికులు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించాలని ఉద్ఘాటించారు. సైనికుల అంకితభావంతో దేశానికి గర్వకారణమని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కూడా దేశప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సైనికుల యూనిఫాం ప్రాముఖ్యత, సరిహద్దుల భద్రతను నిర్ధారించడంలో వారి ముఖ్యమైన పాత్రను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ మరోమారు ప్రస్తావించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రపంచ వేదికపై భారతదేశం వేగంగా అభివద్ధి చెందుతోందని.. ఆ ధైర్యాన్ని ఇచ్చిన ఘనత సైనికులకు సొంతం అని ప్రశంసల వర్షం కురిపించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సాధించిన ఆర్థికాభివద్ధి, ప్రగతిని ప్రశంసించిన రక్షణ మంత్రి, సరిహద్దుల రక్షణలో సైనికుల కషి లేకుండా ఇలాంటి విజయాలు సాధించలేవని ఉద్ఘాటించారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌నాథ్ సింగ్ వ్యూహాత్మకంగా ముఖ్యమైన తవాంగ్ సెక్టార్‌లో మోహరించిన సైనికులతో సమావేశమయ్యారు. తవాంగ్‌లో సాంప్రదాయకమైన ఆయుధ పూజను నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అంతే కాకుండా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆయన సైనికులతో కలిసి విజయదశమి వేడుకలు జరుపుకున్నారు. తవాంగ్ సెక్టార్‌లో చైనా పిఎల్ఎ ఆక్రమణలకు సంబంధించిన అనేక సంఘటనలు జరిగాయి. గత ఏడాది డిసెంబర్‌లో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ తవాంగ్ సెక్టార్‌లోని వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసి)ని ఉల్లంఘించింది. అప్పటి నుండి సరిహద్దుల వద్ద మరింత భద్రత పెంచడం ఆవశ్యకత గురించి పదే పదే చెబుతూనే ఉంది. తగిన ఏర్పాట్లు చేస్తూ.. ఆర్మీకి తగిన ప్రోత్సాహాన్ని అందిస్తూనే ఉంది. విజయదశమి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు, జీవితంలో ప్రతికూలతను తొలగించి మంచితనాన్ని అలవర్చుకోవాలని నొక్కి చెప్పారు. విజయదశమిని దసరా అని కూడా పిలుస్తారు. తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలను విజయదశమి వేడుకలతో ముగింపు పలుకుతారు.

## తీవ్ర తుఫానుగా హమూన్..

(మొదటిపేజీ తరువాయి)

హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది. అక్టోబర్ 25 వరకు బంగాళాఖాతంలోకి వెళ్లవద్దని మత్స్యకారులను కూడా కోరింది. ఒడిశా, పశ్చిమ బెంగాల్, మణిపూర్, త్రిపుర, మిజోరాం, అసోం, మేఘాలయ రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది.

## సీఎం పర్యటనలో స్వల్ప మార్పు

(మొదటిపేజీ తరువాయి)

వివాదం సద్దుమణగడంతో అక్కడ బదులుగా మహబూబాబాద్‌తో పాటు వర్ధన్నపేటలో బీఆర్ఎస్ సభ ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు పార్టీ నేతలు ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 15న బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ ఫారాలు ఇవ్వడం మొదలుపెట్టిన రోజే హుస్నాబాద్ సభతో సీఎం కేసీఆర్ ఎన్నికల శంఖారావం పూరించారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గాల ప్రచార షెడ్యూల్.. ఇలావుంది. 26న అచ్చంపేట, నాగర్‌కర్నూలు, మునుగోడు, 27న పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేట 29న కోదాడ, తుంగతుర్తి, ఆలేరు, 30 జుక్కల్, బాన్సువాడ, నారాయణ్‌ఖేడ్, 31 హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండల సభల్లో పాల్గొంటారు. నవంబర్1 సత్తుపల్లి, ఇల్లెందు, 2 నిర్మల్, బాల్కొండ, ధర్మపురి,3 భైంసా(ముధోల్), ఆర్మూర్, కోరుట్ల,5 కొత్తగూడెం, ఖమ్మం,6 గద్వాల్, మఖ్తల్, నారాయణపేట, నవంబర్ 07 చెన్నూరు, మంథని, పెద్దపల్లి, 8 సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, 9 గజ్వేల్‌లో మధ్యాహ్నం 1 2 గంటల మధ్య నామినేషన్ వేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 2,3 గంటలకు కామారెడ్డిలో కేసీఆర్ రెండోచోట నామినేషన్ వేస్తారు. సాయంత్రం 4 గంటలకు కామారెడ్డిలో కేసీఆర్ భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. కేసీఆర్‌తో పాటు మరోవైపు మంత్రులు కేటీఆర్, హరీష్ రావు పలు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం కోసం ప్రయత్నిస్తున్నారు.

## తమిళనాడులో రోడ్డు ప్రమాదం..

చెన్నై, అక్టోబర్ 24 : దేశంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, ఓవర్టెక్ తదితర కారణాలతో వాహన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మంగళవారం తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. తిరువన్నామలై వద్ద ఓ టాటా సుమోను బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందగా, 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. సంగం-కృష్ణగిరి హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గురైన టాటా సుమోలో ఉన్నవారంతా అసోం రాష్ట్రానికి చెందిన వారని తెలుస్తోంది. వీరంతా తిరువన్నామలై అన్నామలైయార్ ఆలయ దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. పోలీసులు పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



## కాంగ్రెస్ సునామి సృష్టిస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం అవినీతి అక్రమాలకు అడ్డగా మారిందని తన హయాంలో జరిగిన అభివృద్దే తప్ప బీఆర్ఎస్ పాలనలో జరిగింది ఏమి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ, రాహుల్‌గాంధీల నాయకత్వంలో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా 6గ్యారెంటి స్కీంలు అధికారంలో వచ్చిన మొదటి నెలలోనే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెక్కర వీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, సాముల శివారెడ్డి, ఎండీ. నిజాముద్దీన్, ఈడుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, రెక్కల ఆదినారాయణరెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, ఎస్‌కే.సైదా, కౌన్సిలర్లు కస్తాల శ్రావన్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి, వేముల వరలక్ష్మీనాగరాజు, వెలిదండ సరితవీరారెడ్డి, కారెంగుల విజయవెంకటేశ్వర్లు, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రిభాస్కర్, యడ్ల విజయ్, కడియాల రామకృష్ణ, కోలపూడి యోహాన్, కుక్కడపు మహేష్, ఎస్‌కే.సైదా తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి బ్యారేజీని సందర్శించిన కేంద్ర బృందం

(మొదటిపేజీ తరువాయి)

పలిమెల మండలం మేడిగడ్డ వద్ద గల లక్ష్మీ బ్యారేజ్ పిల్లర్లు ఈ నెల 21న కుంగిపోయిన విషయం తెలిసిందే. కాగా బ్యారేజ్ వద్ద అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎవరినీ అనుమతించడం లేదు. పిల్లర్లు కుంగడంతో బ్యారేజీ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు కేంద్ర బందాన్ని పంపండంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర షెకావత్‌కు లేఖ రాశారు. డ్యామ్ భద్రత, డిజైనింగ్ నుంచి ప్రాజెక్టు నిర్మాణం వరకు తీసుకున్న నిర్ణయాలపై వాస్తవాలు తేల్చాలని లేఖలో కోరారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ కేంద్ర బందాన్ని పంపాలని నిర్ణయించింది. కేంద్ర జలవనరుల సంఘం సభ్యుడు అనిల్ జైన్ నేతత్వంలో ఆరుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసి, డ్యాం పరిశీలించాలని కోరగా మంగళవారం కేంద్ర బృందం లక్ష్మీ బ్యారేజీని సందర్శించింది. ఈ సందర్భంగా దెబ్బతిన్న పిల్లర్లను క్షణ్ణంగా పరిశీలించారు. సుమారు రెండు గంటల పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర బృందం, ప్రాజెక్టు నిర్మాణానికి ముందు బోర్‌వెల్ శాంపిల్స్ తీసుకుని భూమి సామర్థ్యాన్ని నిర్ణయించే పరీక్షలు నిర్వహించారా ? వర్షాకాలానికి ముందు, వర్షాకాలం తర్వాత ఉన్న పరిస్థితులకు అనుగుణంగా పైనుంచి వచ్చే వరద, దిగువకు వదిలే నీటి ప్రవాహానికి సంబంధించి రివర్ క్రాస్ సెక్షన్ పరీక్షలు, అధ్యయనాన్ని నిర్వహించారా? ఈ సందర్భంగా ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా.. అనే విషయాలపై ఆరా తీశారు. ఈ తాజా పరిస్థితికి ఎవరు బాధ్యులనే విషయాలపై ఎవరు బాధ్యులనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. 'డ్యామ్ సేఫ్టీ బిల్లు'లో భాగంగా 'కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ' నిపుణుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించి వెళ్లిపోయింది. అయితే స్థానిక పరిస్థితులపై అధ్యయనం చేసిన బృందం తొందరలోనే కేంద్ర జలవనరుల శాఖకు నివేదికను అందించనుంది. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది. బ్యారేజ్ పరిశీలించిన వారిలో ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్ జైన్, ఎన్డీఎస్ఏ డైరెక్టర్లు ఎస్‌కె శర్మ, ఆర్ తంగమణి, రాహుల్ కె.సింగ్, గోదావరి సర్కిల్ సీడబ్ల్యూసీ ఎస్ఈ దేవేందర్ రావు తోపాటు హైదరాబాద్ కేజీబీఓ డీఓ నుండి నామినేట్ చేయబడిన అధికారి, స్థానిక అధికారులు ఉన్నారు.

## పదేళ్లలో నేనే సీఎం

సంగారెడ్డి, అక్టోబర్ 24 (మనం న్యూస్): నేను ఇంకా పదేళ్లకైనా సీఎం అవుతానని, మీ కడుపులో పెట్టుకొని కాపాడుకోండి అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయదశమి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డిలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జగ్గారెడ్డి.. విజయదశమి రోజున నా మనసులో మాట చెబుతున్నానన్నారు. మీరు నన్ను మున్సిపల్ కౌన్సిలర్‌ను చేసిండ్రు. మీరు నన్ను మున్సిపల్ చైర్మన్ చేశారు. మీ ఆశీర్వాదం తోటి మూడుసార్లు ఎమ్మెల్యే అయ్యాను. ఈ పదేళ్లకు నేను ముఖ్య మంత్రి అయ్యేవరకు కాపాడుకోండి. విజయదశమీ రోజు నా మనసులో మాట మీకు చెప్తున్నా ఆశీర్వదించండి అని కోరారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో నా నోరు, చేతులు కట్టేశారని.. లేకపోతే మరిన్ని విషయాలను పంచుకునే వాడినని జగ్గారెడ్డి అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తినని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెంటనే అక్కడికి వచ్చి వాలిపోతానని జగ్గారెడ్డి చెప్పారు.

# రెండో విడత జాబితాపై కాంగ్రెస్ దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

నాలుగు సీట్లను వామపక్షాలకు కాంగ్రెస్ కేటాయించింది. మరో 60 సీట్లలో అభ్యర్థులను కాంగ్రెస్ సీఈసీ ఖరారు చేయనుంది. ఇదిలా ఉంటే తొలి జాబితాలో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలకు ప్రాధాన్యం లభించింది. మొత్తం 12సీట్లు వారికి దక్కాయి. మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు రోహిత్‌రావు, నిర్మల్ నియోజకవర్గానికి చెందిన కూచాడి శ్రీహరిరావు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇటీవలి కాలంలో కాంగ్రెస్‌లో చేరారు. వెలమ సామాజిక వర్గానికి చెందిన ఈ నలుగురికీ సీట్లు దక్కాయి. ఇటీవల కాంగ్రెస్ కండువా కప్పుకొన్న వినయ్ కుమార్ రెడ్డి, సునీల్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూసుకుళ్ల రాజేష్‌రెడ్డి, సరిత, ఎ.చంద్రశేఖర్, వేముల వీరేశం, కోట నీలిమలకు కూడా అభ్యర్థిత్వం లభించింది. ఇక తొలి జాబితాలో సీనియర్లకు మొండిచెయి ఎదురైంది. తొలి జాబితాలో సీటు దక్కని వారిలో సీనియర్ నేతలు మధుయాష్కీ, షబ్బీర్ అలీ, మహేష్‌కుమార్‌గౌడ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారు. వీరిలో కొందరు తమకు సీటు దక్కుతుందా లేదా అన్న ఆందోళనలోనూ ఉన్నారు. తొలి జాబితాలో వివాదరహిత అభ్యర్థులే అధికంగా ఉన్నారు. తుది జాబితా కూర్పు మాత్రం స్క్రీనింగ్ కమిటీకి సవాలే అంటున్నారు. ఇటు బీసీలు, అటు వివిధ సామాజిక వర్గాల వారు సీట్లలో తమ వాటా తేల్చాలని ఒత్తిడి తెస్తున్నారు. ఈ నేపథ్యంలో నిర్ణయం తీసుకోవడం కత్తి మీద సాము అయ్యేలా ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

**టికెట్ల కేటాయింపుల విషయంలో పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడొద్దు**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే బీఆర్ఎస్ మొత్తం అభ్యర్థులను ప్రకటించగా., తాజాగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థుల మొదటి జాబితా విడుదల అయింది. ఇదిలా ఉంటే.. కాంగ్రెస్ కూడా తొలి జాబితాను విడుదల చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. మొత్తం 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. తొలి జాబితాలో 55 మందికి చోటు కల్పించింది. ఇదిలా ఉంటే తర్వాత వచ్చే జాబితాలో తమ పేర్ల కోసం ఆశావహులు ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే.. అసెంబ్లీ టికెట్ల కేటాయింపుల విషయంలో పార్టీలో ఏమైనా విభేదాలు, పార్టీ అంతర్గత వేదికల మీద మాత్రమే మాట్లాడాలని సూచించారు ఏఐసీసీ కార్యదర్శి మన్సూర్ అలీఖాన్. పార్టీటికెట్ల కేటాయింపుల విషయంలో ఇంకా సంప్రదింపులు కొనసాగుతున్నాయని తెలిపారు. టికెట్ల కేటాయింపుల వ్యవహారం ఇంకా ముగియలేదని.. టికెట్ల కేటాయింపుల విషయంలో ఏ నాయకులు కూడా పార్టీకి వ్యతిరేకంగా కానీ, నాయకులకు వ్యతిరేకంగా కానీ బహిరంగంగా మాట్లాడవద్దన్నారు. పత్రిక సమావేశాలు, ప్రకటనలు ఇస్తూ పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా, పార్టీ నాయకుల మీద బహిరంగంగా మాట్లాడవద్దని మన్సూర్ అలీఖాన్ పేర్కొన్నారు. పార్టీ టికెట్ల కేటాయింపుల విషయంలో కొందరు నాయకులు ప్రెస్‌మీట్స్ పెట్టి మాట్లాడుతున్నారు.. ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. అలా చేయడం పార్టీ విధానాలకు వ్యతిరేకం అలా చేయకూడదన్నారు. ఏనాయకులు కూడ బహిరంగంగా మాట్లాడవద్దని.. ఎలాంటి సమస్యలున్నా పార్టీ దృష్టికి తీసుకురావాలని మన్సూర్ అలీఖాన్ సూచించారు.

# దుబ్బాకలో కమల వికాసం ఖాయం

- టీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం
- దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు

దౌల్తాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాకలో కమల వికాసం ఖాయమని దుబ్బాక బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని లింగరాజుపల్లి, సూరంపల్లి, ముత్యంపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వంలో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని, కానీ నిరుద్యోగులకు కొలువులు మాత్రం ఇవ్వలేదని ఆరోపించారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం దుబ్బాక నియోజకవర్గాన్ని పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్‌లు వచ్చినా ఏదో ఒక కారణంతో ప్రభుత్వం పరీక్షలను రద్దు చేయిస్తుందని మండిపడ్డారు. దళితబంధు, బిసిబంధు, డబుల్ బెడ్‌రూమ్, గృహలక్ష్మి పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చి పేద ప్రజలకు మొండిచేయి చూపిస్తుందని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులను బలి తీసుకుంది తప్ప ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం మూడు నెలల ముందే నోటిఫికేషన్‌లు వేసినా ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదన్నారు. రాష్ట్రంలో మద్యానికి కొదువ లేదు కానీ నిరుద్యోగులకు ఉద్యోగాలు మాత్రం లభించడం లేదన్నారు. అనంతరం లింగరాజుపల్లి శివాజీ యూత్ ఆధ్వర్యంలో 21 మంది కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు బీజేపిలో చేరగా, వారికి ఆయన పార్టీ కండువా కప్పి బీజేపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల పార్టీ అధ్యక్షులు కిషన్, మాజీ అధ్యక్షులు కుమ్మరి నర్సింలు, ఉపాధ్యక్షులు గడ్డమీద స్వామి, బొల్లం స్వామి, బీజేపి సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాస్, రామస్వామి గౌడ్‌తోపాటు బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై బీజేపి నాయకుల విమర్శలు సరికావు

- బీజేపికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు
- ఎంపిటిసి సుతారి నర్సింలు

మిరుదొడ్డి, అక్టోబర్ 24, (మనం న్యూస్): మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై బీజేపి నాయకులు విమర్శలు చేయడం సరికాదని మిరుదొడ్డి ఎంపిటిసి సుతారి నర్సింలు అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బీజేపి నాయకులు తమకు ఇష్టం వచ్చినట్లు బీఆర్ఎస్ పార్టీపై, మెదక్ ఎంపికొత్త ప్రభాకర్‌రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఉప ఎన్నికల్లో గెలిచిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం జరుగుతుందన్నారు. జరగబోయే ఎన్నికల్లో బీజేపి, కాంగ్రెస్ నాయకుల డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమన్నారు. డిసెంబర్ 3న దుబ్బాక నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై బీజేపి నాయకులు ఇదేవిధంగా పిచ్చి కూతలు కూస్తే వారిని తగిన సమాధానం చెప్తామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు గొల్ల రాములు, తోకల నగేష్‌రెడ్డి, గొట్టం రాధాకృష్ణ, దార మల్లయ్య, నేరెండ్ల పర్శరాములు, సాన యాదగిరి, అంజా గౌడ్‌తోపాటు తదితరులు ఉన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పంపిణీ



గజ్వేల్, అక్టోబర్ 24, (మనం న్యూస్): లయన్స్‌క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో ప్రతి రోజు చేపడుతున్న ఉచిత అల్పాహారం పంపిణీ మంగళవారం 116 రోజులకు చేరుకుంది. అంతకుముందు ఉత్తినూరి సంపత్‌కు మున్సిపల్ ఛైర్మన్ శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ నాయకులు, మనం ఫౌండేషన్ సభ్యులు ఉత్తునూరి సంపత్‌జన్మదిన వేడుకలను ప్రభుత్వ దవాఖానాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించి అల్పాహారంతోపాటు బ్రెడ్, అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్విరాన్మెంట్ ఛైరక్మన్ లయన్ పరమేశ్వర చారి కుమార్తె సిద్దిపేట జిల్లా లయన్స్ క్లబ్ ఆఫ్ లియో అధ్యక్షురాలు టుడే ఫర్ టుమారో ఫౌండేషన్ ఛైర్మన్ అలేఖ్య ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్‌కు రూ. 5 వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా లయన్ పరమేశ్వర చారి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి రోజు ఉచిత అల్పాహారం పంపిణీ చేయడం అభినందనీయమని, వారికి అండగా నిలవాలనే ఆకాంక్షతో మా కుమార్తె అలేఖ్య పాకెట్ మనీ లయన్స్‌క్లబ్ ఆఫ్ స్నేహ వారికి అందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు సేవా నిరతి కలిగి ఉండాలన్నారు. అనంతరం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సి సంతోష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, బిఆర్ఎస్ నాయకులు సంపత్ జన్మదినం సందర్భంగా ప్రతి రోజు ఉచిత అల్పాహారం పంపిణీలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం సంపత్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తలిపారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ గోలి సంతోష్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, ప్రవీణ్, యువజన నాయకులు ఇంద్ర గౌడ్, సాదిక్ పాషా పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు మద్దతుగా ముస్లిం నాయకుల తీర్మానం

- హాజరైన ఎఫ్‌డిసి ఛైర్మన్, ఎమ్మెల్సీ

గజ్వేల్, అక్టోబర్ 24, (మనం న్యూస్): వచ్చే ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్‌కు తమ సంపూర్ణ మద్దతు ఇస్తామని ముస్లిం నాయకులు, కో ఆప్షన్ మెంబర్లు, ఇమామ్ మౌజన్‌లు పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్‌లోని మదీనా ఫంక్షన్ హాల్‌లో మండల కో ఆప్షన్ సభ్యులు మజీద్ కమిటీ సభ్యులు ఇమామ్ మౌజన్‌లు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ ఇంతియాజ్ ఇసాక్, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కేసీఆర్‌కు మద్ధతు తెలుపుతూ తీర్మానం చేసిన పకాపీని వారికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ సబ్బండ వర్గాలకు పెద్దపీట వేశారని, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. షాదీ ముబారక్ ద్వారా రూ.1 లక్ష 116లు ఆర్థిక సాయం అందిస్తున్నారని, మైనార్టీ సోదరుల చదువుల కోసం మైనార్టీ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థికి లక్ష చొప్పున ఖర్చు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. తెలంగాణ అంటే గంగా జమున తహసీబ్ అని, అన్ని వర్గాలకు అందిస్తున్నట్లుగా ముస్లిం మైనార్టీ సోదరులకు కూడా నియోజకవర్గంలో షాదీఖానా ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి, వైస్ ఛైర్మన్ జకీయొద్దీన్, మజీద్ కమిటీ సదర్ సయ్యద్ యూసుఫ్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు జాఫర్ ఖాన్, మైనార్టీ నాయకులు ఖాజా విరాసత్ అలీ, రాష్ట్ర యూత్ నాయకులుజుబేర్, జిల్లా కో ఆప్షన్ సలీం, ఏఎంసి డైరెక్టర్ సయ్యద్ మతిన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి రజక సంఘం నాయకుల ఆర్థిక సాయం



జగదేవ్‌పూర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన రాచమల్ల బాలయ్య (65) కుటుంబ సభ్యులను మంగళవారం మండల రజక సంఘం నాయకులు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మండల రజక సంఘం అధ్యక్షులు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో పలువురు రజక నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, రాచమల్ల శ్రీనివాస్, కోశాధికారి రాచకొండ బాల్‌నర్సయ్య, రజక సంఘం నాయకులు రాచకొండ సీతయ్య, కుమార్, స్వామి, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావుకు పలువురు నాయకుల శుభాకాంక్షలు



గజ్వేల్, అక్టోబర్ 24, (మనం న్యూస్): విజయ దశమి (దసరా)పండుగ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుకు పలువురు నాయకులు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి, కొండపాక పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ అమరేందర్, కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్, జగదేవ్‌పూర్ రైతుబంధు అధ్యక్షులు బట్టు సుధాకర్, ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు మంత్రి హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గజ్వేల్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్‌ను లక్ష పై చిలుకు మెజార్టీతో గెలిపించాలని సూచించారు.

## ప్రతి ఒక్కరు భక్తిభావన కలిగి ఉండాలి

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి సంపత్‌కుమార్



మిరుదొడ్డి, అక్టోబర్ 24, (మనం న్యూస్): ప్రతి ఒక్కరు భక్తి భావనతోపాటు దైవ చింతన కలిగి ఉండాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి సంపత్‌కుమార్ అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఉంటూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఆరెపల్లి గ్రామంలో అమ్మవారిని ప్రతిష్టించడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే అమ్మవారిని ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరెపల్లి గ్రామ ప్రజలు, ఉత్సవ సమితి సభ్యులు తోట నర్సింహారెడ్డి, పర్శరాములు, శేఖర్, తిరుపతితోపాటు తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు



మిరుదొడ్డి, అక్టోబర్ 24, (మనం న్యూస్): మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాలకు ఆయా గ్రామాల్లో దసరా ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మిరుదొడ్డి గ్రామంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా లాగే ఈ సంవత్సరం కూడా రావణాసురుని దహనకాండను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి సేవతో భక్తులు, గ్రామస్తులు భజనలు చేసుకుంటూ శివాజీ చౌరస్తాలో కాషాయ జెండా ఎగురవేసి పాత బస్టాండ్ వద్ద వైదిక నిర్వాహకులు వితల రాజపున్నయ్య శర్మ ఆధ్వర్యంలో జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గోల్డెన్ ఈగల్స్ ఆధ్వర్యంలో రావణ దహనఖాండను బాణాసంచా పేల్చి నిర్వహించారు. దసరాపండుగ సందర్భంగా ఒకొరికొకరు అలాయ్‌బలాయ్ తీసుకుంటూ పండుగను నిర్వహించుకున్నారు.

## దుబ్బాక గడ్డ గులాబీ అడ్డా

- బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి



మిరుదొడ్డి, అక్టోబర్ 24, (మనం న్యూస్): బీజేపి పార్టీలో సముచిత స్థానం లేకపోవడంతో బీజేపి నాయకులు బిఆర్ఎస్‌లో చేరడం జరుగుతుందని దుబ్బాక గడ్డ బిఆర్ఎస్ అడ్డా అని దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీజేపి పార్టీ కిసాన్ మోర్చ ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ సత్తు రాజిరెడ్డి బీజేపి పార్టీని బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపి పార్టీలకు డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమన్నారు. ప్రజలను మోసం చేయడానికే వారి రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసం బిఆర్ఎస్‌పార్టీపై విమర్శలు చేయడం సరికాదన్నారు. బీజేపి, కాంగ్రెస్ నాయకుల మాటలు దుబ్బాక నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు.

## కామ్రేడ్ జయరాములు ఆశయాలను నెరవేరుస్తాం



చేర్యాల, అక్టోబర్ 24, (మనం న్యూస్): కామ్రేడ్ కమలాపురం జయరాములు ఆశయాలను నెరవేరుస్తామని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. మంగళవారం కామ్రేడ్ జయరాములు 3వ వర్ధంతి సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్దమ్మ గడ్డ వద్ద ఉన్న జయరాములు స్థూపానికి మల్లారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపియం పార్టీ పట్ల విశ్వాసంతో సుదీర్ఘకాలంగా పార్టీలో మ్మకంతో పని చేసిన కార్యకర్త అని కొనియాడారు. చేర్యాల ప్రాంతంలో జరిగే అనేక పోరాటాల్లో ముందుండి పాల్గొన్నారన్నారు. చేర్యాల గ్రామ పంచాయతీ వార్డు సభ్యునిగా అనేక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించే దిశగా పని చేశారన్నారు. జయరాములు ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి కళావతి, రాళ్లబండి శశిధర్, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకటమావో, నాయకులు పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, మేడిపల్లి చందు, బుట్టి చందు, జయరాములు కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావు సమావేశాన్ని విజయవంతం చేయాలి

- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



తొగుట, అక్టోబర్ 24, (మనం న్యూస్): నేడు దుబ్బాకలో జరిగే బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి మంత్రి హరీష్‌రావు హాజరవుతున్నారని, ఈ సమావేశానికి తొగుట మండల బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కోరారు. కోమటిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారని, దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఘన విజయం కోసం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల కోర్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ ప్రతినిధులు, సర్పంచ్, ఎంపిటిసిలతోపాటు తదితరులు హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా విజయదశమి సంబరాలు



మిరుదొడ్డి, అక్టోబర్ 24, (మనం న్యూస్): అక్బర్‌పేట భూంపల్లి మండల వ్యాప్తంగా విజయదశమి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో విజయదశమి పండుగను పురస్కరించుకొని పాలపిట్టను చూసేందుకు గ్రామస్తులు కలసికట్టుగా డప్పు చప్పుళ్లతో వెళ్లి పాలపిట్టను చూసి సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి బంగారం సేకరించి కులమతాలకు అతీతంగా ఒకరికొకరు ఆప్యాయంగా జమ్మి పంచుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. గ్రామాల్లో విజయదశమిని ఘనంగా నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పన్యాల వెంకటరెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు చాట్లపల్లి బాలమల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ లింగాల వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ పంజా రాజుతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన దేవి నవరాత్రుల ఉత్సవాలు



మిరుదొడ్డి, అక్టోబర్ 24, (మనం న్యూస్): అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో నవరాత్రుల పాటు భక్తులచే విశేష పూజలందుకున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిసాయి. వీరారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా కచేరి వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా అమ్మ వారికి తొమ్మిది రోజుల పాటు నిత్యం వివిధ రకాల పూజలు నిర్వహించి సోమవారం సాయంత్రం డపుప చప్పుళ్లు, భాజాభజంత్రీలు, పోతరాజుల విన్యాసాల నడుమ దుర్గామాత ఊరేగింపు అంగ రంగ వైభంగా నిర్వహించారు. గ్రామం లోని ప్రధాన వీధుల గుండా అమ్మవారి ఊరేగింపు అనంతరం అమ్మవారి నిమజ్జనం చేశారు.



# గ్రామ గ్రామాన ఘనంగా దసరా వేడుకలు

- సీతారామచంద్ర స్వామి పల్లకి మోసిన వైస్ ఎంపీపీ సుధీర్ రెడ్డి

స్టేషన్గన్పూర్, అక్టోబర్ 24, మనం న్యూస్ : స్టేషన్గన్పూర్ మండలంలోని పలు గ్రామాలలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామ గ్రామాన దసరా వేడుకలలో బొడ్రాయి వద్ద మరియు పురాతనమైన గడి గోడల మధ్య దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు తాటికొండ గ్రామంలో వైస్ ఎంపీపీ చర్ల సుధీర్ రెడ్డి. సర్పంచ్ ఉమా సీతారామచంద్రస్వామి పల్లకిని.దంపతులు మోశారు వాగు వద్ద వాగు వద్ద జరిగిన జమ్మి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని పలువురికి జమ్మిని అందించారు స్టేషన్గన్పూర్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. కోమటిగూడెంలో జరిగిన దసరా ఉత్సవంలో మాజీ ఎంపీటీసీ తోట వెంకన్న దంపతులు ఘనంగా నిర్వహించారు. శివుని పల్లి గ్రామంలో ఎంపీటీసీ లతా శంకర్ కార్యక్రమంలో దసరా ఉత్సవంలో పాల్గొని పూజల నిర్వహించారు. మండల కేంద్రంలో మార్కెట్ చైర్మన్ రాజు మరియు ఇతర గ్రామాలలో ఘనంగా దసరా ఉత్సవాలలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు స్టేషన్గన్పూర్ సీఐ సట్ల రాజు ఎటువంటి సంఘటనలు జరగకుండా గ్రామాలలో పకడ్బందీగా పోలీసులను ఏర్పాటు చేశారు బతుకమ్మ పోటీలలో స్థానిక స్పోర్ట్స్ అండ్ కల్చర్ ఎట్లా ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు క్లబ్ అధ్యక్షుడు అక్కన పెల్లి అంజయ్య తో పాటు సారయ్య. మల్లేశం ఎండి యాకుబ్ పాషా. ప్రభాకర్. ఆర్.ఆర్ రాజు గట్టు రమేష్. కిషన్ రాజ్. సాయి. పవన్. లతోపాటు పాల్గొన్నారు





## ఆయుధ పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఏసిపి రఘుచందర్



వర్ధన్నపేట, అక్టోబర్ 24, మనం న్యూస్ : వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజ కార్యక్రమంలో ఏసీపి రఘు చందర్, ఎస్సై ప్రవీణ్ కుమార్, సిబ్బంది దసరా సందర్భంగా పాల్గొన్నారు. ఆయుద పూజలు ఘణంగా నిర్వయించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, అక్టోబర్ 24, మనం న్యూస్ : వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనగందుల ప్రభాకర్ సోమవారం మరణించగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమే దసరా పండుగ..!

- చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్



మొగుళ్లపల్లి, అక్టోబర్ 24, మనం న్యూస్ : చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునేదే దసరా పండుగ వేడుకలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామంలోని స్థానిక శివాలయం వద్ద సర్పంచ్ కొడారి సునీత రమేష్ యాదవ్ దంపతులు జమ్మి చెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకులను గ్రామ పెద్దలకు పంచి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి రమేష్ యాదవ్ మాట్లాడారు. దసరా ఉత్సవాల ప్రత్యేకతను గ్రామస్తులకు వివరించారు. అజ్ఞాతవాసం తర్వాత పాండవులు జమ్మి చెట్టుపై ఉంచిన ఆయుధాలను తీసుకెళ్లి కౌరవులను యుద్ధంలో ఓడించారని, దీంతో జమ్మి పూజ చేస్తే పరాజయం ఉండదని, అలాగే పాలసముద్రాన్ని చిలికినప్పుడు ఉద్భవించిన వక్షాల్లో జమ్మి చెట్టు ఒకటని, జమ్మి పూజ చేసి రాముడు లంకపై దండెత్తి గెలుస్తాడని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. అదేవిధంగా పాలపిట్టను పరమేశ్వరుడి స్వరూపంగా భావించి దసరా రోజున ప్రజలు పాల పిట్టను చూసేందుకు ఉత్సాహపడతారని, రాముడు యుద్ధానికి వెళ్ళినప్పుడు పాలపిట్ట ఎదురు రావడంతో విజయం సాధించారని పురాణగాథ చెప్తుందన్నారు. ఈ సందర్భంగా ముక్కోటి తెలంగాణ ప్రజలు అన్ని రంగాల్లో అభివద్ధి చెంది, ఆ దేవదేవుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు కలకాలం పిల్లాపాపలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని వేడుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న పచ్చిమట్ల శివరాజ్ గౌడ్



శ్రీనగర్ కాలనీ, అక్టోబర్ 24 : దేవి నవరాత్రుల సందర్భంగా భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ పట్టణంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గ మాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ గుప్త, కాంగ్రెస్ నాయకులు మునుకుంట అశోక్, బత్తిని నగేష్ గౌడ్, ఎండి సయ్యద్ బాబా, బత్తిని వెంకటేష్ పట్టణ ప్రజలు, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులను సన్మానించిన రాజిరెడ్డి



వర్ధన్నపేట , అక్టోబర్ 24 , మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో అర్హత సాధించిన అభ్యర్థులను వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన సంతోష్, శ్రీకాంత్, రాకేష్‌లు కానిస్టేబుల్ గా ఎంపిక అవడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి హాజరై వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన ము టగ్గురు యువకులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక అవడం సంతోషకరమని అన్నారు.విధుల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ప్రజలకు సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షమీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న నాయిని



హనుమకొండ టౌన్, అక్టోబర్ 24, మనం న్యూస్ : హనుమకొండ 6 వ డివిజన్ నయీం నగర్ జాగతి కాలనీలో విఘ్నేశ్వర కాంపౌండ్ వద్ద విజయ దశమి సందర్భంగా షమీ పూజ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎంపిటిసి ఎర్రబెల్లి వనిత పున్నం చందర్ రావు



మొగుళ్లపల్లి, అక్టోబర్ 24, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన బండారి కోమురయ్య అనారోగ్యంతో సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మరణించగా తన అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న మొగుళ్ళపల్లి ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత పున్నం చందర్ రావు మంగళవారం మతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. అనంతరం మతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన ప్రభావిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉంటానని, ఎవరు అధైర్య పడొద్దని మతుల కుటుంబాలకు భరోసా కల్పించారు. మరణించిన కొమురయ్య, ప్రభావితల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ దేవున్ని వేడుకున్నట్లు ఎంపీటీసీ తెలిపారు. ఎంపీటీసీ వెంట బండారి రాజు, సదయ్య, బండారి రామస్వామి, బండారి కొమురయ్య, బండారి తిరుపతి తదితరులున్నారు.

## ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేత

- ప్రధానం చేసిన ఎస్ఐ తోట మహేందర్



చెన్నారావుపేట, అక్టోబర్ 24, మనం న్యూస్ : చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో సద్దుల బతుకమ్మ-దసరా వేడుకల సందర్భంగా గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తమ బతుకమ్మ బహుమతులను ఎస్ ఐ తోట మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని అందించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా పెండ్యాల అశోక్, పెండ్యాల నగేష్ లు వ్యవహారించారు. ఉత్తమ బతుకమ్మ పేర్చిన వారిలో మొదటి బహుమతి ముత్యం సరస్వతీ, రెండవ బహుమతి పడిదం రాధ, మూడవ బహుమతిగా తూటి శిరీష లను ఎంపిక చేసి ఎస్ఐ తోట మహేందర్, సర్పంచ్ తూటి పావని రమేష్, బాణోత్ వీరన్న నాయక్ లు విజేతలకు చీరేలు, షీల్డ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెు రాజేందర్, వార్డ్ సభ్యులు ఒంటరి మంజుల, ఆకుల అశోక్, గుర్రాల వసంత, ఈర్ల అనూష, ఇస్లావత్ స్వామి, భూక్య రవి, బొంత రజిత సురేష్, కొత్త వినోద, కో ఆప్షన్ మెంర్స్ లావుడ్యా వెంకన్న, శారద ఎల్లగౌడ్, నాయకులు బాధవత్ వీరు నాయక్, భూక్య సురేష్, ముత్యం యాకయ్య, బోనగిరి స్వామి, ముత్యం భద్రయ్య, చందర్, ఒంటరి రాజు, అశోక్, కయాజ్, మహిళలు చిలుక రామక్క, నవత, అనిత, లక్ష్మి, కరుణ, రజిత, గీత, ప్రశాంత్, గొడిశాల రాజు, ముత్యం పెద్ద రాజు, హాయజ్, రాకేష్, సంతోష్, శ్రీకాంత్, వంశీ, సతీష్, రాజు, అనీల్, త్రినేష్, సునీల్ గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకలు జరిపారు.

## 300 మందికి పైగా నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



హనుమకొండ టౌన్, అక్టోర్ 24, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 47 డివిజన్ సుమారు 300 మంది నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాజిపేట 47 వ డివిజన్ కాజిపేటకు బాపూజీ నగర్ పాపడాల గల్లి నుండి బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కు చెందిన సుమారు 300 మంది బింగి శివ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయని, వారి కల్లిబొల్లి మాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో పాపడాల రాజయ్య, నీలం భానుచందర్, దువ్వ సావ్య, వరలక్ష్మి, నగేష్ నద్దునూరి, బొబ్బిలి సాయిరాం, ఎండి ఖాజా, రాజేందర్, భాస్కర్, కొండేపాక రాజేష్ దాదాపు 300 మంది కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ అజగర్, టిమధు, ఇప్ప శ్రీకాంత్, కె సమ్మయ్య, బొబ్బిలి నాగరాజు, ఎం బాలకష్ణ, రంగు సుధీర్, జె నికుంజన్, డివిజన్ అధ్యక్షుడు పోగుల సంతోష్, రాంకీ గౌడ్, బి పూర్ణ చందర్, జక్కుల నవీన్ యాదవ్, కడియం కార్తిక్, బి సాయి నాథ్ టి శంకర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## 3 కోట్ల విలువచేసే బంగారం పట్టుకున్న పోలీసులు



రఘునాథపల్లి, అక్టోబర్ 24, మనం న్యూస్ : ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఎన్నికల కోడ్ ఉల్లగించి బంగారం తరలిస్తున్న వాహనాన్ని ఘన్పూర్ ఎసిబి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన్‌పూర్ సిఐ సార్ల రాజు, రఘునాథపల్లి రూరల్ సిఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఎస్సై సాగర్ల రఘుపతి తో కలిసి కోమల్ల టోల్ ప్లాజా వద్ద సోమవారం పట్టుకోవడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి బివిసి లాజిస్టిక్ చెందిన వెహికల్ నెంబర్ టీఎస్ 08 యుజి 8122 గల వాహనంలో టైటాన్ గోల్డ్ షాప్స్, మలబార్ గోల్డ్ షాప్స్‌కు సంబంధించిన బంగారాన్ని ఎలక్షన్ కమిషన్ నుండి ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా తరలిస్తుండగా కోమల్ల టోల్ ప్లాజా వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు పట్టుకోవడం జరిగింది. ఇందులో టైటాన్ కంపెనీకి సంబంధించిన 2506.56 గ్రాముల కాగా దీని విలువ ఒక కోటి 55 లక్షల 4 వేల 623 ఉండగా, మలబార్ గోల్డ్‌కు సంబంధించిన 2934.836 గ్రాముల బంగారం ఉండగా దీని విలువ ఒక కోటి 54 లక్షల 48 వేల 66 రూపాయలు ఉండగా మొత్తం కలిపి బంగారం విలువ ఐదు కిలోల 441 గ్రాములు పోలీసులు పట్టుకోవడం జరిగింది. దీని మొత్తం విలువ మూడు కోట్ల 9 లక్షల, 53 వేల, 250 రూపాయలు గా గుర్తించడం జరిగింది. ఇట్టి బంగారాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు ఐటీ డిపార్ట్‌మెంట్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## మంత్రికి మద్దతు తెలిపిన హైదరాబాద్‌లో స్థిరపడిన ఆరెగూడెం వాసులు



రాయపర్తి, అక్టోబర్ 24, మనం న్యూస్ : వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన, హైదరాబాద్‌లో స్థిరపడిన పలువురు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి మద్దతు పలికారు. దసరా పండుగ కోసం గ్రామానికి వచ్చిన వాళ్ళు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని ఆయన స్వగ్రామం వరంగల్ జిల్లా పర్వతగిరికి ప్రత్యేకంగా వెళ్ళి, కలిసి, వచ్చే ఎన్నికల్లో తమ మద్దతు మంత్రికేనని వారు అన్నారు. మంత్రి నియోజకవర్గంలో చేసిన అభివద్ధికి వారు ఫిదా అయ్యారు. మంత్రిని కలిసిన వారిలో ఆరెగూడెమ్‌కు చెందిన ఇటిక్యాల సుమన్, కడుదుల వెంకటేష్, సురవు ప్రవీణ్, ఎంగిలి అనిల్, వరికాల రామకష్ణ, ఇటిక్యాల హరీష్, గుల్లపెల్లి ప్రసాద్, తుమ్మరపెల్లి రంజిత్, పెండ్లి సుధాకర్, గాజులపాటి నర్మద, తోట సుదర్శన్, కడుదుల సురేష్ తదితరులు ఉన్నారు.

## నేలరాలిన మరో గీత కార్మికుడు



హసన్‌పర్తి, అక్టోబర్ 24, మనం న్యూస్ : హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్ధాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు తాడిచెట్టుపైనుండి జారీ గీత కార్మికుడు మతి చెందిన సంఘటన మంగళవారం జరిగినది. వత్తిలో భాగంగా మంగళవారం ఉదయం గీత కార్మికుడు కుక్కిస రమేష్ గౌడ్( 35) తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి వెంటనే మతి చెందాడు సమీపంలోని గీత కార్మికులు వచ్చే వరకే ఆయన మరణించారు వెంటనే రమేష్ భౌతిక కాయని వరంగల్ ఎంజీఎం కు తరలించారు. మతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## ఘనంగా దసరా వేడుకలు



నర్మెట్ట, అక్టోబర్ 24, మనం న్యూస్ : మండల కేంద్రముతో పాటు పలు గ్రామాలలో ఆయా సర్పంచుల ఆధ్వర్యంలో సోమవారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. గడి మైసమ్మ పూజలు చేసి జంతు బలి చేశారు. అనంతరం డప్పు సప్పులతో జమ్మి చెట్టు కాడికి వెళ్లి జమ్మి పూజ నిర్వహించారు. జమ్మి కింద గ్రామ పంచాయతీల జమాకర్చుల లెక్కలు రాసినారు.

## ఘనంగా పోలీస్ స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజ



లింగాల ఘనపురం, అక్టోబర్ 24, మనం న్యూస్ : విజయదశమి సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఆయుధాలు, వాహనాలకు, జమ్మి వక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా టపాకాయలు కాల్చి పండుగ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఎస్సై ప్రవీణ్ కుమార్ తోటి సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీరన్న, నరసయ్య, బాబు, భాస్కర్, నరేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

## కారులో చెలరేగిన మంటలు

- అప్రమత్తమైన యజమాని తప్పిన పెను ప్రమాదం.
- తాండూరు ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఘటన
- ఫైర్ సిబ్బంది ద్వారా ప్రమాదం అదుపు



తాండూరు, అక్టోబర్ 24, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా తాండూరులో కారులో మంటలు చెలరేగాయి. నడిరోడ్డుపై కారులో ఒకసారి మంటలు చెలరేగడంతో వాహనదారులు ఆందోళన గురయ్యారు. మంటలు అంటుకుని ఓ కారు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. తాండూరు పట్టణంలోని ఓ ప్రవేటు ఆసుపత్రికి చెందిన వైద్యులు డా.కళ్యాణ మోహన్ తన కారు(టీఎస్04 ఈఎస్ 2300)లో సోమవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి తన కారులో హైదరాబాద్ నుంచి కోడంగల్ మీదుగా తాండూరుకు వస్తున్నారు.పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్దకు రాగానే కారులో పెట్రోల్ అయిపోయింది. ఈ క్రమంలో కారును పదే పదే స్టార్ట్ చేయడంతో కారులోని బ్యాటరీ నుంచి మంటలు చెలరేగాయి. వెంటనే అర్పేందుకు ప్రయత్నించినా అదుపుకాలేదు. విషయం తెలుసుకున్న ఎస్ఐ అబ్దుల్ రావూఫ్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అప్పటికే మంటలు తీవ్రం కావడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. కారులో మంటలు రావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఈ సంఘటనలో ఫ్లైఓవర్ బ్రిడ్జిపై రాకపోకలు స్థంభించాయి. జరిగిన ప్రమాదంపై వైద్యుని ఫిర్యాదుతో దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ సర్పంచులు

- బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడుకి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన
- డిసిసి బి బుయ్యాని మనోహర్ రెడ్డి



బషీరాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): తెలంగాణ ఎన్నికల ముందు రాజకీయ సమీకరణలు మారిపోతున్నాయి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరిగిపోతున్నాయి, తాండూర్ నియోజకవర్గంలో బషీరాబాద్ మండలంలో నలుగురు సర్పంచులు హ్యాక్య నాయక్ తాండకు చెందిన, దేవి సింగ్, నంద నాయక్ తండ శంకర్ నాయక్, వాల్యా నాయక్ తండ శివ నాయక్, బద్లాపూర్ తాండ నీలి భాయ్ పుల్ సింగ్, బషీరాబాద్ మండల్ బీఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు రాము నాయక్, మాజీ ఎంపీటీసీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరేష్ చౌహన్, చందర్, ప్రేమ్, బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి బుయ్యాని మనోహర్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకరప్ప కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ రాజవర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నరేష్, శ్రీకాంత్, సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, భీమప్ప, చందర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్ రోహిత్ రెడ్డి రెండోసారి ఎమ్మెల్యేగా గెలవాలని

- గోనమ్మ దేవాలయంలో 105 టెంకాయలు కొట్టిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు



బషీరాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): విజయదశమి రోజున చేపట్టిన పనులు విజయవంతం అవుతాయని భావించి మన తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి రెండవసారి గెలవాలని సోమవారం రోజు దామర్చేడ్‌లో గల గోనమ్మ దేవాలయం దగ్గర పైలెట్ రోహిత్ రెడ్డి అన్న కోసం 105 టెంకాయలు కొట్టి రోహిత్ రెడ్డి గెలవాలని నిండు మనసుతో భారీ మెజారిటీతో గెలవాలని మనస్ఫూర్తిగా మొక్కుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమం పిఎసిఎస్ డైరెక్టర్ మరియు దామర్చేడ్ బిఆర్ఎస్ అధ్యక్షుడు జి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గూటికి చేరిన టిఆర్ఎస్ ఎంపీటీసీలు



యాలాల, అక్టోబర్ 24, (మనం న్యూస్): మండలంలోని బిఆర్ఎస్ ఎంపీటీసీలు అసంతృప్తి కొనసాగుతున్నందున కారు పాటికి రాజీనామాలు చేశారు అగ్గనూర్ గరివప్ప జుంటిపల్లి స్వరూప వెంకట్ రెడ్డి ముద్దాయి పేట్ రాములు టిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది మనోహర్ రెడ్డి ఎంపిటిసిలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

# హస్తం ఆశలకు పోయి ఆగం కావొద్దు..!

- నమ్ముకొని పోతే మోసం కావడం ఖాయం
- మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, , నేనే ఎమ్మెల్యే
- తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

తాండూరు, అక్టోబర్ 24, (మనం న్యూస్): హస్తం కల్పింస్తున్న ఆశలకు పోయి ఆగం కావొద్దని, ఆ పార్టీ సముద్రంలో నావలా మునిగి పోవడం ఖాయమని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు.



మంగళవారం తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండలంలోని కొర్విచెడ్



ఘని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహారాష్ట్ర అంబన్న పలువురు యువకులతో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రోహిత్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో మళ్ళీ ఏర్పడేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని మళ్ళీ తాండూరులో గెలిచేది నేనే అని ఎమ్మెల్యే అన్నారు. మీ లోకల్ బషీరాబాద్ బిడ్డ. మీ అందరి జన ఆదరణ చూస్తుంటే. నేను గెలిచిపోయాను అని చెబుతున్నా. ఐదేళ్ల కిందట ఒక్క అవకాశం ఇవ్వండి తాండూరు రూపురేఖలు మార్చి చూపిస్తా అన్నారు. అప్పుడు నేనిచ్చిన మాటను మీ బిడ్డ రోహిత్ రెడ్డి నిలబెట్టుకున్నాడని ఈ సందర్భంగా తెలియజేస్తున్నా. గత ప్రభుత్వాలు మహిళలు, రైతులు, యువకులను పట్టించుకున్న దాఖలాలు లేవు. కానీ ప్రతీ ఒక్కరం ఉద్యమ పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ నేడు గౌరవ ముఖ్యమంత్రి సారధ్యంలో బంగారు తెలంగాణ దిశగా పయనిస్తుంది. సంక్షేమంలో ప్రపంచమే ఆశ్చర్యపో విధంగా ఎన్నో పథకాలతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది. కరోనా లాంటి సంక్షోభంలోనూ.. వెనకపడకుండా అండగా నలిచాము. రైతు సంతోషంగా ఉంటేనే మన గ్రామాలు, రాష్ట్రాలు, దేశం బాగుంటుందనే ఉద్దేశ్యంతో రైతుబంధు, రైతుభీమా, రైతు వేదికలు, రైతు రుణమాఫీ లాంటి పథకాలు తీసుకొచ్చి అన్నదాతలకు అండగా నిలిచిన ఘనత గౌరవ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది. రైతు పండించిన ప్రతీ ధాన్యం గింజ కేసీఆర్ కొంటున్నారు. ఈ ఎన్నికల మేనిఫేస్టోలోనూ రైతులకు ప్రాధాన్యమిస్తూ. రైతుబంధును రూ.10 వేల నుంచి దశలవారీగా రూ.16 వేలు చేశారు. నిరుపేద ప్రతీ కుటుంబానికి కూడా రూ.5 లక్షల కేసీఆర్ భీమా రానుంది. ఆసరా పెన్షన్లను. 2 వేల నుంచి. రూ.5 వేలు జేస్తుండు. వికలాంగులకు రూ.3 వేల నుంచి. ఇప్పుడు 6 వేలు జేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నా. మహిళలు అత్యవసరమైన గ్యాస్ సిలండర్ ధరను. గౌరవ సీఎం కేసీఆర్. రూ.400 కే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలకు రూ.3 వేలు ప్రతీ నెల తెలంగాణ ప్రభుత్వం ఇవ్వనుంది. ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి. 15 లక్షల వరకు పెంచుతున్నాం. ప్రమాదం జరిగితే ఏ ఒక్క రూపాయి మీ జేబు నుంచి ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. ఇప్పట్నుంచీ రేషన్ లో సన్న బియ్యం ఇస్తాం. ఇప్పుడున్న పథకాలు ఇలాగే ఉండాలన్నా. కొత్త మేనిఫెస్టోలోని అంశాలన్ని అమలు కావాలన్నా. ప్రతీ ఒక్కరూ. కారు గుర్తుకు గుద్దుడు గుద్దితే బాక్సులు బద్దలు కావాలి. అభివృద్ధికి కోట్ల రూపాయలతో ప్రతీ గ్రామానికి రూ.50 లక్షలతో పల్లెల రూపు రేఖలు మార్చుకున్నాం. కాంగ్రెసోల్లకు క్యాండిడేట్ గతిలేక పక్క జిల్లా నుంచి తెచ్చుకుంటున్నారు. మన తాండూరు నియోజక వర్గంలో ఎన్ని గ్రామాలున్నాయో వారికి తెలుసా. ఎప్పటికైనా. ఇంటోడు ఇంటోడే. బయటోడు బయటోడే. ఇలాంటోళ్లను తరిమికొట్టాలి. మరోసారి ఆశీర్వదించండి..బంపర్ మెజారిటీతో గెలిపించండి. ఇంతకు మించి రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, బీఅర్ఎస్ నాయకులు హన్మంతు, శివ, మోతిరాం, తిరుపతి పాల్గొన్నారు.

## రాపోలు లింగస్వామికి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

- నేను సైతం సమాజ సేవలో అంటున్న సామాన్య కార్యాకర్త రాపోలు లింగస్వామి
- నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న రాపోలు
- రాపోలు లింగస్వామిని అభినందించిన మెట్రో ఉదయం తెలంగాణ డిప్యూటీ సీఈఓ పొన్నెకంటి శ్రీనివాస చారి

ఎల్బీనగర్ అక్టోబర్ 24, (మనం న్యూస్): ఎల్బీ నగర్‌కి చెందిన రాపోలు లింగస్వామి ఆర్టిఐ కార్యకర్తగా జర్నలిస్టుగా సమాజసేవే లక్ష్యంగా తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటూ సామాన్యుడు సైతం సమాజ సేవలో అంటూ దూసుకుపోతున్న రాపోలు లింగస్వామికి తాజాగా మరోసారి తన సేవలను గుర్తించి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో రాపోలు లింగస్వామి పేరు నమోదు చేశారు. ఈ సందర్భంగా రాపోలు లింగస్వామి మాట్లాడుతూ తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరును నమోదు కావడం పట్ల రాపోలు లింగస్వామి సంతోషాన్ని వ్యక్తం చేశారు. సమాజ సేవ చేసే వారికి ఈ సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. అందుకు ఉదాహరణ తానేనని చేస్తున్నటువంటి సేవలను గుర్తించి ఒక సంవత్సరంల కాలంలోనే మూడు అవార్డులు ఇంటర్నేషనల్ అవార్డు స్టేట్ అవార్డు తాజాగా తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డులో చోటు లభించడం నిదర్శనం అన్నారు. అవార్డుల రాకతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తీసుకెళ్లాడంతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు తన సేవలను గుర్తించి అవార్డులను అందించి ప్రపంచానికి తనను పరిచయం చేసిన



వండర్ బుక్ ఆఫ్ వరల్ రికార్డ్స్ ఇంటర్ నేషనల్, టిఆర్‌విఎస్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్నటువంటి ప్రముఖ ఆర్టిఐ కార్యకర్తలలో రాపోలు లింగస్వామి కూడా ఒకరని పలువురు అభినందిస్తున్నారు. మెట్రో ఉదయం తెలుగు జాతీయ దినపత్రిక డిప్యూటీ సీఈవో పొన్నెకంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మా సంస్థలో పనిచేస్తున్న రాపోలు లింగస్వామి ఒక జర్నలిస్ట్‌గా పని చేయడంతో పాటు సమాజసేవే లక్ష్యంగా అర్‌టిఐ కార్యకర్తగా సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాపోలు లింగస్వామి చేస్తున్న సేవలు అభినందనీయమని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందుతూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటూ రాబోయే కాలంలో కూడా అనేక అవార్డులు, రివార్డులు పొందాలని మనసారా కోరుతున్నమని అభినందించారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ



ఎల్బీనగర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): రాగాల ఎంక్లేవ్‌లోని వాసవి బృందావనం అపార్ట్మెంట్లో సద్దుల బతుకమ్మ పం డుగను పురస్కరించుకొని తెలంగాణ సాంస్కృతి సాంప్రదా యాలకు నిలువెత్తు నిదర్శనమైన బతుకమ్మ పండుగను సోదరి మణులు అంగరంగ వైభవంగా ఆటపాటలతో అందరూ కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. తొమ్మిది రోజులపాటు జరిగిన ఉత్సవాలకు ముగింపు కార్యక్రమం కోలాహలంగా జరుపుకొని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన కొలనులో బతుకమ్మలను నీళ్లలోని మజ్జనం చేసుకున్నారు. మహిళ సోదరీమణులు జరుపుకున్న ఈ కార్యక్రమానికి వాసవి బృందావనం కమిటీ అధ్యక్షులు మనిరామ్, కోశాధికారి తాడిశెట్టి పశుపతి గుప్త, వైస్ చైర్మన్ గుండ శోభన్ బాబు గుప్త, జాయింట్ సెక్రటరీ పాండురంగారావు, సంతోష్ గుప్త సుధీర్ రెడ్డి రాజేశ్వరరావు తదితరులు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హరిపురి కాలనీలో సంబురంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



ఎల్బీనగర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): ఆర్కే పురం డివిజన్ పరిధిలోని హరి పురి కాలనీ లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్క చోట పెట్టి బతుకమ్మ ఆడారు. ఏమేమి ఏమేమి పువ్వప్పనే. రామ రామ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ మహిళలు యువతులు చిన్నారులు లయబద్ధంగా కాళ్ళు, చేతులు కదుపుతూ ఆడారు. ఈ సందర్భంగా పెద్దగా పేర్చిన బతుకమ్మలకు, మంచిగా ఆడి పాడిన మహిళలకు మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతా రెడ్డి వారికి సొంత నిధులతో ముఖ్యఅతిథిగా హాజరై మొదటి బహుమతి వాసవి, రెండవ బహుమతి శైలజ, మూడవ బహుమతి సుమాంజలిలకు అందజేశారు. అనంతరం సునీత రెడ్డి మాట్లాడుతూ పూలను పూజించే సంస్క ృతి ఒక తెలంగాణలోనే ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ పండగకు బడ్జెట్ కేటాయిస్తూ నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. నియోజకవర్గం మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ, మధుమతి, నవనీత, సునీత, ఉమా, రమ్య,వెంకట రమణ, శ్రావణి, బాల భవాని తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బెదిరింపులకు భయపడేది లేదు

- పార్టీ మారిన మీరే పిరాయింపులపై వాఖ్యలు సిగ్గుచేటు
- మూల్యం చెల్లించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి
- డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి
- కాంగ్రెస్లో చేరిన మాజీ ఏఎంసీ చైర్మన్, మండల అధ్యక్షులు



తాండూరు, అక్టోబర్ 24, (మనం న్యూస్): బీఆర్ఎస్ పార్టీ బెదిరింపులకు ఏమాత్రం భయపడేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు, డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాండూరు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్, బషీరాబాద్ మండల బీఆర్ఎస్ సీనీయర్ నాయకులు రాము నాయక్ తో పాటు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మల్లప్ప పలు మండలాలకు చెందిన సర్పంచులు, నేతలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిపోయిందన్నారు. ఆ పార్టీలోని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీపై గెలిచి బీఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. ఆయన తల్లి కూడా కాంగ్రెస్ నుంచి జెడ్పీటీసీగా గెలిచి పార్టీ మారిన విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. గెలిపించిన ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి పార్టీ మారిన ఎమ్మెల్యే ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సర్పంచులు, నేతలపై వాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. పార్టీలో చేరిన నేతలపై, సర్పంచులపై బెదిరింపులకు పాల్పడితే భయపడేది లేదన్నారు. వారి జోలికొస్తే ఊరునేది కూడా లేదన్నారు. ఎన్నో అరాచాకాలకు పాల్పడిన ఎమ్మెల్యేకు ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. మరోవైపు పార్టీ మారిన నేతలు, సర్పంచులు మాట్లాడుతూ ఫిరాయింపుల విద్య ఎమ్మెల్యే ద్వారానే నేర్చుకున్నామన్నారు. పార్టీ నుంచి గెలిచి పొందిన పదవులకు వారు రాజీనామా చేస్తే మా పదవులకు కూడా రాజీనామా చేస్తామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, యాలాల మండల అధ్యక్షులు భీమప్ప, శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయ అశోక్, ప్రధాన కార్యదర్శి కావలి సంతోష్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు మోసపోవద్దు

- కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు.
- మళ్లీ అధికారంలో వచ్చేది తెలంగాణ ప్రభుత్వమే,
- కాబోయే ఎమ్మెల్యే నేనే. తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూర్ టౌన్, అక్టోబర్ 24, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాయ మాటలు విని మోసపోవద్దని, ఆ పార్టీ సముద్రంలో నావల మునిగిపోవడం ఖాయమైపోయిందని తాండూర్ శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోజున తాండూ





ర్ పట్టణంలోని తన నివాసంలో నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ ముఖ్య నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నడిపించే నాయకుడే లేడని, ఎవరు ఎమ్మెల్యేకు పోటీలో ఉంటారో వారి నాయకుడు ఎవరో కాంగ్రెస్ పార్టీ నాయకులకే తెలవదని, అటువంటి ఐక్యమత్యం లేని, గాలి పోయిన బెలూన్ల ఆ పార్టీ పరిస్థితి మారిందని, కావున ఎవరు కూడా అటువంటి పార్టీలోకి వెళ్లి మోసపోవద్దని, ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, మరొక్కసారి గెలిచేది నేనేనని కావున అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కంకణ బద్ధులై పనిచేయాలని, మీకోసం నేనున్నానని పార్టీ శ్రేణులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి రోజు విజయం కోసం

- బాలాజీ ఆలయంలో అర్చన జరిపించిన బిఆర్ఎస్ నాయకులు



బంట్వారం, అక్టోబర్ 24, (మనం న్యూస్): తురుమామిడి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ మెతుకు ఆనంద్ సార్ గెలవాలని బాలాజీ మందిర్‌లో అర్చనలు చేపించడం జరిగింది విజయదశమి నాడు విజయం చేదించుకోవాలని అర్చన చేయించడం జరిగింది ఎల్లవేళప్పుడు డాక్టర్ ఆనంద్ వెంబడి దేవుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాము ఎంతో మంది పాల్గొన్నారు బంట్వారం మండల అధ్యక్షుడు రాములు యాదవ్. యువ అధేక్షులు రాజు.ఖాజా పాషా బిఆర్ఎస్ నాయకులు జైబిఆర్ జై కేసీఆర్ జై కేటీఆర్ జై ఆనంద్ అన్న అంటూ అర్చన మోగించారు.

# వైభవంగా విజయదశమి వేడుకలు

హుజూర్‌నగర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): దసరా పండుగ ఉత్సవాలను పట్టణ, మండల పరిధిలోని గ్రామాలలో సోమవారం పట్టణంలోని శ్రీవేణు గోపాల సీతారాంచంద్రస్వామి దేవాలయం, కనకదుర్గా దేవాలయం, సరస్వతి దేవాలయం, సాయిబాబాదేవాలయాల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కనకదుర్గా దేవాలయంలో అమ్మవారినిదుర్గాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం అందింపచేశారు. వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. శ్రీ వేణుగోపాల సీతరామచంద్రస్వామి దేవాలయం, సాయిబాబా దేవాలయంలో దసరా పండుగ సందర్భంగా శమీపూజను నిర్వహించగా ఇట్టి పూజా కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మండల పరిధిలోని బూరుగడ్డ ఆదివరాహా లక్ష్మీనసింహాస్వామి దేవాలయం, లింగగిరి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, కౌన్సిలర్స్ గుండా ఫణికుమారి, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, అట్లూరి మంజూలహరి బాబు, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ఈవో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు ముడుంబై జగన్నాధచార్యులు, రామకృష్ణమాచార్యులు, ఎంవి ప్రసాద్, శ్రీనివాసచార్యులు, ఎంవీఎన్ చార్యులు రవి, రంగభట్రాచార్యులు, నర్సింహచార్యులు, భాస్కరాచార్యులు, దామోదరచార్యులు, మనోహారచార్యులు, భక్తులు పాల్గొన్నారు. బూరుగడ్డలో.. మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో విజయదశమి పర్వదినం సందర్భంగా నిర్వహించిన దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శమీ పూజా కార్యక్రమాన్ని వేధ పండితుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉన్న జమ్మిచెట్టుకు వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవిజయదుర్గాదేవి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎంపీ. లక్ష్మణ్‌రావు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి యరగాని నాగన్న, ఆలయ కమిటీ చైర్మన్, ధర్మకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



తుంగతుర్తి, అక్టోబర్ 24, (మనం న్యూస్): ఈనెల తొమ్మిదవ తేదిన మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈమేరకు మహిళలు బతుకమ్మ ఘాట్ మెట్లు ఏర్పరిచేందుకు శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. దీంతో బతుకమ్మ ఘాటు కోసం నాలుగు లక్షల ముప్పది వేల రూపాయాలతో బతుకమ్మ ఘాటును నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు శిలాఫలకాన్ని ధ్వంసం చేశారు. ఈమేరకు పోలీసులకు గ్రామస్తులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక ఈచర్యకు వారు పాల్పిడినట్లు తెలిపారు.

## ఘనంగా దసరా పండుగ



తిరుమలగిరి, అక్టోబర్ 24, (మనం న్యూస్): మండలంలోని వివిధ గ్రామాలలో దసరా పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. డప్పు చప్పులతో గ్రామ పెద్దలు గ్రామ పంచాయతీ వద్దకు వెళ్లి ఆతర్వాత జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆనంతరం ఒకరికి ఒకరు దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## జాజిరెడ్డిగూడెం పాఠశాలలో శ్రమదానం



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 24, (మనం న్యూస్): పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం పాఠశాల నందు శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో చెత్తచెదారం ఉన్నందున మరియు ఆకతాయిలు మద్యం తాగి సీసాలు బడిలోనే పగలగొట్టి వేస్తున్నారు. ఊళ్లో యువకులు అందరు కలిసి శ్రమదానం చేసి వాటిని తొలగించారు. పాఠశాలలో మద్యం తాగి సిసాలు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ రమేష్(మైనింగ్ డిపార్ట్మెంట్), ఉపాధ్యాయులు బింగి శ్రీశైలం, పగిళ్ల సైదులు, దాసరి సోమయ్య, తాటిపాముల జలేందర్, శీగ నసీర్‌గౌడ్, బింగి కృష్ణమూర్తి, తిరుమలగిరి మున్సిపాలిటి వార్డు అఫీసర్ చింతల వీరయ్య, గండమల్ల ఎల్లయ్య, ఆడెపు లక్ష్మణ్, బూడిద యోగి, కుంభం బన్ని, తాటికొండ సతీష్, నిమ్మల హరికృష్ణ, దొంతుజు నాగరాజు, రింగు నరహరి, సూరు సైదులు, వల్లాల కోటి, పెంటగాని కంట్లం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతి



జగదేవ్‌పూర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతి చెందిన సంఘటన జగదేవ్‌పూర్ మండలంలోని పలుగుగడ్డ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. రైతు నర్రా సాయిలు రోజువారీగా తనగేదెను రాత్రి సమయంలో తన వ్యవసాయ పొలం వద్ద కట్టేసి ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం పొలం వద్దకు వెళ్లేసరికి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగ గేదెకు తగలడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో సమారు రూ.1 లక్ష 20 వేల విలువ చేసే గేదె చనిపోయిందని రైతు నర్రా సాయిలు రోధించాడు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేశ్వరి రవి మాట్లాడుతూ సాయిలు నిరుపేద కుటుంబానికి చెందిన వాడని తనను ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని ఆయన కోరారు.

## కుమారుడుతో కలిసి భర్తను హత్య చేసిన భార్య



తుంగతుర్తి, అక్టోబర్ 24, (మనం న్యూస్) : అస్తి అప్పుల విషయంలో భర్తతో గొడవపడి కుమారుడితో కలిసి భార్య భర్తను అతి కారితాకంగా హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని రామన్నగూడెం తండ గ్రామ పంచాయతీలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెల్పిన వివరాల ప్రకారం తండాకు చెందిన భూక్యా హర్జ తండ్రి గణ్య, వయస్సు(49) భార్య అయిన భూక్యాకైకకు భూమి మరియు అప్పులకి సంబంధించిన విషయాలలో గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. దీంతో భర్త పెట్టే వేధింపులు ఎక్కువయ్యాయి. గత నాలుగు నెలల క్రితం కైక తన భర్తతో గొడవపెట్టుకొని హైదరాబాద్‌కు వెళ్లి తన కొడుకు భూక్యా సురేష్ వద్దనే ఉంటున్నది. అట్టి గొడవలు మనసులో పెట్టుకొని తన భర్తను ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో గత నాలుగు రోజు క్రితం దసరా పండుగ సందర్భంగా కైక మరియు కుమారుడు సురేష్ తండాకు వచ్చారు. ఈమేరకు భార్య భర్తను చంపాలనే ఆలోచనతో కుమారుడితో కలిసి పథకం రూపొందించింది. దీంతో మృతుడు ఉదయం నుండి సాయంత్రం వరకు మేకలు కాసుకొని రాత్రివేళ ఇంటికి చేరి మంచంపై నిద్రపోయాడు. సోమవారం మద్యరాత్రి, తెల్లవారు జామున భూక్యా హర్జగాడ నిద్రలో ఉన్నది చూసుకొని అతని భార్య కైక మరియు కొడుకు భూక్యా సురేష్ తమ ఇంటిలో ఉన్న కత్తి పీట తీసుకొని తలపై పలుమార్లు కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మరణించాడు. దీంతో నిందితులు, కత్తి పీట అక్కడే పడేసి పారిపోయినారు. మృతుడి తమ్ముడు భూక్యా సుందర్ ఫిర్యాదు మేరకు తుంగతుర్తి సీఐ కె. బ్రహమ్మమురారి కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నాగారంలో ఇసుక మాఫియాకు అడ్డుకట్ట పడేది ఎప్పుడు ?

- కాసులు కురిపిస్తున్న ఇసుక మాఫియా
- ముడుపులు తీసుకొని ముకీగా వ్యవహరిస్తున్న నాయకులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు




నాగారం, అక్టోబర్ 24, (మనం న్యూస్): నాగారం మండల పరిదిలోని పేరబోయినగూడెం, వర్ధమానుకోట తదితర గ్రామాలలో సహజ వనరులైన ఇసుక గ్రామంలోని చోటా నాయకుల నుండి బడానాయకుల వరకు కాసుల వర్షాన్ని కురిపిస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుకను నిత్యం వందలాది లారీలలో తరలిస్తున్న సంబంధిత రెవెన్యూ, పోలీస్ అధికారులు కూడా ఇసుక కాంట్రాక్టర్‌కు అమ్ముడుపోయి చోద్యం చూస్తు కూర్చున్నారని పరిమితులకు మించి ఇసుకను తోడేస్తూ లారీలలో తోడుకెళ్తు పట్నంలో అమ్ముకొని కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకుంటున్నారని రైతులు మాత్రం నష్టపోతున్నారని పలువురు బహిరంగగానే మాట్లాడుకోవడం మండలంలో నేడు చర్చనీయాంశంగా మారింది. ఓపక్క ఎన్నికలు సమీపిస్తున్న కూడా ఇసుక మాఫియాని ప్రభుత్వ యాంత్రాంగం అరికట్టడంలో విఫలం అయిందని ప్రతిపక్ష నాయకులు బాహాటంగా విమర్శిస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులే చేతులెత్తేసి తమకేమీ పట్టదు అన్నట్లుగా పోలీసులు, రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని పలువురు చెప్పుకొచ్చారు.

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

- తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

నడిగూడెం, అక్టోబర్ 24, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నడిగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ హామీలను నెరవేర్చకుండా గత పది సంవత్సరాల నుండి కేసీఆర్ రాష్ట్రాన్ని దోచుకొని దాచుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటే కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవితలు నిమ్మకు నీరుఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రాష్ట్రంలో ఉన్న ఆ నలుగురు తప్ప ఎవరు బాగుపడలేదన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారి



లో గుంజ చిన్న వెంకన్న, గుంజా పెద వెంకన్న, భూపాల్, శ్రీను, మురళి, రామయ్య, గోపి, భరత్, పోతరాజు, సాయి,సూరి, మహేష్, ఉపేందర్ తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, కార్యదర్శి వేపూరి సుధీర్, సర్పంచ్ నాగలక్ష్మి, మల్లేష్ యాదవ్, ఎంపీటీసీ గుండు శ్రీను, పందిరి వెంకట్‌రెడ్డి, గ్రామశాఖ నర్సిరెడ్డి, పల్లపు శ్రీను, లింగరాజు, కాసాని వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, శివకృష్ణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ దర్యాప్తుకు పోలీసుల ప్రత్యేక టీం

- ఎస్పీ కిరణ్ ఖరే




జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 24, (మనం ప్రతినిధి) : మేడిగడ్డ బ్యారేజీ నష్టానికి గల కారణాలపై దర్యాప్తుకు ప్రత్యేక పోలీస్ టీం ను ఏర్పాటు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ నీటిపారుదల శాఖ అధికారి మహాదేవ్‌పూర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ నెల 21 న ఎల్ అండ్ టి కార్మికులు వంతెన వంగినట్లు గమనించడంతో పాటు, పిల్లర్‌లో పగుళ్లు కనిపించాయని, ఈ అంశంపై అన్ని కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని నీటిపారుదల శాఖ ఏఈ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై దర్యాప్తు చేసేందుకు పోలీసులతో ప్రత్యేక బందాన్ని ఏర్పాటు చేశామని, ఎఫ్ఎస్ఎల్ టీమ్ లు, క్లూస్ టీమ్‌ల ద్వారా పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారని వివరించారు. మంగళవారం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ బ్యారేజీని పరిశీలించిందని, నిపుణుల కమిటీ నిర్ధారణ తర్వాత పోలీసులు ఓ నిర్ధారణకు రానున్నారని తెలిపారు. నీటిపారుదల శాఖ ఇచ్చిన అభ్యర్థన మేరకు, భద్రతా సమస్య, ప్రమాదాల నివారణ కోసం మేడిగడ్డ బ్రిడ్జిపై నుంచి రాక పోకలు నిలిపివేశామని వారు పేర్కొన్నారు.

## అధికార లాంచనాలతో పోలీస్ కానిస్టేబుల్ అంత్యక్రియలు

రాయపర్తి, అక్టోబర్ 24, (మనం న్యూస్) : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన టిఎస్‌పిఎస్ పోలీస్ కానిస్టేబుల్ గుడెల్లి రాజేష్ అంత్యక్రియలు మంగళవారం అధికార లాంచనాలతో సోమవారం నిర్వహించారు. టిస్‌పిఎస్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రాజేష్ కరెంటు షాక్ తో మరణించారు. సోమవారం తన స్వగ్రామం మైలారం గ్రామంలోని స్మశాన వాటికలో అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఏఎస్‌పి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, సర్పంచ్ లేతకుల సుమతి యాదవ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి నుండి బీఆర్ఎస్‌లో చేరికలు



సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 24, (మనం న్యూస్) : మండల కేంద్రానికి చెందిన బిజేపి సినియర్ నాయకులు, నల్గొండ జిల్లా బిజేపి మాజి ఎగ్జిక్యూటీవ్ మెంబర్ రాసాల వెంకటేశం మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమాక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజక వర్గం అభివృద్ధి జరగాలంటే బిఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమని ఇప్పటి వరకు జరిగిన అభివృది బిఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే జరిగిందని వాటిని చూసే బీఆర్‌ఎస్ పార్టీలోకి బారిగా చేరుతునారన్నారు.రానున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ గెలుపుకోసం ప్రతి కార్యక్ర పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, చిత్రసేనారెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు జక్కిడి యాదిరెడ్డి, గ్రామ శాఖ అద్యక్షులు లారీ బిక్షం, కార్యదర్శి ఎడ్ల సత్తయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, మహిళ విభాగం ఉపాధ్యాక్షురాలు చింతకింది ఉష, కొండూరు ముత్యాలు, బొడ్డుపల్లి బిక్షమయ్య, బకారం వెంకటేశం, ఉప్పల అంజయ్య, బకారం వెంకటేశం, ఉప్పల అంజయ్య, సంద శ్రీకాంత్, దుర్గం జంగయ్య, రాసాల అంజనేయులు, సింగం కృష్ణ, తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ మహిషాసురమర్ధినిదేవి అలంకరణలో అమ్మవారు



హుజూర్‌నగర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ దేవాలంయలో సో మవారం అమ్మవారిని శ్రీ మహిషాసురమర్థినిదేవిగా అలంకరించి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకు మార్చన పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు నరగిరి నాథుని రంగబట్టాచార్యలు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో అన్నమయ్య భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన గానలహరి భక్తులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బాచిమం చి కొండయ్య- అనంతలక్ష్మి దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. సరస్వతి దేవాలయంలో పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మీ దయనంద్, భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు



చింతలపాలెం, అక్టోబర్ 24, (మనం న్యూస్): మండల పరిధిలోని తమ్మారం గ్రామానికి చెందిన 35బీఆర్‌ఎస్ కుటుంబాలు ఎంపీటీసీ మారుడి సైదమ్మమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీలో చేరిన వారందరికి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే సైదిరెడ్డి అరాచక విధానాలు నచ్చకే బీఆర్‌ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పార్టీలో చేరిన వారందరికి సముచితస్థానం కల్పిస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మారం మాజీ సర్పంచ్ మల్‌రెడ్డి ఆదిలక్ష్మివెంకట్‌రెడ్డి, గుజ్జుల వెంకట్‌రెడ్డి, గుజ్జల శ్రీనివాస్‌రెడ్డి, పాలెం వెంకట్‌రెడ్డి, సాముల గుర్వారెడ్డి, గుజ్జుల ప్రవీణ్‌రెడ్డి, వీరారెడ్డి నాగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, అనీల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీను, చంద్రశేఖర్ రెడ్డి, నరాల కొండారెడ్డి, గుజ్జుల నరేందర్‌రెడ్డి, నందిరెడ్డి, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాటారం పోలీస్ స్టేషన్‌లో ఆయుధపూజ



కాటారం, అక్టోబర్ 24, (మనం న్యూస్) : కాటారం పోలీస్ స్టేషన్‌లో విజయదశమి పురస్కరించుకొని వైభవంగా ఆయుధ పూజ నిర్వహించారు. సోమవారం పోలీస్ స్టేషన్లో పురోహితుల మంత్రోచ్చానల మధ్య తుపాకులు, వాహనాలకు సీఐ రంజిత్ రావు, ఎస్సైలు అభినవ్, శ్రీనివాస్, ప్రసాద్ సాంప్రదాయ బద్దంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ విజయదశమి రోజున ఏ కార్యక్రమం చేపట్టినా దేవుడు ఆశీస్సులతో పాటు, విజయం కలుగునని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీసులు సేవలు అందిస్తున్నారని రంజిత్ రావు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ కు సహాయం కోసం వచ్చిన వారికి జాతి, మత, కుల వివక్ష లేకుండా సహాయం చేయాలని పోలీస్ సిబ్బందికి సిఐ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు

- శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి
- ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లా కేంద్రంలో కేంద్ర బలగాల కవాతు



రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 24, (మనం న్యూస్): త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పోలీసు సిబ్బందికి సహాయంగా బిఎస్ఎఫ్ రెండు కంపెనీల ద్వారా దాదాపు 200 మంది కేంద్ర సాయుధ పోలీసు బలగాలు విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. మంగళవారం జిల్లా కేంద్రంలో 100 మంది జిల్లా పోలీస్ సిబ్బంది, 200 మంది కేంద్ర బలగాలతో కలసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ జెండా ఊఎ కవాతును ప్రారంభించారు. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ నుండి గాంధీ,అంబేద్కర్, గోపాల్ నగర్ చౌరస్తాల మీదుగా బీ.వై నగర్, సంజీవయ్య నగర్, వెంకంపెట్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు కొనసాగిన కవాతులో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రాబోయే ఎన్నికలకు సంబంధించి జిల్లాకు 200 మంది బృందంతో కూడిన కేంద్ర బలగాలు వచ్చాయని త్వరలో మరిన్ని బలగాల వసాయన్నారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని,అలాగే జిల్లాలో మొత్తం 560 పోలింగ్ స్టేషన్స్ ఉండగా, 118 క్రిటికల్ స్టేషన్స్ గుర్తించడం జరిగిందన్నారు.ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగిలే ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పాత నేరస్తులను ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బైండోవర్ చేస్తున్నామన్నారు..జిల్లా పరిధిలోని అవసరమైన ప్రదేశాల్లో 05 చెక్ పోస్టులతో పాటుగా డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అక్రమ నగదు తరలింపు వంటి నేరాలను అడ్డుకునేందుకు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నమని, సరైన పత్రాలు లేకుండా నగదు తదితర వస్తువులు తీసుకెళితే సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ ఫ్లాగ్ మార్చ్ లో బిఎస్ఎఫ్ కమాండెంట్, అడిషనల్ కమాండెంట్, సిరిసిల్ల డిఎస్పీ ఉదయ్ రెడ్డి,సి.ఐ ఉపేందర్, ఆర్.ఐ యాదగిరి, ఎస్సై లు పోలీస్ సిబ్బంది, బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిద్దెపెరుమాళ్ల స్వామి ఆలయంలో నరేందర్ రెడ్డి పూజలు



కరీంనగర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): నగరంలోని గిద్దె పెరుమాళ్ల స్వామి ఆలయంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్ని రంగాలలో విజయం చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చర్ల పద్మ, గడ్డం విలాస్ రెడ్డి, ఇన్నారెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పొరండ్ల రమేష్, ముక్క భాస్కర్, కుర్ర పోచయ్య, జీడి రమేష్, బొబ్బిలి విక్టర్, కీర్తి కుమార్, జిలకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపిసిలో ఘనంగా దసరా ఉత్సవాలు



జ్యోతినగర్, అక్టోబర్ 24 (మనం న్యూస్): ఎన్టీపిసి పర్మనెంట్ టౌన్‌షిప్‌లో యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ సిజియం కేదార్ రంజాన్ పాండూ జ్యోతిని వెలిగించి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం రామలీలాతో పాటు యక్షగాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దశకంఠుని భారీ ప్రతిమను బాణాసంచాతో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంలు, గుర్తింపు సంఘం నాయకులు, అధికారుల సంఘం నాయకులు, జ్యోతిక క్లబ్ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## సాయిబాబా పుణ్య తిథి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



మెట్ పల్లి, అక్టోబర్ 24, (మనం న్యూస్): స్థానిక సాయిరాం కాలనీలోని సాయిబాబా గుడిలో మంగళవారం సాయిబాబా 105 వ పుణ్యతిథి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, సరోజనమ్మ దంపతులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు



గోదావరిఖని, అక్టోబర్ 24, (మనం న్యూస్): స్థానిక 14వ డివిజన్‌కు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ బూర్ల శ్రీనివాస్, కార్పొరేషన్ వైస్ ప్రెసిడెట్ ఎండీ గౌస్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రామగుండం నియోజకవర్గ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గద్దె దించుతేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. మైనారిటీ కుటుంబాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్, బిజెపిలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి కెసిఆర్ మోసం చేశారని, రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎండి మొహిత్, కలీం, ఇమ్రాన్, సిరజ్, అజీమ్, నసిం బేగ్, మజీద్, మజర్, సమిద్, సజీద్, ఆసిఫ్, సాగర్, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్

వేములవాడ, అక్టోబర్ 24, (మనం న్యూస్): హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ తిరుమలదేవి శ్రీరాజరాజేశ్వర స్వామివారిని మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకొని సేవలో తరించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకులు శంకర్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, పోసాని రాజు తిరుమలదేవికి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## శ్రీ రాజరాజేశ్వరీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

- అట్టహాసంగా దుర్గాదేవి శోభాయాత్ర
- భక్తి శ్రద్ధల మధ్య నిమజ్జనం
- రూ.35,216లకు అమ్మవారి కలశం దక్కించుకున్న భక్తుడు




ఇల్లందకుంట, అక్టోబర్ 24, (మనం న్యూస్): సర్వ శక్తి ప్రదాయిని శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రోత్సవాలను తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధల మధ్య జరుపుకున్న భక్త జనం మంగళవారం అమ్మవారికి అట్టహాసంగా శోభాయాత్ర నిర్వహించి, ఆటపాటలు, కోలాటాల మధ్య నిమజ్జనానికి తరలించారు. శరన్నవరాత్రుల్లో చివరి రోజైన మంగళవారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తజనం ఇల్లందకుంట మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో వైభవంగా శోభాయాత్ర నిర్వహించి, భక్తి శ్రద్ధల మధ్య కొలుస్తూ నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా శ్రీరాములపల్లి గ్రామంలో మొదట అమ్మవారికి భక్తులు సమర్పించిన పట్టు చీరలను లక్కి డ్రా ద్వారా తీసి భక్తులకు అందజేశారు. నవరాత్రులలో 27 పట్టు చీరలను భక్తులు సమర్పించగా డ్రా ద్వారా 27 మందికి పట్టుచీరలను పంపిణీ చేశారు. శ్రీరాములపల్లి గ్రామంలో కొలువుదీరిన దుర్గామాత కలశం వేలంపాట నిర్వహించగా అదే గ్రామానికి చెందిన అంతడుపుల రాములు 35వేల216 రూపాయలకు దక్కించుకున్నాడు. మండలంలోని శ్రీరాములపల్లి, లక్ష్మాజిపల్లి, సిరిసేడు, రాచపల్లి, బూజునూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలకు భక్తి శ్రద్ధల మధ్య వీధివీధినా శోభాయాత్ర నిర్వహించి, నిమజ్జన కార్యక్రమానికి తరలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు అమ్మవారిని మంగళహారతులతో ఎదుర్కొని, ఆటపాటలు, కోలాటాలు, దాండియా నృత్యాలతో నిమజ్జనానికి తరలించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని చెరువుల్లో అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేశారు.

## అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్



వెల్గటూర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని డిసిసి అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని రాజారాంపల్లి, ఉండేడ గ్రామాల నుండి వంద మందికి పైగా యువకులు, గ్రామస్థులు మంగళవారం డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆరు గ్యారంటీ ల హామీలని అమలుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, చేగ్యం ఎంపిటిసి తిరుపతి, పున్నం, అసెంబ్లీ అధికార ప్రతినిధి విజయ్,సర్పంచ్ లచ్చయ్య, రమేష్, లక్ష్మణ్, గెల్లు శ్రీనివాస్, వెంకట స్వామి,పాలోజు శ్రీనివాస్, మహేష్, సాయి, సంజీవ్, అశోక్, సుశీల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా దుర్గామాత శోభాయాత్ర

- భక్తి శ్రద్ధల మధ్య నిమజ్జనం



శంకరపట్నం, అక్టోబర్ 24, (మనం న్యూస్): సర్వసిద్ధి ప్రదాయిని శ్రీ దుర్గామాత శోభాయాత్రను మంగళవారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కన్నుల పండువగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలకు తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు నిర్వహించిన భక్తులు మంగళవారం భక్తి శ్రద్ధల మధ్య నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అమ్మవారి శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన శోభాయాత్రలో భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆట పాటలు, దాండియా నృత్యాల మధ్య అమ్మవారిని నిమజ్జనానికి తరలించారు.

## అర్ధనారీశ్వరీ అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు



కరీంనగర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు అర్ధనారీశ్వరీ అలంకరణలో నంది, సింహ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపిలకు ప్రజలు గుణపాఠం చెప్పాలి

- బిఆర్ఎస్ నాయకులు మాదాసు రామ్మూర్తి




గోదావరిఖని, అక్టోబర్ 24, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలోని ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి, కాంగ్రెస్, బిజెపిలకు గుణపాఠం చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు మాదాసు రామమూర్తి, తోడేటి శంకర్ గౌడ్ కోరారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఎన్నో పరిశ్రమలు మూతపడ్డాయని, అందులో పని చేసే కార్మికులు రోడ్డున పడ్డారని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోకి అనేక పరిశ్రమలు వచ్చాయని తెలిపారు. అలాగే రామగుండానికి ఐటి పార్క్ రాబోతుందని, స్థానికంగా ఉన్న ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నామని తెలిపారు. 11 సార్లు పాలించి, ప్రజలను ఆగం చేసిన కాంగ్రెస్ పార్టీ ఒక అవకాశం ఇవ్వాలని అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పిటి స్వామి, మురళీధర్ రావు, చల్లగురుగుల మొగిలి, పార్లపల్లి రవి, మెతుకు దేవరాజ్, జక్కుల తిరుపతి, సింహాచలం రత్నాకర్, రాజు, సతీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో నగదు స్వాధీనం



మెట్ పల్లి, అక్టోబర్ 24, (మనం న్యూస్): ఎన్నికల కోడ్‌లో భాగంగా మంగళవారం గండి హనుమాన్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా లక్షా 28 వేల నగదు పట్టుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. రూపాయలకు ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఆయన తెలిపారు.

## కాంట్రాక్టు కార్మికులకు అందని కొత్త వేతనాలు



జ్యోతి నగర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): రామగుండం ఎన్టిపిసిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఇటీవల కుదిరిన ఒప్పందం ప్రకారం కొత్త వేతనాలు అందడం లేదు. యజమాన్యం, కాంట్రాక్టర్లతో చేసుకున్న అలవెన్స్‌ల ఒప్పందం గత ఏడాది ఆగస్టుతో ముగిసింది. ఒప్పంద ముగిసిందని, కొత్త అలవెన్సులు ఇవ్వాలని పలు దఫాలుగా కాంట్రాక్ట్ కార్మికులు, నాయకులు నిరసన తెలిపారు. స్పందించిన యాజమాన్యం, కాంటాక్టర్లు సెప్టెంబర్‌లో అలవెన్స్ పెంచుతూ ఒప్పందం చేసుకున్నారు. ఈ అలవెన్స్‌లను అక్టోబర్ నెల నుంచి వేతనాలతో కలిపిస్తామని యాజమాన్యం పేర్కొంది. కానీ అక్టోబరు వేతనంలో పెరిగిన అలవెన్స్ 1,020 రూపాయలు మాత్రం జమ కాలేదు. గత ఏడాది ఆగస్టు నుంచి రావలసిన ఏరియర్స్ బకాయిలు కూడా యాజమాన్యం ఇప్పటి వరకు ఇవ్వ లేదు. ఎన్టిపిసిలో దాదాపు 3వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. అదనంగా పెంచిన అలవెన్సులు దసరా పండుగ పూట కూడా రాకపోవడంతో కార్మికులు, కుటుంబ సభ్యులు నిరాశతో ఉన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న రాజ్ ఠాకూర్



గోదావరిఖని, అక్టోబర్ 24, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మంగళవారం స్థానిక కళ్యాణ్ నగర్ లోని రాజస్థాన్ భవన్‌లో ప్రతిష్ఠించిన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీర్వాదంతో రామగుండం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. 25 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజ సమస్యలపై పోరాటం చేస్తున్నానని, చేతి గుర్తుకు ఓటు వేసి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు.

## కాకతీయ కెనాల్‌లో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



తిమ్మాపూర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): కరీంనగర్ శివారులోని ఎల్ఎండి వద్ద కాకతీయ కాలువలో పడి సోమవారం గల్లంతైన నగరంలోని లక్ష్మీనగర్ కు చెందిన ఎలిగేటి శివకుమార్ (20) మృతదేహం మంగళవారం లభ్యమైంది. యువకుని తండ్రి ఎలిగేటి మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎల్ఎండి పోలీసులు నీటి పారుదల అధికారులతో సంప్రదించి కెనాల్ నీటిని నిలిపివేసి గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం మృతదేహాన్ని బయటికి తీయించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కరీంనగర్ లోని లక్ష్మీ నగర్‌కు చెందిన శివకుమార్ కిమ్స్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నాడు. ఇటీవల దుర్గా భవాని మాలధారణ వేసుకున్న మృతుడు సోమవారం మాలవిరమణ చేసుకున్నాడు. అనంతరం స్నేహితులతో కలిసి ఎల్ఎండి నుండి నీరు విడుదల చేసే ప్రాంతంలోని కెనాల్ మెట్ల వద్ద దీక్ష విరమణ పూల దండలు నీటిలో వేస్తుండగా ప్రమాద వశాత్తూ కాలు జారి నీటిలో పడి ప్రవాహంలో కొట్టుకు పోయినట్లు ఎస్సై ప్రమోద్ రెడ్డి తెలిపారు.

# తొర్రూర్‌లో అంబరాన్నంటిన రావణాసుర వధ వేడుకలు

- శక్తి స్థల్ కు భారీగా తరలివచ్చిన జనం
- మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తొర్రూరు, అక్టోబర్ 24, (మనం న్యూస్): తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు శక్తి స్థలం వద్ద ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రావణాసుర వద వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. తారాజువ్వల వెలుగులు, జబర్దస్త్ కళాకారులప్రదర్శనలు, పాండవ నృత్య అకాడమీ ఆధ్వర్యంలో క్లాసికల్ డాన్స్, శ్రావణ్ ఈవెంట్ బృందం ఆధ్వర్యంలో డ్యాన్సులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీ శాఖరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నాడు సమాజ పరిరక్షణ కోసం శ్రీరాముడు రావణాసురుడిని వధించి లోక కళ్యాణం కోసం పాటు పాడడం జరిగిందన్నారు. నేటి ఆధునిక సమాజంలో ప్రజలు చెడు మార్గాల వైపు వెళ్లకుండా, చెడ్డవాళ్లను ఆదరించకుండా మంచి మార్గంలో ప్రయాణించాలని కోరారు. తొర్రూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందు నిలపడం కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. గతంలో తొర్రూరు.. ప్రస్తుతం తోరూర్ పట్టణానికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. ఎలక్షన్ కోడ్ మూలంగా పనుల నిర్వహణలో కొంత ఆలస్యం జరిగినప్పటికీ ఇంకా పూర్తి కావాల్సిన అభివృద్ధి పనులు అనేకం ఉన్నాయన్నారు. రాష్ట్రంలోనే తొరూరును మోడల్ మున్సిపల్ గా మార్చడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా మరోసారి తనకు ఆశీర్వాదం అందించాలని పిలుపునిచ్చారు. 20 ఏళ్లుగా నిరంతరాయంగా డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో రావణాసుర వధ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడా రు.వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ పండుగ సమయాల్లో మనుషుల మధ్య మరింత అనుబంధాన్ని పెంచే విధంగా సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించే విధంగా వేడుకలను కొనసాగించడం హర్షనియమన్నారు. జబర్దస్త్ కళాకారుడు రాజమౌళి, ప్రముఖ యాంకర్ రాములమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఉత్సవ కల్చరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు ధరావత్ రాజేష్ నాయక్, కుర్ర శ్రీనివాస్, బిజ్జాల అనిల్, పొద్దుటూరు గౌరీ శంకర్,ధరావత్ జై సింగ్, సంకటాల సోమేశ్వర్, జాటోత్ సురేష్, నడిగడ్డ శ్రీనివాస్, సురేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ గార్ల మండల అధ్యక్షుడుగా గోసు నాగేష్



గార్ల, అక్టోబర్ 24, (మనం న్యూస్): గార్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గోపాలపురం గ్రామానికి చెందిన గోసు నాగేష్ ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి ఉపాధ్యక్షులు పోరిక సాయి శంకర్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుల ఉత్తర్వుల మేరకు గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణా గౌడ్ మాజీ ఎంపీపీ ఎంపీటీసీ వెంకట్ లాల్ జాతీయ శ్రీ శక్తి శంషాద్ బేగం గార్ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని గోసు నాగేష్ కు అందించారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని విజయ పదములో నడిపించుటకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీలని ఏర్పాటు చేసి పార్టీ విజయంలో భాగస్వాములు అవుతానని అన్నారు. తన మీద నమ్మకం ఉంచి తన నియామకానికి సిఫార్సు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రావురి వెంకటరామయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సభ్యులు ఎడ్ల శ్రీరామ్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ వెంకట్ లాల్, శంశద్ బేగంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీకొండ రాము, రమణ, నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి శోభాయాత్ర

- భక్తులను ఆకట్టుకున్న కేరళ వాయిద్యాలు



గార్ల, అక్టోబర్ 24, (మనం న్యూస్): గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గా దేవి శోభయాత్ర అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.మర్రిగూడెం దుర్గామాత భక్త కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చివరి రోజు దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు అమ్మవారి శోభయాత్ర ప్రారంభమై రాత్రి 8 గంటలకు గార్ల పాకాల ఏటిలో నిమజ్జనం చేశారు. ఈ శోభ యాత్రలో కేరళ నుండి వాయిద్యకారులు పెనుగంచిప్రోలు నుండి డప్పు కళాకారులు పినిరెడ్డి గూడెం నుండి బ్యాండ్ కళాకారులు మర్రిగూడెం కళా నృత్యలు పాల్గొనగా అందులో కేరళ నుంచి వచ్చిన వాయిద్య కారులు ప్రదర్శన భక్తులను ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ శోభ యాత్ర కార్యక్రమంలో వందల మంది భక్తులు 234 మంది అమ్మవారి మాలా ధరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో 10 సీట్లు కాంగ్రెస్‌వే

- కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ అసమ్మతి నేతలు: పొంగులేటి

ఖమ్మం, అక్టోబర్ 24, (మనం న్యూస్): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అసమ్మతి వర్గీయుల ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ భాయ్ బొర్రా రాజశేఖర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు టీఆర్ఎస్ పార్టీ అసమ్మతి వర్గీయులు సిద్ధమయ్యారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో వైరా నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోటీలో ఉంటారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడుతాం. ప్రాజెక్టుల నిర్మాణంలో లక్ష కోట్ల అవినీతి జరిగింది. రాష్టాన్ని అప్పులు పాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది. వచ్చే ఎన్నికలలో వారికి తగిన బుద్ధి చెబుతామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

## సాయుధ దళ కార్యాలయంలో ఘనంగా దసరా వేడుకలు



మహబూబాబాద్, అక్టోబర్ 24, (మనం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా సాయుధ ధళా కార్యాలయంలో విజయదశమి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు .దసరా ఉత్సవాల్లో భాగంగా శక్తికి రూపమైనటువంటి ఆయుధములకు ఆయుధ కర్మాగారంలో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కుటుంబ సామెతంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసులుకు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపినారు. విజయదశమి ఉత్సవం విజయాలకు ప్రతీకగా అభివర్ణించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం మరింత పెరిగేలా పని చేయాలన్నారు. పండగను అందరు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ముఖ్యంగా నవ రాత్రులు పూజలందుకున్న దుర్గ మాత విగ్రహాల నిమజ్జనంను కూడా ప్రశాంత వాతావరణలో నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ సత్యనారాయణ, తొర్రర్ డీఎస్పీ వెంకటేశ్వరా బాబు, డీఎస్పీ మోహన్, ఏఆర్ డీఎస్పీ విజయ్ ప్రతాప్, సీఐలు ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవిఎంల తరలింపునకు ఏర్పాట్లు

- పరిశీలించిన కలెక్టర్ విపి గౌతమ్, సిపి విష్ణు ఎస్ వారియర్



ఖమ్మం, అక్టోబర్ 24, (మనం బ్యూరో): రానున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్యా జిల్లాలోని ఐదు నియోజక వర్గాలకు కేటాయించిన ఈవియంల తరలింపుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలోని ఈవియం గోడౌన్ నుండి ఐదు నియోజక వర్గాల కొరకు ఏర్పాటు చేసిన పంపిణి కేంద్రాలకు ఈవియం, సియు, వివిపాట్ల తరలింపు కొరకు పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 20న శుక్రవారంనాడు నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల సమక్షంలో ఆన్ లైన్ ద్వారా మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసుకోగా, మంగళవారం ఉదయం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవియం గోడౌన్ తెరిచి ర్యాండమైజేషన్ ప్రకారం ఓటింగ్ యంత్రాలను సిద్ధం చేసుకొని, నియోజకవర్గాల వారిగా ఖమ్మం నియోజక వర్గంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్, పాలేరు నియోజకవర్గంలోని కిట్స్ కళాశాల, మధిర నియోజకవర్గంలోని మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వైరా నియోజకవర్గంలోని వైరా సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, సత్తుపల్లి నియోజక వర్గంలోని స్థానిక జ్యోతి నిలయం హైస్కూల్‌లలో ఏర్పాటు చేసుకున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు తరలించి భద్రపరచడం జరుగుతుందని, ఆ తరువాత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అబ్జర్వర్ పర్యవేక్షణలో రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు డిసిపి ప్రసాద్ రావు, జెడ్పి సిఇఓ వివి. అప్పారావు, డిటివో సత్యనారాయణ, జిల్లా రవాణా అధికారి టి. కిషన్ రావు, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం పట్టణ ఏసీపీ హరికృష్ణ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి తిరుమలరావు, బీజేపీ పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్‌పే. విద్యాసాగర్, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బాలగంగాధర తిలక్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. కృష్ణ, టిడిపి పార్టీ ప్రతినిధి కె. కరుణాకర్, బిఎస్‌పి పార్టీ ప్రతినిధి ఉపేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా సీటు విజయబాయిదే....!

- పొత్తుల్లో పోతుందనడంలో నిజం లేదు
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని విజయ బాయిని అఖండ గెలిపించాలి
- సిరిపురంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి



వైరారూరల్, అక్టోబర్ 24, (మనం న్యూస్): పొత్తుల్లో వైరా సీటు పోతుందనడంలో నిజం లేదు...కొంతమంది కావాలనే అసత్యపు ప్రచారం చేస్తున్నారు. ఆ మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ తరుపున వైరా బరిలో ఉండే విజయ బాయికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. వైరా నియోజక వర్గంలోని సిరిపురం గ్రామంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ను కాదని ప్రజలు రెండు సార్లు కేసీఆర్ కి అధికారం ఇస్తే ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేశాడు. ఐదు లక్షల కోట్లు అప్పు చేసి అందులో లక్ష కోట్లు అప్పనంగా నొక్కేసాడు. ప్రజల బాగుకొరుకుంటున్నానని మభ్యపు మాటలు చెప్పి మోసం చేశాడు. మళ్ళీ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ఆ మాటలు నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరు. కర్ణాటకలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగింది. తెలంగాణలో సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా హస్తం పార్టీ అధికారంలోకి రాగానే నెరవేర్చి చూపుతామని హామీ ఇస్తున్నా. రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల వారికి న్యాయం జరగాలి అంటే ఇందిరమ్మ రాజ్యం రావాలి. ఇందుకు మీ అందరూ ఓటు వేసి దీవించాలి.రాహుల్ గాంధీ బస్ యాత్రలో ఎప్పుడెప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలా అనే తపన ప్రజల్లో గమనించాం. వైరా రిజర్వాయర్ సమస్యకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక శాశ్వత పరిష్కారం చూపిస్తాం. డిసెంబర్ 9న ప్రజల అశీస్సులు దీవెనలతో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నారంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో భానోతు విజయ బాయి, బొర్రా రాజశేఖర్, మచ్చా వెంకటేశ్వరరావు, మట్టూరి నాగేశ్వర రావు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

- కండువా కప్పి ఆహ్వానించిన వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ అక్టోబర్ 24, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు జరుగుతున్నాయి. మంగళవారం వికారాబాద్ జిల్లా, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో వికారాబాద్ మండల పరిధిలోని కొటాలగూడ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు యాదగిరి, వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతగిరిపల్లికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి యువనాయకులు ప్రేమ్ చంద్, పవన్, అభిలాష్, విష్ణు, వంశీ క్రిష్ణ, బాల్ రాజ్, యాదయ్య వారి అనుచరులు 30 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సోమవారం ఎమ్మెల్యే సమక్షంలో వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు ధన్నారం కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య, శ్రీకాంత్, యాదయ్య, లాలయ్య, గోపాల్, అంజయ్య వారి అనుచరులు 15 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు,

- నిందితుడు పై కేసు నమోదు
- వివరాలు వెల్లడించిన ధారూర్ సిఐ రామకృష్ణ



కోటపల్లి, అక్టోబర్ 24, (మనం న్యూస్) : 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసిన సంఘటన ధారూర్ సిఐ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. దారుర్ సీఐ రామకృష్ణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జి ఎస్సై ప్రశాంత్ వర్ధన్ వారి బృందం తో పాటు కోటిపల్లి ఎస్సై స్రవంతి తన సిబ్బంది తో కలిసి మోత్కుపల్లి గ్రామంలో అక్రమంగా గంజాయిని అమ్ముతున్న పాండురంగారెడ్డి అను వ్యక్తిని పట్టుకొనగా ధారూర్ సీఐ కె.రామకృష్ణ అట్టి వ్యక్తిని అరెస్టు చేసి అతని నుండి సుమారు 10 కిలోల గంజాయి, ఎనిమిది వందల గ్రాముల గంజాయి విత్తనాలను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేయడం జరిగినదని తెలిపారు. అదేవిధంగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, సేవించడం తదితర చర్యలకు పాల్పడుతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధారూర్ ఎస్సై సంతోష్ కుమార్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## గిట్ల ఉంటే మేము ఎట్లా నడవాలి

- పట్టించుకోని పాలకులు
- వృద్ధులు వికలాంగులకు ఇబ్బందులు



తాండూర్ అక్టోబర్ 24, (మనం న్యూస్): గ్రామంలోని రోడ్డు గిట్ల ఉంటే ఎట్లా నడవాలి అంటూ ఓ వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. గ్రామంలోని సర్పంచ్కు ఇతర అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని తాండూర్ మండలం చెన్గేష్ పూర్ గ్రామానికి చెందిన వృద్ధుడు అక్కడ సిమెంట్ బెడ్డు పగిలి పోయి తేలిన ఇనుప కడ్డీలను చూపించాడు. నాలుగవ వార్డులో నుంచి ప్రధాన రోడ్డుకు రావడం కోసం మురుగు నీటి కాలువ పై నిర్మించిన సిమెంట్ బెడ్డు నాసిరకంగా వేయడంతోనే ఇలా ఇనుప కడ్డీలు తేలియని దీంతో వృద్ధులు, వికలాంగులు నడవడం ఇబ్బందిగా మారిందని చెప్పారు. ఇదేవిషయంపై గ్రామ సర్పంచ్ కు తెలియ జేస్తే డబ్బులు ప్రభుత్వం ద్వారా రావడం లేదని అభివృద్ధి పనులు చేయలేక పోతున్నామని చెబుతున్నారు.

## ఘనంగా దసరా ఉత్సవాలు

- అనంత పద్మనాభ స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ అక్టోబర్ 24, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా లో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దసరా నవరాత్రి ఉత్స వాలలో భాగంగా సోమవారం వికా రాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కుటుంబ సమేతంగా వికా రాబాద్ పట్టణంలోని ఆలంపల్లి శ్రీ అనంత పద్మనాభ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకు ల నుంచి ఆశీర్వాదం తీసుకొని, శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి అశ్వ వాహనసేవ ఊరేగింపులో పాల్గొని, పల్లకిని మోసారు. అనంతరం ఆలంపల్లి మైదానంలో ఏర్పాటు చేసిన రావణ దహనం,జమ్మి పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సబిత ఆనంద్ కుమారుడు వైభవ్ ఆనంద్, కూతురు వినూత్నానంద్, రాష్ట్ర బిసి కమిషన్ సభ్యుడు ఎన్. శుభప్రద్ పటేల్, జడ్పీ వైస్ చైర్మన్ విజయకుమార్, స్థానిక కౌన్సిలర్ మేకపావని, ఏఎంసి వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి, విడిడిఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాస్, కౌన్సిలర్లు రామస్వామి, సుధామ్స్ కిరణ్ పటేల్, నాయకులు సురేష్, శంకర్, బి కృష్ణయ్య, బుచ్చి బాబు గౌడ్, రమేష్ గౌడ్, బోండాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బన్సులాల్, ఆలయ ప్రధాన అర్చకులు పద్మనాభం, ఎండోమెంట్ అధికారులు నరేందర్, శాంత కుమార్, నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 5.4 కిలోల బంగారం పట్టివేత

జనగామ, అక్టోబర్ 24, (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న నగదు, బంగారు, వెండి ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. తాజాగా జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కొమ్మల టోల్‌ప్లాజా వద్ద నిన్న తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఓ కారులో తరలిస్తున్న 5.4 కిలోల బంగారాన్ని పోలీసులు సీజ్ చేశారు. పట్టుబడ్డ బంగారం విలువ రూ. 3.09 కోట్లు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. సరైన పత్రాలు చూపించనందునే బంగారాన్ని సీజ్ చేశామని పోలీసులు తెలిపారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజలు



ఖమ్మం, అక్టోబర్ 24, (మనం బ్యూరో): ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పోలీసు కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆకాంక్షించారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కమిషనర్ ఆయన సతీమణి హృదయ మేనాన్ కుటుంబ సమేతంగా ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని, విజయం చేకూర్చే విజయదశమి పర్వదినాని పురస్కారించుకొని జిల్లాలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, పోలీసుల గౌరవం, కీర్తిప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమార స్వామి, ఏసిపిలు గణేష్ , హరికృష్ణ, భస్వారెడ్డి, ప్రసన్న కుమార్, నర్సయ్య, ఖలు కామరాజు, శ్రీశైలం,సురేష్, సాంబశివరావు, సిఐలు స్వామి, సత్యనారాయణ, శ్రీధర్, చిట్టిబాబు, సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏన్కూరులో వాహనాల తనిఖీ నగదు సీజ్



ఏన్కూరు, అక్టోబర్ 24, (మనం న్యూస్): రాష్ట్రంలో సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఏన్కూరులో పోలీసులు వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎస్ఐ బాదావత్ రవి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. కార్లు, ట్రాలీలు, కంటైనర్, లారీ, ద్విచక్ర వాహనాలతో పాటు ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కాగా మంగళవారం తల్లాడ నుండి జూలూరుపాడు వైపు వెళ్తున్న ఓ ట్రాలీ ఆటోను తనిఖీ చేయగా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా రూ. 75,040 రూపాయల నగదు పట్టుబడింది. వెంటనే ఆ నగదును ఎస్ఐ సీజ్ చేసి, రిటర్నింగ్ అధికారికి అప్పగించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా, నిబంధనలకు మించి నగదు తరలిస్తే సీజ్ చేస్తామని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ డీఏవో కిరణ్ గాంధీ, పోలీస్ సిబ్బంది నరేష్, రవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

- క్రీడాకారులకు ఎల్లప్పుడూ నా సహకారం
- టోర్నమెంట్ విజేతకు కప్ అందజేసిన రేగా కాంతారావు



బూర్గంపహాడ్, అక్టోబరు 24, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ విజేత నిలిచిన వారికి బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి బహుమతులు అందచేశారు. మొదటి బహుమతి 10వేలు రెండో బహుమతి 5 వేలు నగదు తో పాటు బహుమతులు అందచేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర సర్కార్ పెద్దపీట వేస్తున్నదని అన్నారు. గెలుపు ఓటములను స్వీకరించారు అన్నారు. గెలిచినప్పుడు పొంగిపోకుండా ఓడినప్పుడు కింగిపోకుండా యువత ప్రతిదానిని స్వీకరించి తమ తమ రంగాలలో ఉన్నత శిఖరాలు అదురోహించాలని క్రీడలలో పాల్గొనడం వల్ల శరీరం దృఢంగా ఉంటుందని, శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంత గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఒకే కోవలో బిజెపి , బిఆర్ఎస్ : తెలంగాణ జన సమితి

ఖమ్మం, అక్టోబర్ 24, (మనం న్యూస్): తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం పిలుపు మేరకు జిల్లా కన్వీనర్ వి.బాబు అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు పాల్గొని మాట్లాడారు. బిజెపి, బిఆర్ఎస్ ఈ రెండు పార్టీలు ఒకే తోవకు చెందినవని జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి తగిన బుద్ధి ప్రజలే చెప్తారని అన్నారు. తెలంగాణ సమాజం భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని ఉద్యమకారులతో ప్రజా సంఘాలతో కలిసొచ్చే శక్తులను కలుపుకొని తెలంగాణ జన సమితి (టీజేఎస్) అభ్యర్థుల గెలుపును ఆకాంక్షిస్తూ ఉద్యమిస్తుందని అన్నారు. ఓటును ఆయుధంగా ఉపయోగించుకుని ప్రజలు బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను తరిమికొట్టాలని సూచించారు. తెలంగాణ జన సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి సమాజాన్ని మేలుకొలుపుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్కే సర్దార్, జంగాపల్లి రవి, లోడంగి సత్యనారాయణ, బి.ప్రసాద్, కే.డేవిడ్, ఎన్. బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తా

- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- కొత్తగూడెం నియోజకవర్గ ప్రజానీకం నాకు దైవంతో సమానం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వనమా భావోద్వేగం





భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 24, (మనంప్రతినిధి): కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు తనకు దైవంతో సమానమని తనను ఇంతటి వాడిని చేసిన వారి రుణం తీర్చుకోలేనిదని, ఊపిరి ఉన్నంత వరకూ వారికి సేవ చేస్తానని మాజీ మంత్రి కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారంలక్ష్మిదేవిపల్లి మండలం చాతకొండ, హమాలి కాలనీ, డ్రైవర్స్ కాలనీ, చాతకొండ అంబేద్కర్ కాలనీ, సాటివారిగూడెం ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని మాట్లాడారు. ఇంటింటికీ తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కేటీఆర్ ప్రోత్సాహంతో గత ఐదు ఏళ్లలో 3 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. రోడ్లు డ్రైనేజి, వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్, అంతర్గత రోడ్లు, స్మశాన వాటికల అభివృద్ధి, పార్కుల నిర్మాణం జరిగిందని చెప్పారు. కరోనా సమయంలో 60 వేల కుటుంబలకు బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి కష్ట కాలంలో పేద ప్రజలు పస్తులు లేకుండా కాపాడు కున్నామని పేర్కొన్నారు. తనను మరోసారి ఆదరిస్తే నియోజవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత ఎమ్మెల్యే వనమా తమ గ్రామానికి వస్తున్నారని తెలుసుకున్న స్థానిక ప్రజలు ఇంటి నుంచి బయటకు వచ్చి స్వాగతం పలికారు. మహిళలు కుంకుమ బొట్టు పెట్టి హారతులు ఇచ్చారు. తమ అభిమాన నాయకుడితో నృత్యాలు చేసారు. వనమా సైతం వారితో అడుగులో అడుగు కలిపి వారిని ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, బత్తుల వీరయ్య స్థానిక ప్రజాప్రతినిధి సుందర్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వనమా సమక్షంలో వివిధ పార్టీల 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరిక. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరతున్నట్లు ఎమ్మెల్యే వనమా తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు వరుస లక్ష్మయ్య, కారం నరసింహారావు, వాసా శంకర్, వజ్జ రాణి, పున్నం రాధా, వజ్రా రామకృష్ణ, దాచి అశోక్ మరియు సాటివారిగూడెంకి చెందిన 50 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఎంఎల్ఏ వనమా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మండల కమిటీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, డైరెక్టర్ శేషాద్రి వినోద్, బిఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, బర్ల రత్నాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, రైతు సమన్వయ కమిటీ సభ్యులకు కృష్ణార్జునరావు, తుప్పురి ప్రసాద్ స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాటితోనే .. కాంగ్రెస్ జోరు

- బిఆర్ఎస్ ని నమ్మి మోసపోకండి



దమ్మపేట, అక్టోబర్ 24, (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలో ఐదు మండలాలలో తాటికి అనుచర వర్గం కార్యకర్తలు జోరు చూస్తుంటే దాదాపు టికెట్ ఖరారు అయినట్టు కనిపిస్తోంది. ఇప్పటికే పలు గ్రామాలలో తాటి అనుచర వర్గాలు చాపకింద నీరులా పని చేస్తున్నాయని సర్వేలు చెప్తున్నాయి. గతంలో తాటి చేసిన అభివృద్ధి ప్రతి మండలంలో తాటి ద్వారా లబ్ధి పొందిన వారు ఆయన వైపే ప్రజలు మగ్గు చూపుతున్నారని ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు. తాటి కె టికెట్ వస్తేనే భారీ మెజారిటీతో అసెంబ్లీకి పంపిస్తామని చెబుతున్నారు. గతంలో తాటి టిఆర్ఎస్ పార్టీలో చేరి మోసపోయారని పేర్కొన్నారు. అందుకే రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన దెగ్గర నుండి ప్రతి ఒక్క కార్యకర్తను ప్రతి గ్రామంలో గడపగడపకు ప్రచారం చేసి తనదైన ముద్రను వేసుకున్న తాటి టిక్కెట్ కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని అధిష్టానమే టికెట్ ఇస్తుందని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. నాలుగేళ్ల క్రితం టీఆర్ఎస్‌లో చేరి మోసపోయామన్నారు.. ఏజెన్సీ ప్రాంత రైతులను కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. పోడు భూములకు పట్టాలు ఇస్తా అని ఎనిమిదేళ్లు నుండి మోసం చేస్తున్నారని మండిపడ్డారు.. ఇక, వరంగల్ వేదికగా రాహుల్ గాంధీ ఇచ్చిన డిక్లరేషన్ నచ్చింది.. పోడు భూములకు పట్టాలు ఇస్తా అని రాహుల్ గాంధీ మాటలు నమ్ముతున్నామని తాటి అనుచరులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన పేదలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి చెమటలు పట్టిస్తున్నాయని, ప్రజలు పెరిగిన ధరలతో సతమతమవుతున్న నేపథ్యంలో కొత్త మార్పును ప్రజలు కోరుకుంటున్నారని తాటి అన్నారు. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో గెలుపొందిన కూటమి ప్రత్యర్థి మెచ్చా నాగేశ్వరరావుకు తాటి వెంకటేశ్వర్లుకి ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ ఉంటుందని నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుతున్నారు. గత ఎన్నికల్లో గెలుపొందిన మెచ్చా నాగేశ్వరరావు పేట ప్రజల్లో మమేకంగా లేరంటూ టిడిపి ని వదిలి బిఆర్ఎస్‌లో చేరిన కూడా తన కు బిఆర్ఎస్ వర్గం లేక తనదైన గుర్తింపును అనుచర వర్గంలో లేక సతమతమైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కూటమిగా గెలిపించిన వర్గాన్ని పక్కన పెట్టారని చెప్పి నాయకులు కార్యకర్తలలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అభివృద్ధి కోసం పార్టీ మారానని చెప్పి తాను చేసిందేమీ లేదని ప్రజలంటున్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతో తాటిపై సానుభూతి పెరిగి కాంగ్రెస్ మెజారిటీతో గెలుపొందుతుందని పేర్కొంటున్నారు. ఇటీవల తుమ్మల నాగేశ్వరరావు కూడా కాంగ్రెస్ వైపే మగ్గుచూపడంతో నియోజకవర్గ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ బలమైందని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఆనాటి నుండి బిఆర్ఎస్‌ను విడి కాంగ్రెస్‌లోకి రావడంతో సగం అశ్వరావుపేట నియోజకవర్గం బిఆర్ఎస్ వర్గం ఖాళీ అయిందని ప్రజలు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా అశ్వరావుపేట సీటు మెచ్చాకు తాటికి మధ్య ఢీ అంటే ఢీ లాగా పోటాపోటీగా ఉంటుందని పేర్కొంటున్నారు. కాంగ్రెస్ అధిష్టానం తాటికి టికెట్ ఇస్తుందో లేదో వేచి చూడాల్సిందే.

# నా మంచితనమే నన్ను గెలిపిస్తుంది

- ఎన్నికల ప్రచారం మొదలు పెట్టిన మెచ్చా
- ప్రజల నుండి ఆదరణ



దమ్మపేట, అక్టోబర్ 24, (మనం న్యూస్): అశ్వారావుపేట బిఆర్ఎస్ అభ్యర్థి, ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు. మంగళవారం మెచ్చా నాగేశ్వరరావు మనవడు, మనవరాలి పుట్టిన రోజు సందర్భంగా మొదటిగా ఆయన స్వగ్రామమైన తాటిసుబ్బన్నగూడెంలో కుటుంబసమేతంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులను దీవించారు. అనంతరం మొద్దులగూడెం ఏకులపోతమ్మ తల్లి ఆలయం వద్ద, వడ్లగూడెం మల్లేశ్వరరావు స్వామి గట్టు వద్ద, మందలపల్లి శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద, గణేష్ పాడు విజయదుర్గా అమ్మవారి ఆలయం వద్ద,దమ్మపేట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దమ్మపేట మల్కారం రోడ్డులో పలువురి ఇంటికి వెళ్ళి బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను, అశ్వారావుపేటలో తాను చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అలాగే మీడియా మిత్రులతో మాట్లాడుతూ పథకాలు, చేసిన అభివృద్ధినే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రాబోతుందని అన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు నమ్మరని, కర్ణాటకలో స్పష్టంగా కనిపిస్తుందని, ఎన్నడూలేని విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అడిగిన వెంటనే చేసి పెడుతున్నారాని అన్నారు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి తనను దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైరా మండలంలో పర్యటించిన బాణోత్ మదన్ లాల్

- తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ



వైరా రూరల్, అక్టోబర్ 24, (మనం న్యూస్): వైరా మండలం ఖానాపురం గ్రామంలో సోమవారం రాత్రి జడ్పీ కో ఆప్షన్స్ సభ్యులు షేక్ లాల్ మహ్మద్‌తో కలిసి వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల పెద్ద ఎత్తున మదన్ లాల్‌కు స్వాగతం పలికారు. గ్రామంలో రెండు చోట్ల జరుగుతున్న బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. మదన్ లాల్ కోలాటం ఆడినారు. ఈ సందర్భంగా ఆలయంలో మదన్ లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వైరా వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు, మాదినేని ప్రసాద్,మొరంపుడి ప్రసాద్,దోంతేబోయన వెంకటేశ్వర్లు,కీలారి శ్రీనివాస్ రావు, మేదరమెట్ల రాము, గుజ్జర్వపుడి దేవ రాజు, ఏడుకొండలు, నాగేశ్వరరావు, వజినేపల్లి చక్రవర్తి, ముల దుర్గా, సిగరపు నరేష్, మణీదీప్, ఏలురి నరసింహారావు, మౌలాలీ, గొరెంట్ల చందు, నారపోగు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

### రెబ్బవరం గ్రామంలో..

వైరా మండలం రెబ్బవరం గ్రామంలో జరుగుతున్న బతుకమ్మ సంబరాల్లో సోమవారం వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు. మదన్ లాల్ కు పెద్ద ఎత్తున బీఆర్ యస్ శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మదన్ లాల్ గ్రామంలో 3 చోట్ల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ విజేతలకు బహుమతులు మదన్ లాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ సాదం రామారావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు, వైరా వర్తక సంఘం అధ్యక్షులు ,కౌన్సిలర్ వనమా విశ్వేశరావు, మాదినేని ప్రసాద్,మొరంపుడి ప్రసాద్, దోంతేబోయన వెంకటేశ్వర్లు, కీలారి శ్రీనివాస్ రావు,మేదరమెట్ల రాము,అకుల రాజు, మెండెం క్రిష్ణం రాజు,యువజన విబగం నియోజకవర్గ అధ్యక్షుడు చల్లా సతీష్, మదర్, ధర్మపురి శ్రీనివాస్ రావు, రమక్రిష్ణ, రాంమూర్తి, గుజ్జర్లపుడి దేవరాజు, వేల్పుల శ్రీనివాస్ రావు, వజినేపల్లి చక్రవర్తి, ముల దుర్గా, సిగరపు నరేష్, మణీదీప్, ఏలురి నరసింహారావు, గొరెంట్ల చందు, నార పోగు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బాణోత్ మదన్ లాల్ పూజలు



వైరా టౌన్, అక్టోబర్ 24, (మనం న్యూస్): వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి ఆలయం నందు దేవీ నవరాత్రులలో భాగంగా సోమవారం రాత్రి వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్‌కు వల్లేపు రాము, బత్తుల లింగరావు,బత్తుల వెంకటేష్, వేముల రవి, బండరు శ్రీనివాస్, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మదన్ లాల్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చైర్మన్ మరియు అర్చకుడు, నిర్వాహకులు సాంప్రదాయ బద్దంగా మదన్ లాల్‌కు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మదన్‌లాల్ మాట్లాడుతూ ప్రజలందరినీ సంతోషంగా ఉండేలా చూడాలమ్మ అని నా వంతు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు,డాక్టర్ కాపా మురళి క్రిష్ణ, బీఆర్‌యస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దేల రవి, మాదినేని ప్రసాద్,మొరంపుడి ప్రసాద్, వనమా చిన్ని, దోంతేబోయన వెంకటేశ్వర్లు,ఏదునురి శ్రీనివాస్ రావు, ముల దుర్గా, పణీతి నాగర్జున్, వజినేపల్లి చక్రవర్తి, దొంతేబోయన గోపి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,ఏలురి నరసింహారావు, అప్పారావు, ముదిగొండ పుల్లయ్య, యంత్రతి గోపాలరావు, బుచ్చి రామారావు, రంగ సత్యనారాయణ,యంద్రతి ఉపేందర్, చింతలపూడి వెంకటేశ్వరరావు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోంపల్లి గ్రామంలో రాత్రి వేళల్లో ఇసుక రవాణా

- జేసీబిలతో లారీల్లో లోడింగ్

బూర్గంపహడ్, అక్టోబర్ 24, (మనం న్యూస్): బూర్గంపహడ్ మండల పరిధిలోని సొంపల్లి గ్రామ పంచాయతీలో గల కిన్నెరసాని నదిలో పెద్ద యంత్రాలతో పదుల సంఖ్యలో లారిలకు లోడింగ్ చేస్తు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ప్రతి రోజూ రాత్రి నుండి తెల్లవారు జాము వరకు లోడింగ్ జరుగుతున్నది. గ్రామంలో ప్రజా ప్రతినిధులు బడా రాజకీయ నాయకుల అండదండలు లేకుండానే జరుగుతున్నదా? అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై సంబంధిత అధికారులు పోలీస్ యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రానికి జనసేన అవసరం

- పినపాక కో ఆర్డినేటర్ కొసనా అంకబాబు



బూర్గంపహాడ్, అక్టోబర్ 24, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రానికి జనసేన పార్టీ అవసరమని ఆ పార్టీ పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ కొసనా అంకబాబు పేర్కొన్నారు. బూర్గంపహాడ్ మండలంలో జనసేన పార్టీ క్రియాశీలకసభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకూ బీమా కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్‌కళ్యాణ్ నిజాయితీ నిబద్ధతను జనాలకు వివరిస్తూ ముందుకు సాగుతున్న వైనాన్ని ఆయన వివరించారు. రెండు మూడు రోజుల్లో మండల, బూత్ కమిటీలను ప్రకటించనున్నామని ఆయన తెలియజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్, లక్ష్మణ్, హేమలత, హంపి, జయరాంలతో పాటు అనేకమంది జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# కుర్చీ కోసం పార్టీలు మారే రకం రేవంత్

- ఆనాడు కరెంట్ లేదన్నాడు.. సోనియా బలిదేవతన్నాడు
- మేం ఎవరికీ బీ టీమ్ కాదు.. మాది ప్రజల టీమ్
- నారాయణఖేడ్ కెసిఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన హరీష్ రావు



సంగారెడ్డి, అక్టోబర్ 24, (మనం న్యూస్): కుర్చీల కోసం పార్టీలు మారే వ్యక్తి రేవంత్ రెడ్డి అని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. జిల్లాలోని నారాయణఖేడ్ నియోజికవర్గంలో ఈ నెల 30 న సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభ నేపథ్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. గతంలో రేవంత్ రెడ్డి టీడీపీ లో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. వాళ్ల నాన్న చనిపోతే అంత్యక్రియలు చేశాక స్నానం చేయడానికి కరెంట్ లేదని అసెంబ్లీలో చెప్పారు. ఆనాడు సోనియా గాంధీని బలి దేవత అన్నాడు. ఇటలీ బొమ్మ అన్నాడు. నోటికి ఏదోస్తే అదే తిట్టిండు. ఇప్పుడు సోనియాగాంధీ దేవత అంటున్నాడు. ఏ ఎండకి ఆ గొడుగు పట్టే రకం రేవంత్ రెడ్డి నోటికి మొక్కాలన్నారు. రాహుల్ గాంధీ వచ్చి నేను బీజేపీతో పోరాడుతా బీజేపీపై పోరాడే డీఎన్ఏ నాది అన్నారు. మరి రేవంత్ రెడ్డి డీఎన్ఏ ఏదో రాహుల్ తెలుసుకోవాలని హితవు పలికారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి డీఎన్ఏలు మ్యాచ్ కావట్లేదని అన్నారు. మేం ఎవ్వరికీ బీ టీం కాదని, మేం తెలంగాణ ప్రజల టీం అని మంత్రి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఎప్పటికి ఒకటి కాదన్నారు. నీళ్ల, నూనె ఎప్పుడైనా కలుస్తాయా ఇది కూడా అంతేనని స్పష్టం చేశారు. కేసీఆర్‌కి పనితనం తప్ప పగతనం లేదని, కేసీఆర్ తలుచుకుంటే రేవంత్ రెడ్డిని ఓటుకు నోటు కేసులో జైల్లో వేసేవారన్నారు. పక్క రాష్టాల్లో చూస్తున్నాం. వాళ్లు గెలవగానే వీళ్లను జైలుకు పంపిస్తారు. వీళ్లు గెలవగానే వాళ్లని జైలుకి పంపిస్తారు. అలాంటి పరిస్థితి తెలంగాణలో లేదన్నారు. ఈ నెల 30న నారాయణఖేడ్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ జరగనుంది. సభ ఏర్పాట్లను మంత్రి హరీష్ రావు పరిశీలించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిలపై మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభ నేపథ్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.ఇదిలావుంటే సంగారెడ్డి మండలం ఫసల్‌వాదిలోని డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ఇంటికి మంత్రి హరీష్ రావు వెళ్లారు. సంగారెడ్డి బీఆర్ఎస్ టికెట్ ఆశించి మాణిక్యం భంగపడ్డారు. టికెట్ దక్కకున్నా సరే పోటీలో ఉంటానని ఇప్పటికే మాణిక్యం ప్రకటించారు. మాణిక్యంను గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ అధిష్టానం బుజ్జగిస్తున్నారు. నచ్చజెపేందుకు మంత్రి హరీష్ రావు ఇంటికి వచ్చారు. సంగారెడ్డి మండలం ఫసల్‌వాదిలోని డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ఇంటికి మంత్రి హరీష్ రావు వెళ్లారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ద్రోహులకు.. తెలంగాణ కోసం గడ్డి పోచల్లా పదవి త్యాగాలు చేసిన వారి మధ్య ఈ సారి ఎన్నికల్లో పోటీ జరగనుందన్నారు. కేసీఆర్ చేతిలో తెలంగాణ రాష్టం ఉంటేనే సుభిక్షంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ అంటేనే మాటలు, మూటలు, ముఠాలు, మంటలని విమర్శించారు. నాడు ఓటుకు నోటు నేడు నోటుకు సీటు కాంగ్రెస్ తీరు అని తెలిపారు. తెలంగాణ కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయని కిషన్ రెడ్డి రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని హరీష్ రావు అన్నారు. ధరణి వద్దు అని అంటే పటేల్ వ్యవస్థ మళ్ళీ తెచ్చినట్టేనన్నారు. సంగారెడ్డిలో ఈ సారి కచ్చితంగా బీఆర్ఎస్ జెండా ఎగారేస్తామన్నారు. చింతా ప్రభాకర్ గెలుపునకు కృషి చేస్తానని మాణిక్యం హామీ ఇచ్చారని హరీష్ రావు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎన్నికల వాతావరణం చెడగొట్టద్దని సూచించారు. నీటి సుంకం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. బీసీలకు పెద్దపీట వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. బీఆర్ఎస్ అంటే బీసీల ప్రభుత్వమని స్పష్టం చేశారు. వేయి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ రాష్టం దేశంలో ప్రగతికి నిదర్శన మన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలను బీజేపీ కాపీ కొడుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ 65 ఏళ్లలో చేసింది ఏమిలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ ఎన్నికల గాంధీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ఇక్కడ పర్యటించి ఎన్నికల వాతావరణం చెడగొట్టద్దన్నారు. రాష్ట విభజన హామీలు రాహుల్ గాంధీ ఒక్కనాడైన పార్లమెంటులో అడిగారా అని ప్రశ్నించారు.

## కామారెడ్డి బరిలోనే ఉంటా

- కెసిఆర్‌పై పోటీ చేసి గెలుస్తా
- ఓటమి భయంతో బిఆర్ఎస్ దుష్ప్రచారం

కామారెడ్డి, అక్టోబర్ 24, (మనం న్యూస్): కెసిఆర్ పోటీచేసినా.. ఎవరు వచ్చినా.. కామారెడ్డి నియోజకవర్గం నుంచే పోటీ చేసి తీరుతానని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. తాను మరో నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతారన్న వార్తలను కొట్టి పారేశా రు. తన పుట్టుక, చావు కామారెడ్డితోనే ముడిపడి ఉన్నాయని అన్నారు. గజ్వేల్‌లో ఓటమి భయంతోనే కెసిఆర్ ఇక్కడికి వస్తున్నారని, ఇక్కడా ఆ యనకు భంగపాటు తప్పదని అన్నారు. అయితే తను అభ్యర్థిగా ఉంటే ఓటమి తప్పదని భయడపుతున్న అధికార పార్టీ నేతలు కావాలనే తప్పు డు ప్రచారం చేస్తున్నారని షబ్బీర్ అలీ మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీ ఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం కామారెడ్డి నియోజకవర్గం నుంచి పో టీ చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇద్దరు ప్రజాక్షేత్రంలో నిలబడితే ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. కేసీఆర్ అధర్మయుద్ధం చేస్తున్నారన్న షబ్బీర్ అలీ, నా నిజాయితీ నిరూపించుకుంటానన్నారు. కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు షబ్బీర్ అలీ ఆసక్తి చూపడం లేదని, మరో ని యోజకవర్గం నుంచి పోటీ చేస్తారంటూ కొన్ని రోజుల నుంచి ప్రచారం జ రుగుతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి నుంచి బరిలోకి దిగడంతో నియోజకవర్గం మారుతున్నారన్న విమర్శలు వచ్చాయి. కామారెడ్డిని వదిలేసి ఎల్లారెడ్డి నుంచి పోటీ చేసేందుకు షబ్బీర్ అలీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని ప్రచారం జరిగింది. కొన్ని రోజుల వస్తున్న పుకార్లకు షబ్బీర్ అలీ తాజాగా చెక్ పెట్టారు. కేసీఆర్ పోటీ చేసినా సరే కామారెడ్డి నుంచే బరిలోకి దిగుతానని స్పష్టం చేశారు. కామారెడ్డి నియోజకవర్గం నుంచి షబ్బీర్ అలీ రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎన్ని కయ్యారు. తొలిసారి 1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి యుసుఫ్ అలీపై గెలుపొందారు. 2004 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఉప్పునూతల ముర ళీధర్ గౌడ్‌పై విజయం సాధించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తొలి కేబినెట్‌లో విద్యుత్ శాఖా మంత్రిగా పని చేశారు.

## శ్రీలంక కీలక నిర్ణయం

- భారత్ సహా 7 దేశాల టూరిస్ట్‌లకు వీసా ఫ్రీ ఎంట్రీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 24, (మనం న్యూస్): పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ద్వీపదేశమైన శ్రీలంక తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ సహా ఏడు దేశాల పౌరులకు వీసా లేకుండానే శ్రీలంకలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేందుకు అనుమతివ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు భారత్, చైనా, రష్యా, మలేషియా, జపాన్, ఇండోనేషియా, థాయ్ లాండ్ దేశాల టూరిస్టులకు ఉచిత వీసాలు జారీ చేసేందుకు శ్రీలంక కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగ మంత్రి అలీ సబ్రీ వెల్లడించారు. పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టే ఈ కార్యక్రమం వచ్చే ఏడాది మార్చి 31 వరకూ కొనసాగుతుందని ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. కాగా, ద్వీపదేశమైన శ్రీలంకకు పర్యాటక రంగమే ప్రధాన ఆదాయ వనరు అన్న విషయం తెలిసిందే. దేశ జీడీపీలో 10 శాతం వాటా దీనిదే. కరోనా కు ముందు లంక పర్యాటక ఆదాయం 360 కోట్ల డాలర్లుండగా ప్రస్తుతం 60 కోట్ల డాలర్ల దిగువకు పడిపోయింది. 2019 నాటి కరోనా సంక్షోభానికి ఇక్కడి పర్యాటక రంగం కుదేలైంది. దానికి తోడు ఆర్థిక, రాజకీయ అని శ్చితితో దేశం మొత్తం సంక్షోభంలోకి జారుకుంది. దీంతో ఆ దేశానికి పర్యాటకుల రాక క్రమంగా తగ్గిపోయింది. ఏటా శ్రీలంకకు వచ్చే పర్యాటకుల్లో 30 శాతం మంది రష్యా, ఉక్రెయిన్, పోలండ్, బెలారస్‌కు చెందినవారే. యుద్ధం వల్ల ఇప్పుడు అక్కడి పర్యాటకులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో శ్రీలంక ఆదాయానికి మరింతగా గండి పడింది. దీంతో పరిస్థితిని సా ధారణ స్థితికి తెచ్చేందుకు నడుం కట్టిన శ్రీలంక ప్రస్తుతం దిద్దుబాటు చర్యలకు పూనుకుంది. ఈ నేపథ్యంలోనే 2023 సంవత్సరానికి 20 లక్షల మందిని ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ఫ్రీ వీసా పాలసీని తీసుకొచ్చింది. కాగా శ్రీలంకలో ఇప్పుడు పరిస్థితులు కాస్త మెరుగుపడుతున్నాయి. 2023 సెప్టెంబర్‌లో 10లక్షల మంది పర్యాటకులు శ్రీలంకకు వెళ్లారు. 2019 తర్వాత ఇంత మొత్తంలో పర్యాటకులు రావడం ఇదేతొలిసారి.

## ప్రతిష్టాత్మక ఆక్స్‌ఫర్ట్ యూనివర్సిటీ నుంచి కవితకు ఆహ్వానం



హైదరాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్) : తెలంగాణ స్థితిగతు లు మార్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై డెవలప్మెంట్ ఎకనామిక్స్ అనే ఇతివృత్తంలో భాగంగా కీలకోపన్యాసం చేయాల్సిందిగా బీఆర్ఎస్ ఎమ్మె ల్సీ కల్వకుంట్ల కవితకు ప్రతిష్టాత్మక ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆహ్వానం పలికింది. తెలంగాణ పథకాల ఖ్యాతి ఖండాంతరాలు దాటింది. తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాలకు అంతర్జా తీయంగా గుర్తింపు లభించిం ది. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తెలంగాణను గుర్తించిన లండన్‌లోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆక్స్‌ఫర్డ్ యనివర్సిటీ కీలకోపన్యాసం ఇవ్వడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆహ్వానించింది. గత పదేళ్ల పాలనలో సీఎం కేసీఆర్ చేపట్టిన అనేక కార్యక్ర మాలు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని ఆకర్షించాయి. ఇటీవల బ్రిడ్జ్ ఇండియా సంస్థ నిర్వహించిన కార్యక్ర మంలో పాల్గొనడానికి లండన్‌లో పర్యటించిన సమయంలో యూనివ ర్సిటీ విద్యార్థులతో కల్వకుంట్ల కవితతో భేటీ అయిన విషయం తెలిసిం దే. దాంతో తెలంగాణ అభివృద్ధి మోడల్‌పై ఈ నెల 30 వ తేదీన ప్రసంగించాల్సిందిగా కోరుతూ యూనివర్సిటీ ఆహ్వానం పంపింది. ముఖ్యంగా తెలంగాణ వ్యవసాయ రంగం పురోగమించిన తీరు, రైతులకు రైతుబంధు పేరిట సీఎం కేసీఆర్ అందిస్తున్న పెట్టుబడి సా యం, 24 గంటల ఉచిత విద్యుత్తు అంశాలపై కవిత ప్రసంగిస్తారు. అలాగే, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ రీఛార్జ్ అయ్యేలాకుల వృత్తులను ప్రోత్సహించడమే కాకుండా అనేక రూపాల్లో గ్రామీణ ప్రాంతాల ఆర్థిక పరిపుష్టికి సీఎం కేసీఆర్ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించ నున్నారు. మిషన్ భగీరథ కార్యక్ర మంలో భాగంగా ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా తాగునీళ్లను సరఫ రా చేసిన మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించింది. వైద్య, విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతిపై కూడా యూనివర్సిటీలో కల్వకుంట్ల కవిత ప్రసంగించనున్నారు. సీఎం కేసీఆర్ దూర దృష్టి, బహుళార్థ ప్రయోజనా ల పథకాల రూపకల్పనపై అంతర్జాతీయ వే దికపై కవిత వివరించను న్నారు. ఒక్కొక్క పథకం అమలు వెనక ఎంత ప్రయోజనం ఉందో చెప్పడమే కాకుండా సీఎం కేసీఆర్ ఆలోచనల ప్రతి రూపమే తెలంగాణ అభివృద్ధి అని అంతర్జాతీయ వేదికపై కవిత చాటి చెప్పనున్నారు.

## బోరబండ ఇన్‌స్పెక్టర్‌పై వేటు

- విధుల్లో నిర్లక్ష్యంతో సిపి చర్యలు

హైదరాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): హైదరాబాద్ బోరబండ ఇన్‌స్పెక్టర్‌పై వేటు పడింది. విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో సీపీ సందీప్ శాండిల్య సీపీ ఆఫీస్‌కి అటాచ్ చేశారు. పలు కేసుల్లో అవినీతి ఆరోపణలు రావడంతో సీపీ చర్యలకు ఉపక్రమించారు. ఈ ఉదయం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య.. బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీలు అనంతరం బోరబండ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌పై వేటు వేశారు. అంతేకాకుండా మహిళల వేధింపుల కేసులను కూడా నీరుగార్చారన్న అభియాగాలు కూడా ఉన్నాయి. ఓ రాజకీయ నేత కనుసన్నల్లో పని చేస్తున్నారనే ఆరోపణలు చోటుచేసుకున్నాయి. వీటితో పాటు పోలీస్ స్టేషన్‌కి వచ్చే వారిపై అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు గతంలో ఫిర్యాదులు ఉన్నాయి. అలాగే రౌడీ షీటర్ల రికార్డ్ మెయింటైన్స్ కూడా సరిగ్గా చేయలేదని గుర్తించారు. ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లను గుర్తుపట్టక పోవడంతో సీపీ ఈ చర్యలకు దిగారు.

## రాష్ట్రంలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): రాష్ట్రంలో గజగజ మొదలైంది. చలి వణికిస్తోంది. నాలుగైదు రోజుల క్రితం వరకు పగలు, రాత్రి సమయాల్లో ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోయారు. నైరుతి రుతుపవనాలు తిరుగుముఖం పట్టడంతో తెలంగాణ వైపు శీతల గాలులు వీస్తున్నాయి. దీంతో చాలా జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా దిగువకు చేరుకున్నాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున పొగమంచు కమ్మేస్తోంది. హనుమకొండలో సాధారణం కన్నా 2.7 డిగ్రీలు తగ్గి, కనిష్ఠ ఉష్ణోగ్రత 19.5 డిగ్రీలు నమోదైంది. ఆదిలాబాద్‌లో 1.8 డిగ్రీలు తగ్గి 17.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. రామగుండం, మెదక్, హనుమకొండలో పగటి ఉష్ణోగ్రతలు తగ్గాయి. ఖమ్మంలో మాత్రం సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా, గరిష్ఠ ఉష్ణోగ్రత 35.2 డిగ్రీలు నమోదైంది. హైదరాబాద్, భద్రాచలం, ఆదిలాబాద్‌లోనూ సాధారణం కన్నా కొంచెం ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

## పొగమంచుతో ఢీకొన్న వాహనాలు

- లూసియానా ఘటనలో ఏడుగురు మృతి
- రహదారిపై ఒకదానికొకటి ఢీకొన్న 158 వాహనాలు

న్యూయార్క్, అక్టోబర్ 24: అమెరికా, లూసియానాలో పొగమంచు కారణంగా ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దాదాపు 158 వాహనాలు వేగంగా వచ్చి ఢీకొన్నాయి. వాహనాలు ఒకదానికొకటి చొచ్చుకొచ్చి మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ఏడుగురు మృతి చెందారు. ఇంటర్స్టేట్-55 రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. పాంట్ చార్ట్రెయిన్ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో వాహనాలు కుప్పలుగా పడి ఉన్నాయి. ఈ ప్రమాదానికి సంబంధించిన భయానక విషయాలను ప్రత్యక్ష సాక్షులు ఈ విధంగా వివరించారు. రహదారి అంతా పొగమంచుతో అస్పష్టంగా కనిపిస్తోంది. దాదాపు 30 నిమిషాల పాటు వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. క్షతగాత్రుల రోదనలతో భయానక వాతావరణం ఏర్పడింది. ఓ కారు ఏకంగా వంతెన దాటి నీటిలో పడిపోయింది. డ్రైవర్లు రోడ్లపైకి వచ్చి సహాయం కోరుతున్నారు. 7గురు చనిపోగా.. దాదాపు 30 మంది గాయపడ్డారు. దాదాపు 11 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. అమెరికాలో కార్చిచ్చు కారణంగా వెలువడిన పొగతో పొగమంచు కలిసిపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని స్పష్టం చేసిన అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమయ్యింది. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖా అధికారులతో సమన్వయం చేసుకుని తదుపరి కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. రహదారిని మూసేసే అంశంపై చర్చలు జరుపుతున్నామని తెలిపారు.

## ఈసారి చార్‌ధామ్ యాత్రలో సరికొత్త రికార్డు

- తొలిసారిగా 50 లక్షల మార్కును దాటిన భక్తుల సంఖ్య



ఉత్తరాఖండ్, అక్టోబర్ 24, (మనం న్యూస్): ఈసారి చార్ ధామ్ యాత్రలో సరికొత్త రికార్డు క్రియేట్ అయింది. ఈ ఏడాది చార్ ధామ్‌ను సందర్శించిన భక్తుల సంఖ్య గతంలోని అన్ని రికార్డులను బద్దలు కొట్టింది. ఈ ఏడాది పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న వారి సంఖ్య 50 లక్షల మార్కును దాటింది. చార్‌ధామ్ యాత్రను సందర్శించే భక్తుల సంఖ్య పెరగడం అన్నిరకాల అనుకూల పరిస్థితులు ఉన్నాయి. వాతావరణం, రహదారుల నిర్వహణ, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి సమర్థ నిర్వహణను చూపుతుంది. డిసెంబర్‌లో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌కు ముందు, ఈ గణాంకాలు పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే చాలా మంది పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నాయి. 2021లో కోవిడ్ మహమ్మారి కారణంగా యాత్రకు నష్టం వాటిల్లినందున 5.18 లక్షల మంది భక్తులు మాత్రమే సందర్శించగలిగారు. 2022లో 46.27 లక్షల మంది భక్తులు తీర్థ యాత్రకు వచ్చారు. 27 డిసెంబర్ 2016న, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉత్తరాఖండ్‌లో ఆల్-వెదర్ రోడ్‌కు శంకుస్థాపన చేయడం ద్వారా మెరుగైన కనెక్టివిటీకి ఒక ముఖ్యమైన అడుగు వేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ప్రాథమిక లక్ష్యం చార్ ధామ్: యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లకు అన్ని వాతావరణ కనెక్టివిటీని మెరుగుపరచడం. ఈ ప్రాజెక్ట్ యాత్రికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణాను అందించింది. వాతావరణ పరిస్థితులు లేదా సహజమైన అడ్డంకులు లేకుండా వారి ప్రయాణాన్ని చేపట్టేందుకు వీలు కల్పించింది. ఈ శాశ్వత రహదారి ప్రాజెక్ట్ పూర్తి చేయడం వల్ల ఈ ప్రాంతానికి, అక్కడి నివాసితులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. దీని సానుకూల ఫలితాలు ప్రస్తుతం కనిపిస్తున్నాయి. ఇది పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు ఈ ప్రాంతంలో వాణిజ్యాన్ని కూడా సులభతరం చేస్తుంది. ఇది ఉత్తరాఖండ్ ఆర్థికాభివద్ధిని బలోపేతం చేస్తుంది.ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి యాత్రికుల సౌకర్యాలను మెరుగుపరచడానికి అనేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ నుండి చార్ ధామ్‌లలో భక్తులకు దర్శనం వరకు వివిధ ఏర్పాట్లు ఉన్నాయి. యాత్ర కోసం అధునాతన అంబులెన్స్‌లు పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉంచారు. ప్రత్యేక వైద్యుల బందం ఏర్పాటు చేయడంతో యాత్రకు వచ్చే భక్తులకు అత్యంత సౌకర్యవంతంగా మారింది. ఈ క్రమంలో, యాత్రికులకు టెలిమెడిసిన్ సేవలను అందించే చార్ ధామ్ తీర్థయాత్రల వద్ద 50 ఆరోగ్య %ఏటీ%లను కూడా ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, కేంద్రంలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతత్వంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చార్ధామ్ యాత్రను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు నిరంతరం కషి చేస్తోంది. అందుకే వచ్చే ఏడాది రికార్డులు బద్దలైనా ఆశ్చర్యపోనక్కర్లేదు.

## ప్రగతిభవన్‌లో సీఎం కెసిఆర్ శమీపూజలు

- వాహన, ఆయుధ పూజల్లో పాల్గొన్న సిఎం



హైదరాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): విజయదశమి వేడుకలు ప్రగతి భవన్‌లో ఘనంగా జరిగాయి. దసరా పండుగను పురస్కరించుకుని తొలుత ప్రగతి భవన్‌లోని నల్లపోచమ్మ అమ్మవారి ఆలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సమేతంగా వేదపండితుల మంత్రోచ్చరణాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం సతీమణి శోభమ్మ, కుమారుడు మంత్రి కేటీఆర్, కోడలు శైలిమ, మనుమడు హిమా న్షు పాల్గొన్నారు. అనంతరం శమీపూజ నిర్వహించారు. ఇందులో భాగంగా సాంప్రదాయ పద్ధతిలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు, విజయాలు సిద్ధించాలని ఆశీర్వచనం ఇచ్చారు. శుభసూచకంగా భావించే పాలపిట్టను సీఎం దర్శనం చేసుకున్నారు. సాంప్రదాయం ప్రకారం దసరా నాడు ప్రత్యేకంగా నిర్వహించే వాహన పూజలో మనుమడు హిమాన్షును తోడ్కొని సీఎం పాల్గొన్నారు. అనంతరం సాంప్రదాయ పద్ధతిలో వేదపండితులు నిర్వహించిన ఆయుధ పూజలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పూజాకార్యక్రమాలు ముగిసిన అనంతరం ప్రగతి భవన్ అధికారులు, సిబ్బంది కేసీఆర్ నుంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అందరికీ సీఎం కేసీఆర్ దసరా శుభా కాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని అమ్మవారిని సీఎం ప్రార్థించారు.

## రక్షణ రంగం బలోపేతానికి పలు దేశాల ప్రాముఖ్యత

- ఎలక్ట్రిక్ గన్ మెషీన్ను ప్రకటించిన జపాన్
- చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాలకు హెచ్చరికలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24: ప్రపంచంలోని చాలా దేశాలు ఇప్పుడు రక్షణ రంగంలో తమను తాము బలోపేతం చేసుకోవడంలో బిజీగా ఉన్నాయి. అదే బాటలో జపాన్ కూడా ఓ అడుగు ముందుంది. ప్రస్తుతం ఇజ్రాయెల్ - హమాస్ మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో జపాన్ ఓ అడుగు ముందుకేసింది. దీన్ని దష్టిలో ఉంచుకుని.. ఇతర పెద్ద దేశాలన్నీ కూడా తమ భద్రతా సంసిద్ధతను అంచనా వేసుకుని.. తమను తాము బలోపేతం చేసుకునేందుకు కషి చేస్తున్నాయి. ఇంతలో.. జపాన్ తాము కొత్త తయారు చేసిన ఆయుధాలలో ఒకదాన్ని పరీక్షించింది. అదేంటి.. దాని విశేషాలు ఏంటో తెలిస్తే షాకవుతారు. జపాన్ విద్యుదయస్కాంత ట్రైన్‌గన్‌ను పరీక్షించింది. ప్రత్యేక విషయం ఏంటంటే ఈ పరీక్ష సముద్ర నౌక నుంచి జరిగింది. ఇప్పటి వరకు ఏ దేశం కూడా ఇలాంటి ఆయు. దాన్ని సముద్ర తీరంలో మోహరించలేదు. ఇది అధునాతన ఆయుధం, జపాన్ నౌకాదళానికి ఇది గొప్ప బలం అని చెప్పవచ్చు. ధ్వని కంటే 7 రెట్లు ఎక్కువ వేగంతో కదులుతుంది. ఈ రైల్‌గన్ ఒక విద్యు దయస్కాంత ఆయుధం. ఏదైనా శబ్దం మన చెవులకు చేరే వేగం కంటే ఇది 7 రెట్లు వేగంగా పని చేస్తుంది. విశేషమేంటంటే.. లక్ష్యాన్ని ధ్వంసం చేయడానికి ఈ తుపాకీ విద్యుత్తును ఉపయోగిస్తుంది. ప్రోటోటైప్ 2016లో తయారు చేయబడింది. యూరోటైమ్స్ నివేదిక ప్రకారం, జపాన్ ఈ 16 మిమీ రైల్‌గన్ ప్రాజెక్ట్ 1990లో ఏజెన్సీ గ్రౌండ్ సిస్టమ్స్ రీసెర్చ్ సెంటర్ నుంచి బయటకు తీసుకొచ్చింది. 2016లో ఈ ఏజెన్సీ దాని నమూనాను సిద్ధం చేసింది. 2018లో మొదటిసారిగా.. జపాన్ రైల్‌గన్‌ను తయారు చేసేందుకు సిద్ధమవుతోందని వీడియో ఫుటేజ్‌ను విడుదల చేసింది. కూడా దీనికి సాక్ష్యాలను ఇచ్చింది. విద్యుదయస్కాంత శిక్షణ అనేది వేగవంతమైన షూటింగ్ ఆయుధం.. దీని వేగం చాలా వేగంగా ఉంటుంది. అది ఏదైనా క్షిపణిని నాశనం చేయగలదు. అతి ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ ఆయుధంలో గన్ పౌడర్ కు బదులు విద్యుత్తును ఉపయోగించారు. అంటే అది విద్యుత్ నుంచి తన శక్తిని తీసుకుంటుంది. విద్యుత్తుతో సమానమైన వేగంతో కూడా నడుస్తుంది. గన్ పౌడర్ నుంచి వచ్చే ఏదైనా ఆయుధం గరిష్ట వేగం 5.9 మ్యాక్. విద్యుదయస్కాంత ట్రైన్‌గన్ వేగం 8.8 మ్యాక్. గన్‌పౌడర్‌తో పోలిస్తే, విద్యుత్తుతో పనిచేసే ఈ ఆయుధం చాలా చౌకగా ఉంటుంది. భద్రత విషయంలో కూడా చాలా ముందుంది. కొత్త ఆయుధం రైల్‌గన్ ప్రాజెక్ట్ ప్రారంభంలో తయారు చేయాలనుకున్న ఆయుధ రకం కంటే అధునాతనమైనది. రక్షణ సంస్థ ప్రకారం, ఇది 2,230 వేగంతో లక్ష్యంపై దాడి చేస్తుంది. అయితే, దాని గురించి పెద్దగా సమాచారం ఇవ్వలేదు. రైల్‌గన్ తన లక్ష్యాన్ని ఏ వేగంతో నాశనం చేస్తుందో నిర్ణయించవచ్చు. అంటే దాడి చేస్తున్న వేగాన్ని తగ్గించు కోవచ్చు.. పెంచుకోవచ్చు. ఇంతకు ముందు.. అమెరికా కూడా విద్యుద యస్కాంత ట్రైన్‌గన్‌ని తయారు చేయడానికి ప్రయత్నించింది. అది విజయవంతం కాలేదు. కానీ జపాన్ దానిని విజయవంతంగా పరీక్షిం చింది. ఇప్పుడు సముద్రం కాకుండా.. భూమిపై కూడా ప్రయోగిం చేందుకు రెడీ అవుతోంది. జపాన్ తయారు చేసిన ఈ ఆయుధాన్ని చూసిన చైనా, రష్యా, ఉత్తర కొరియా వంటి దేశాలు భయాందోళనకు గురవుతున్నాయి. ఎందుకంటే వాటిలో ఎవరైనా జపాన్‌పై హైపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ప్రయోగిస్తే.. విద్యుద యస్కాంత ట్రైన్‌గన్ దానిని కూడా ఆపుతుంది.

# కారుకే గెలుపు అవకాశాలు

- ప్రజల్లో కెసిఆర్ పథకాలకే మొగ్గు
- అన్ని కులల్లో కూడా సిఎంకు మద్దతు
- మళ్లీ బిఆర్ఎస్‌కే పట్టం కట్టాలనే భావన
- మిషన్ చాణక్య సర్వేలో వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): అబద్ధపు ప్రచారాలు, అంచనాలను తలకిందులు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో హై స్పీడ్‌తో దూసుకుపోతున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో చెక్కుచెదరని ప్రజా మద్దతు, ప్రజాభిమానాన్ని నిలుపుకొంటున్నది. ఇదే విషయం ప్రముఖ సర్వే సంస్థ 'మిషన్ చాణక్య' అధ్యయనంలో వెల్లడయ్యింది. రాష్ట్రంలోని యువత, ఉద్యోగార్థులు బీఆర్ఎస్ పాలనపై సంతృప్తిని వ్యక్తంచేస్తున్నారని, బీసీలు, ముదిరాజ్‌లు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే కొలువుదీరాలని కోరుకుంటున్నట్టు తేలింది. కొత్త ఓటర్ల నుంచి మొదలుకొంటే పండు ముసలివరకూ అంతా బీఆర్ఎస్‌వైపే మొగ్గుచూపిస్తున్నట్టు ఆ సంస్థ పేర్కొన్నది. రాష్ట్రంలో మరోసారి అధికారం బీఆర్ఎస్ పార్టీదేనని తేల్చి చెప్పింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పక్కాగా 76 సీట్లు వస్తాయని వెల్లడించింది. ఇక కాంగ్రెస్ 20 25కే పరిమితం కానుండగా, సోషల్ మీడియా పులి బీజేపీకి 9 సీట్లు మాత్రమే వస్తాయని సర్వేలో తేలింది. ఎంఐఎం పార్టీ తన 7 అసెంబ్లీ సెగ్మెంట్లను నిలుపుకోనున్నది. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల రాష్ట్రంలోని 85శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక సామాజికవర్గాల వారీగా తీసుకొంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ అనే తేడా లేకుండా బీఆర్ఎస్ పార్టీకి అందరి అండ పుష్కలంగా లభిస్తున్నది. అన్నింటికంటే అధికంగా మైనార్టీల్లో 48.31 శాతం మద్దతును బీఆర్ఎస్ సాధించగలిగింది. బీసీ నినాదంతో కొన్ని పార్టీలు లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నా, వారిని బీసీలు నమ్మడం లేదు, విశ్వసించడం లేదని సంస్థ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

### బీఆర్ఎస్‌కు 44.62శాతం ఓట్లు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 'మిషన్ చాణక్య' రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం నిర్వహించింది. 'నా రాష్ట్రంనా ఓటునా నిర్ణయం' ట్యాగ్‌లైన్‌తో పరిశోధన నిర్వహించి సంస్థ ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయా అధ్యయన నివేదికను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 117 నియోజకవర్గాల్లో 14 లక్షల శాంపిళ్లను అధ్యయనం చేసిన సంస్థ ఆయా వివరాలను వెల్లడించింది. మే నెలకు ముందు, మే నుంచి ఇప్పటి వరకు రెండు విడతల్లో ఈ సంస్థ అధ్యయనం చేసింది. మే నెల ముందు వరకు బీఆర్ఎస్‌కు 46.75 శాతం ఓట్లు, మే నుంచి ఇప్పటి వరకు 44.62 శాతం ఓట్లు వస్తాయని మిషన్ చాణక్య సంస్థ చైర్మన్ ఏ శివకేశవ్ వెల్లడించారు. మరీ ముఖ్యంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల తర్వాత మహిళావర్గం నుంచి సానుకూలత వ్యక్తమవుతున్నదని శివకేశవ్ తెలిపారు. తాము ఏ పార్టీకి అనుకూలం కాదని, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలనే ఈ నివేదికను వెల్లడించామని స్పష్టం చేశారు.

### సామాజిక వర్గాలవారీగా బీఆర్ఎస్‌కు మద్దతు

సామాజిక వర్గాలవారీగా తీసుకొంటే బీఆర్ఎస్‌కు బీసీలు 45.97, ఓసీలు 41.20, ఎస్సీలు 43.17, ఎస్టీలు 44.45 శాతం, మైనార్టీలు 48.31 శాతం చొప్పున మద్దతుగా నిలుస్తున్నారు. బీజేపీకి 24.60 శాతం మంది బీసీలు మాత్రమే మద్దతిస్తున్నారు. ఇక ఓసీలు 24.89, ఎస్సీలు 16.60, ఎస్టీలు 16.41, మైనార్టీలు 5.52 శాతం మాత్రమే ఆ పార్టీ పట్ల సర్వేలో సానుకూలత వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అన్ని వర్గాల మద్దతును పొందలేకపోతున్నది. ఆ పార్టీకి బీసీల అండ 26.70శాతం మాత్రమే కాగా, ఓసీలు 29.62, ఎస్సీలు 33.67, ఎస్టీలు 37.16,, మైనార్టీలు 36.41శాతం మాత్రమే అనుకూలంగా ఉన్నారు. మైనార్టీల్లో ముస్లింలు 48.32, క్రిస్టియన్లు 50.23, ఇతర మైనార్టీలు 46.38 శాతం బీఆర్ఎస్‌కే జై కొడుతున్నారు. కార్మికుల్లో 44.14, గృహిణుల్లో 50.29, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో 38.97, ప్రైవేట్ ఉద్యోగుల్లో 38.95, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో 40.35, నిరుద్యోగుల్లో 37.98, వ్యాపారుల్లో 43.34, విద్యావేత్తల్లో 45.08శాతం ఓటర్లు గులాబీ పార్టీవైపే ఉన్నారు. ఆసరా పెన్షన్‌దారుల్లో 52.13 శాతం, దివ్యాంగుల్లో 51, రైతుల్లో 48.52 శాతం ప్రభుత్వ పట్ల సానుకూలంగా ఉన్నారు.




### కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ మధ్య తేడా 11 శాతం

రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న హడావిడికి.. సర్వే ఫలితాలకు అస్సలు పొంతన ఉండటం లేదు. కాంగ్రెస్ నేతలు ప్రమాణస్వీకార తేదీలు.. నేనే సీఎంనంటూ ప్రగల్భాలు పలుకుతుండగా, క్షేత్రస్థాయిలో వాస్తవాలు మాత్రం భిన్నంగా ఉన్నాయి. మిషన్ చాణక్య సర్వేలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ మధ్య ఓట్ల శాతం తేడాయే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తున్నది. బీఆర్ఎస్‌కు 44.62 శాతం, కాంగ్రెస్‌కు 32.71 శాతం ఓట్లు వస్తాయని మిషన్ చాణక్య సంస్థ వెల్లడించింది. అంతే ఈ రెండు పార్టీల మధ్య ఓట్ల తేడా 11.91 శాతం. ఒక్కోసారి ఓట్ల శాతం రెండు, మూడు శాతం ఉండగా ఫలితాల్లో భారీ తేడాలున్న సందర్భాలెన్నో ఎన్నికల్లో జరిగాయి. ఈ లెక్కన 11 శాతం తేడా ఉందంటేనే కాగ్రెస్ ఏ దశలోనూ పోటీనిచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

## ముందుంది మొసళ్ల పండగ అంటే ఇదేనేమో

- సబ్‌స్టేషన్‌లో మొసలిని వదిలిన వైనంపై కెటిఆర్ ట్వీట్
- కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు తప్పవంటూ రైతు సంఘాల ధర్నా

హైదరాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో కరెంటు కష్టాలు చూసి చూసి ప్రజలు విసుగెత్తిపోతున్నారని మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. వ్యవసాయానికి చాలీచాలని కరెంటు ఇవ్వడంతో అన్నదాతల్లో ఆగ్రహం కట్టలు తెచ్చుకుంటున్నది. ఈ క్రమంలోనే కరెంటు ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్న కర్నాటక అధికారులపై ఆగ్రహంతో రైతన్నలు ఏకంగా సబ్‌స్టేషన్‌కు మొసలిని పట్టుకొచ్చారు. మాకు కరెంటు ఇస్తారా మొసలిని సబ్‌స్టేషన్‌లో వదలాలా అంటూ నిలదీశారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో రాష్ట్రమంత్రి కేటీఆర్ కూడా ఈ వీడియోను రీట్వీట్ చేశారు. ముందుంది మొసళ్ల పండుగ అంటే ఇదేనేమో అంటూ సెటైర్ వేశారు. కరెంటు కష్టాలపై మంత్రి కేటీఆర్ చేసిన రీట్వీట్‌పై జనాలు కూడా భారీగా స్పందిస్తున్నారు. ఇదిలావుంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కష్టాలు తప్పవని కల్యాణ్ కర్ణాటక రైతు సంఘం అధ్యక్షుడు ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం కర్ణాటక నుంచి గద్వాల జిల్లాకు చేరుకొని జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్‌లో కాంగ్రెస్ ఓటు వేయవద్దని రోడ్డుపై ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కర్ణాటకలో ఐదు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయక కాంగ్రెస్ ప్రభుత్వం చతికిల పడిపోయిందన్నారు. ప్రస్తుతం ఆరు హామీలతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రజలను మోసం చేయడానికి వస్తుందని, వారు చెప్పే ఆరు హామీలు ఆరు నెలలు కూడా అమలులో ఉండవన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రైతులతో పాటు ప్రజలకు గోస తప్పదని హెచ్చరించారు. కర్ణాటకలో పంటలు ఎండిపోతున్నా, రైతులు మరణిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గతంలో ఉన్న ప్రభుత్వం 12 గంటల కరెంటు ఇస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మూడు గంటలు కూడా కరెంటు ఇవ్వక పోవడం వల్ల తమ పంటలు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వాళ్లిద్దరూ కార్పొరేట్ నాయకులే

- వారివల్ల ఎవరికి ప్రయోజనం
- మావోయిస్టుల సంచలన లేఖ విడుదల

హైదరాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30న జరగనున్నాయి. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి ప్రధాన పార్టీలన్నీ దూకుడు పెంచాయి. ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ. గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాయి. ఈ తరుణంలో ఖమ్మం రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఓ వైపు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. మరోవైపు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు. ప్రచారంలో దూసుకెళ్తూ. పువ్వాడ అనుచరులను పార్టీలో చేర్చుకుంటున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలపై మావోయిస్టులు లేఖ విడుదల చేయడం సంచలనంగా మారింది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పువ్వాడ అజయ్ ఇద్దరూ కార్పొరేట్ రాజకీయ నాయకులే. అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్ట్) భద్రాద్రి కొత్తగూడెం -అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ లేఖ విడుదల చేసింది. ఆజాద్ పేరుతో మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. ఖమ్మం జిల్లాలో ఆధిపత్యం కోసం అజయ్, శ్రీనివాసరెడ్డి. ఇద్దరు నాయకులు వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ ఎన్నికలు ఎవరికి ప్రయోజనం ఎవరి కోసం దొంగ ఓట్ల. దొంగ నోట్ల రాజ్యానికి బుద్ధి చెప్పాలంటే ఈ ఎన్నికలను ప్రజలు బహిష్కరించాలని మావోయిస్టు పార్టీ పిలుపునిస్తోందంటూ కోరారు. ఇద్దరూ తమ ఎజెంట్లను గెలిపించుకునేందుకు పోటీ పడుతున్నారంటూ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాసన సభ ఎన్నికల కోలాహలం నెలకొందని. మాదే గెలుపంటే మాదే గెలుపని ప్రధాన పార్టీలు రెండు తీవ్రంగా పోటీ పడుతూ ఆరోపణలు, ప్రత్యా రోపణలతో జనాలను గందరగోళానికి గురిచేస్తున్నారు. మాయమాటలు, అమలుకు వీలుకాని హామిలతో మేనిఫెస్టో తయారు చేసి ఒకరికి మించి మరొకరు ఉచితాలను ఇస్తామంటూ పోటీపడుతున్నారు. చిత్తశుద్ధిలేని హామీలతో మరో మారు ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారు. 76 సంవత్సరాల స్వతంత్ర్య భారతంలో నేటికి ప్రజల బ్రతుకుల్లో ఎలాంటి మార్పూ లేదంటూ ఆజాద్ లేఖలో తెలిపారు.

## గగన్‌యాన్‌కు మహిళా టెస్ట్ పైలట్లు కావాలి

- భవిష్యత్‌లో వారు అందుబాటులోకి వస్తారు: ఇస్రో చైర్మన్



తిరువనంతపురం, అక్టోబర్ 24, (మనం న్యూస్): మానవసహిత గగన్‌యాన్ ప్రాజెక్టులో పాలుపంచుకునేందుకు మహిళా ఫైటర్ టెస్ట్ పైలట్లు అవసరమని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ సోమనాథ్ తెలిపారు. వారిని భవిష్యత్లో అంతరిక్షంలోకి పంపుతామని చెప్పారు. వచ్చే ఏడాది మానవరహిత గగన్ యాన్ వ్యోమనౌకలో మహిళా హ్యూమనాయిడ్ రోబోను పంపిస్తామన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశంవ్యోమగాములను నేల నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి పంపి, అక్కడ మూడు రోజులపాటు వారిని ఉంచి తిరిగి భూమికి తీసుకురావడం. ఈ ప్రాజె క్టులో మహిళలను భాగం చేస్తామని ఇస్రో చైర్మన్ సోమనాథ్ చెబుతూ ''ఆ విషయంలో ఎలాంటి సందేహం లేదు. అయితే అర్హులైన మహి ళా అభ్యర్థులు దొరకాలి. ప్రస్తుతానికి వైమానిక దళానికి చెందిన ఫైట ర్ టెస్టు పైలట్లను వ్యోమగాములుగా ఎంపిక చేస్తున్నాం. అయితే మ హిళా ఫైటర్ టెస్టు పైలట్లు మన వద్ద లేరు. భవిష్యత్లో వారు అందుబాటులోకి వస్తే అతివలను రోదసీలోకి పంపడానికి మనకు ఒక మార్గం సుగమమవుతుంది. అంతరిక్షంలో మన శాస్త్రీయ పరిశోధనలు ముమ్మరమయ్యాక రెండో అవకాశం అందుబాటులోకి వస్తుంది. ఆ పరిస్థితుల్లో శాస్త్రవేత్తలే వ్యోమగాములవుతారు. ఈ రూపంలో మహిళలకు మరిన్ని అవకాశాలు వస్తాయి'' అని సోమనాథ్ పేర్కొన్నారు. 2035 కల్లా పూర్తిస్థాయిలో కార్యకలాపాలు నిర్వహించే భారతీయ స్పేస్ స్టేషన్ను అంతరిక్షంలో నిర్మించాలని లక్ష్యంగాపెట్టుకున్నామన్నారు.

# వీహెచ్‌కు షోకాజ్ నోటీసులు..!



హైదరాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): ఆశలకు మాత్రం అడ్డూ అదుపు ఉండదు.. కౌన్ బనేగా కరోడ్‌పతి.. అనేలా.. మై బనేగా సీఎం అంటూ అందరూ ముందే ఉంటారు. ఆశలు, అభిప్రాయాల విషయంలో మాత్రం చాలామంది నేతలు పేర్కొనేది ఏంటంటే.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఫ్రీడం ఇదేనంటూ ఉదహరణగా పేర్కొంటుంటారు. అయితే, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద చిక్కొచ్చిపడింది. ఇప్పటివరకు ఓ లెక్క ఇప్పటి నుంచి మరోలెక్క అనుకుంటున్న పార్టీ అధిష్టానానికి. రాష్ట్ర నేతల మధ్య సమన్వయం లేకపోవడం, అంతర్గత కుమ్ములాటలు పెద్ద తలనొప్పిగా మారాయి. ఈ క్రమంలో వీహెచ్ కామెంట్స్ పార్టీలో మరింత కాకరేపాయి. దీంతో పార్టీ అధిష్టానం సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఉత్తమ్‌పై తీవ్ర విమర్శలు చేసిన వీహెచ్ కు. షోకాజ్ నోటీస్ ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావు.. అంబర్‌పేట్ టికెట్ విషయంలో కాంగ్రెస్ ఎంపీ, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేయడం దుమారం రేపింది. టికెట్లు రాకుండా అడ్డుకుంటున్నారని అసలు రేవంత్ మీద కామెంట్లు చేయించిందే ఉత్తమ్ అంటూ ఆరోపించారు. అంతేకాకుండా తననూ, జగ్గారెడ్డిని పార్టీ నుంచి బయటకు పంపించడానికి కుట్ర చేశారని బ్లాక్ మెయిల్ చేసి పదవులు తెచ్చుకున్నారంటూ ఫైర్ అయ్యారు. అయితే, ఎలాగైనా గెలవాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారిగా మంటలు భగ్గుమనడంతో పార్టీలో ఉన్న అంతర్గత విభేధాలు మళ్లీ బయటపడ్డాయి. సీనియర్ల మధ్య మొదలైన ఈ చిచ్చు అధిష్టానం వరకు వెళ్లింది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలపై కాంగ్రెస్ హైకమాండ్ సీరియస్ అయ్యింది. నేతలకు వార్నింగ్ ఇస్తూ ఏఐసీసీ మంగళవారం కీలక ప్రకటన జారీ చేసింది. కాంగ్రెస్ నేతలు, పార్టీపై విమర్శలు వద్దంటూ ఆదేశించింది. టికెట్ల కేటాయింపుపై సంప్రదింపులు జరుగుతున్నాయని.. పార్టీకి వ్యతిరేకంగా బహిరంగంగా మాట్లాడొద్దంటూ ఆదేశాలిచ్చింది. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తేవాలన్న అధిష్టానం పార్టీ నేతలంతా సమన్వయంతో ఉండాలని లేకుంటే వేటు తప్పదంటూ ఇన్‌డైరెక్టుగా హెచ్చరించింది. అయితే, అధిష్టానం ఆదేశాలతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు. సైలెంట్ అవుతారా. లేదా అనేది వేచిచూడాల్సి ఉంది. అయితే, తెలంగాణ ఎన్నికల్లో భాగంగా ఇటీవల 55 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ మొదటి జాబితాను ప్రకటించింది. అనంతరం అసంతప్తులు ఎక్కువయ్యాయి. దీనికోసం సీనియర్ నేత జానారెడ్డి తో సహా నలుగురు నేతలతో కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిలక్ష్యం అసంతప్తులను బుజ్జగించడమే. అయితే, కమిటీ వేసిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారిగా అలజడి మొదలైంది. వీహనుమంతరావు లాంటి సీనియర్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేయడంపై పార్టీ అధిష్టానం మరింత సీరియస్ అయినట్లు తెలుస్తోంది.

# కాళేశ్వరం ఆయకట్టుకు ధోకా లేదు

- పిల్లర్ కుంగినా.. నీళ్ల పంపింగ్ ఆగదు
- బరాజ్లో కాఫర్ డ్యామ్ నిర్మించే అవకాశం
- యథావిధిగా ఈ ఏడాది కూడా సాగునీరు
- ఇప్పటికే నిండుగా జలాశయాలు
- ఇంజినీరింగ్ నిపుణుల భరోసా



హైదరాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): మేడిగడ్డ బరాజ్లోని పిల్లర్ కుంగుబాటు వల్ల కాళేశ్వరం ఆయకట్టుకు ఎలాంటి ధోకా లేదని, యథావిధిగా సాగునీటిని అందించే అవకాశమున్నదని ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులు చెప్తున్నారు. ఇప్పటికే ప్రాజెక్టు పరిధిలోని అన్ని రిజర్వాయర్లలో ఆయకట్టుకు కావాల్సిన నీరు అందుబాటులో ఉన్నది. అవసరమైతే మేడిగడ్డ నుంచి కూడా పంపింగ్ చేసుకునే అవకాశమున్నదని, అందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని వివరిస్తున్నారు. మేడిగడ్డ వద్ద లక్ష్మీ బరాజ్కు సంబంధించి 7వ బ్లాక్లోని 20వ పిల్లర్ కుంగుబాటుకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యగా బరాజ్లోని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీనిపై పలువురు, పలు రకాలుగా ప్రచారం చేస్తూ.. ఆయకట్టుకు నీరందని పరిస్థితి నెలకొందని వదంతులను వ్యాపింప జేస్తున్నారు. దీనిపై పలువురు ఇరిగేషన్ ఉన్నతాధికారులను సంప్రదించగా మేడిగడ్డ బరాజ్ సంఘటనతో కాళేశ్వరం ఆయకట్టుకు ఎలాంటి ధోకా లేదని వారు తేల్చిచెప్పారు.

### గత ఏడాది 34టీఎంసీలు

మేడిగడ్డ బరాజ్ నుంచి గత ఏడాది యాసంగి సీజన్కు 34టీఎంసీల నీటిని మళ్లించారు. రాజరాజేశ్వర జలాశయం, అక్కడి నుంచి ఎగువన ఉన్న అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్ తద్వారా నిజాంసాగర్, ఇక దిగువన ఎల్ఎండీతోపాటు అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్-2లో చివరి ఆయకట్టు ప్రాంతమైన సూర్యపేట వరకు సాగునీటిని సరఫరా చేశారు. ప్రస్తుతం మేడిగడ్డలో పరిణామం కారణంగా నీటిని దిగువకు విడుదల చేస్తున్నప్పటికీ కాళేశ్వరం ఆయకట్టుకు ఎలాంటి ఇబ్బంది లేదని ఇరిగేషన్ ఉన్నతాధికారులు భరోసా ఇస్తున్నారు. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన అన్ని రిజర్వాయర్లలో సామర్థ్యం మేరకు నీరు నిల్వ ఉన్నదని, యాసంగి అవసరాలు తీరిపోతాయని అంటున్నారు. మేడిగడ్డ నుంచి కూడా నీటిని మళ్లించేందుకు ఎలాంటి ఇబ్బంది లేదని వారు స్పష్టం చేస్తున్నారు.

### మేడిగడ్డ నుంచీ పంపింగ్‌కు అవకాశం

పిల్లర్ కుంగిపోయినప్పటికీ లక్ష్మీబరాజ్ నుంచి నీటిని మళ్లించేందుకు అన్నివిధాలుగా అవకాశాలున్నాయని ఇంజినీరింగ్ అధికారులు వెల్లడించారు. మేడిగడ్డ వద్ద సీ లెవల్ 89 మీటర్లని, పంపింగ్ 92 మీటర్ల ఎత్తు నుంచి చేస్తున్నారని. దాదాపు 3-4మీటర్ల ఎత్తులో నీటిని మెయింటైన్ చేయగలిగితే ఎత్తిపోసుకోవచ్చని, అందుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని వివరించారు. ప్రస్తుతం లక్ష్మీబరాజ్ వద్ద 7వ బ్లాక్లోని పిల్లర్లను కవర్ చేస్తూ కాఫర్ డ్యామ్ను నిర్మించే అవకాశముందని, తద్వారా నీటిని నిర్దేశిత ఎత్తు మేరకు నిల్వ చేసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. కాఫర్ డ్యామ్ను నిర్మించి పంపింగ్ చేసుకోవడంతోపాటు, బరాజ్ పునరుద్ధరణ పనులను కూడా చేపట్టేందుకు ఎల్అండ్టీతో కలిసి ఇప్పటికే ప్రణాళికలను రూపొందిస్తున్నామని తెలిపారు.

వీలైనంత త్వరగా పునరుద్ధరణ పనులు పూ ర్తిచేస్తామని, అదే సమయంలో ఈ సీజన్కు సంబంధించి సాగునీటిని కూ డా అందిస్తామని ఇరిగేషన్ అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## మేడారం జాతర పనులకు 'కోడ్' అడ్డంకులు

హైదరాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): మేడారం మహాజాతర ముహూర్తం సమీపిస్తున్నా.. పనులు ప్రారంభం కాకపోవడంతో సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. పనుల కోసం రూ.75 కోట్లను ప్రకటించిన ప్రతిపాదనలకు సర్కార్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎన్నికల షెడ్యూల్ కూడా వెలువడ డంతో నిధుల విడుదలకు ఆటంకం ఏర్పడిందనే చెప్ప వచ్చు. ప్రసిద్ధి చెందింది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ మహా జాతర. ఆద్యంతం కోలాహలంగా జరుగుతుంది. వనంలో కొలువైన తల్లులు జనంలోకి వచ్చే వేళ మేడారం జన సంద్రమవుతుంది. సమ్మక్క, సారల మ్మలను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్ గఢ్, మ హారాష్ట్ర, ఝూరండ్ వంటి తదితర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తారు. జంపన్నవాగులో స్నానాలను ఆచరించివనదేవతలను దర్శించుకుంటారు. బంగారాన్ని కానుకగా సమర్పించి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటారు.ప్రతి రెండేళ్లకోసారి ఎంతో వైభవంగా జరిగే మేడారం మహా జాతర వచ్చే ఏడాది ఫిబ్రవరి నెల 21న ప్రారంభమై. 24న ముగుస్తుంది. కోటిన్నరకుపైగా భక్తులు జాతరకు తరలివస్తారు. ఇందుకో సంప్రతిసారి ఆరు నెలల ముందు నుంచే అధికారులు పనులను ప్రారంభిస్తారు. ఈసారి రూ. 75 కోట్లతో 21 శాఖల అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేసి సర్కార్ ఆమోదం కోసం పంపినా ఆమోదం కాలేదు. నిధుల విడుదల కాకపోవడంతో జాతర పనులకు మోక్షం కలుగలేదు. నిధుల విడుదలకు ఎలక్షన్ కోడ్ అడ్డంకే అసలు కారణం. దీంతో జాతర పనులు అన్నీ ఎక్కడివక్కడే అలాగే ఆగిపోయాయి. వరదల కారణంగా గతంలో చేసిన నిర్మాణాలు, రహదారులు దెబ్బతిన్నాయి. విద్యుత్ స్తంభాలు పడి పోయాయి. వీటిని మరమ్మతు చేస్తూనే. నీటి ట్యాంకులు, స్నానపు ఘట్టాలు, కల్యాణ కట్టలు, భక్తులకు షెడ్లు, మరుగుదొడ్లు నిర్మించాలి. ఇంకా ఆలయానికి రంగులు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి తదితర పనులు ఇంకా పూర్తి చేయాల్సి ఉంది. ఇంకా పనులు ప్రారంభం కాకపోవడంతో. జాతర సమయానికి పండగ పనులు పూర్తి అవుతాయా అనే అ నుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ దఫా ఎన్నికలు రావడంతో ప్రజాప్రతి నిధులు, పనులకు సంబంధించి. ఎలాంటి సమీక్షలు చేయలేదు. ఎన్నికల సంఘం నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకొని. నిధులు కేటాయిస్తే పనులు సకాలంలో పూర్తి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఎన్నికల తరవాత చేపడితే పనులు పూర్తి చేయడానికి సమయం సరిపోదనే అభి ప్రాయం వ్యక్తమవుతుంది. అలాగే జిల్లా అధికారులు సైతం ఎన్నికల క్రతువులో భాగం కావడం కూడా పనుల పురోగతికి అడ్డంకిగా మారింది. మేడారం కోసం ప్రత్యేక అధికారులను నియమిస్తే. పనులు సక్రమంగా జరిగి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడొచ్చని ఆలయ అధికారులు అభిప్రాయపడుతున్నారు. జాతరకు ముందు హడావిడిగా పనులు చేస్తే. నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని అధికా రులు చెబుతున్నారు.

## నేపాల్‌ను వణికించిన భూకంపం

- రిక్టర్‌స్కేల్‌పై 4.1గా నమోదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24, (మనం న్యూస్): పొరుగు దేశమైన నేపాల్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. తాజాగా మంగళవారం ఉదయం మరోసారి అక్కడ భూకంపం సంభవించింది. ఈ తెల్లవారుజామున 4:17 గంటల ప్రాంతంలో భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.1గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. నేపాల్ రాజధాని ఖాట్మండుకు సమీపంలో భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. మరోవైపు వరుస భూకంపాలతో నేపాల్ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ భూకంపం వల్ల సంభవించిన ప్రాణ, ఆస్తి నష్టం గురించి ఎలాంటి సమాచారం లేదు. కాగా, ఈ నెల తొలి వారంలో కూడా నేపాల్‌ను వరుస భూకంపాలు గడగడలాడించాయి. కేవలం అరగంట వ్యవధిలో ఐదుసార్లు భూమి కంపించింది.

ఆ తర్వాత కూడా పలుసార్లు స్వల్ప స్థా యిలో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఆదివారం కూ డా అక్కడ భూకంపం సంభవించింది. భూకంపం తీవ్రత రిక్ట రు స్కేలుపై 6.1గా నమోదైంది. రాజధాని ఖాట్మండుకు పశ్చిమాన 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధాడింగ్‌లో భూకంపం కేంద్రాన్ని గుర్తించారు.




# డికాక్ డబుల్ సెంచరీ మిస్.. బంగ్లా ఎదుట భారీ స్కోరు

భారత్ వేదికగా జరుగుతున్న వన్డే వరల్ కప్లో తొలి డబుల్ సెంచరీ నమోద వుతుందేమోనని ఆశగా ఎదురుచూసిన క్రికెట్ అభిమానుల ఆశలు అడియాసలయ్యాయి. ముంబైలోని వాంఖెడే వేదికగా బంగ్లాదేశ్తో జరుగుతున్న మ్యాచ్లో దక్షిణాఫ్రికా ఓపెనర్ క్వింటన్ డికాక్.. ద్విశతకానికి దగ్గరగా వచ్చాడు. బంగ్లా బౌలర్లను క్లబ్ స్థాయి బౌలర్ల మాదిరిగా ఆటాడుకున్న డికాక్.. 140 బంతుల్లోనే 15 బౌండరీలు, 7 భారీ సిక్సర్ల సాయంతో 174 పరుగులు సాధించాడు. డికాక్కు తోడుగా కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ (60), ఇంగ్లండ్తో పోరులో శతకంతో విరుచుకుపడ్డ హెన్రిచ్ క్లాసెన్ (49 బంతుల్లో 90, 2 ఫోర్లు, 8 సిక్సర్లు) మరోసారి రెచ్చిపోయాడు. సఫారీ బ్యాటర్ల విజృంభణతో నిర్ణీత 50 ఓవర్లలో దక్షిణాఫ్రికా.. 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 382 పరుగులు చేసింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్కు వచ్చిన సౌతాఫ్రికాకు ఏడో ఓవర్లోనే షాక్ తగిలింది. హెండ్రిక్స్ (12)తో పాటు డసెన్ (1) విఫలమవడంతో సఫారీ జట్టు ఆత్మరక్షణలో పడింది. సింగిల్స్, డబుల్స్ మీదే దృష్టిపెడుతూ డికాక్.. మార్క్రమ్తో కలిసి ఇన్నింగ్స్ను నడిపించాడు. 47 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తిచేసుకున్నాక డికాక్ గేర్ మార్చాడు. 20 ఓవర్లకు ఆ జట్టు వంద పరుగులు పూర్తి చేసుకుంది. మెహిది హసన్ వేసిన 26వ ఓవర్లో ఆఖరి బంతిని బౌండరీకి తరలించిన మార్కరమ్.. 57 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. డికాక్ – మార్క్రమ్లు 137 బంతుల్లో 131 పరుగులు జోడించారు. ఈ జోడీని బంగ్లా సారథి షకిబ్ విడదీశాడు. అతడు వేసిన 30వ ఓవర్ నాలుగో బంతికి మార్క్రమ్.. లిటన్ దాస్కు క్యాచ్ ఇచ్చాడు.

**డికాక్, క్లాసెన్ విధ్వంసం..**

నసుమ్ వేసిన 35వ ఓవర్లో తొలి బంతికి సింగిల్ తీసిన డికాక్ ఈ మెగా టోర్నీలో మూడో సెంచరీ పూర్తిచేశాడు. వంద బంతుల్లో అతడి శతకం పూర్తైంది. మార్క్రమ్ నిష్క్రమించాక క్రీజులోకి వచ్చిన క్లాసెన్తో కలిసి డికాక్ చెలరేగి ఆడాడు. షకిబ్ వేసిన 42వ ఓవర్లో 4, 6, 4 బాది 150 మార్కు దాటిన డికాక్.. డబుల్ కోసం యత్నించాడు. ఆ మేరకు ధాటిగా ఆడినా హసన్ మహ్మూద్ వేసిన 46వ ఓవర్లో తొలి బంతికే భారీ షాట్ ఆడబోయి డీప్లో నజుమ్ అహ్మద్ చేతికి చిక్కాడు. దీంతో 87 బంతుల్లోనే 142 పరుగుల డికాక్ – క్లాసెన్ ల భాగస్వామ్యానికి తెరపడింది. మరోవైపు 34 బంతుల్లోనే అర్థ సెంచరీ చేసిన క్లాసెన్.. డికాక్ నిష్క్రమించాక బ్యాట్ ఝుళిపించాడు. ముస్తాఫిజుర్ వేసిన 47వ ఓవర్లో రెండు భారీ సిక్సర్లు, ఓ బౌండరీ సాధించాడు. ఆఖర్లో క్లాసెన్..చివరి ఓవర్లో తొలి బంతికి సిక్సర్ కొట్టి 90లలోక వచ్చాడు. అతడి సెంచరీకి దగ్గరవుతున్న క్రమంలో.. రెండో బంతికే హసన్ మహ్మూద్ వేసిన స్లో బౌన్సర్ను ఆడబోయి స్వీపర్ కవర్ వద్ద ఉన్న మహ్మదుల్లాకు క్యాచ్ ఇచ్చివెనుదిరిగాడు. డేవిడ్ మిల్లర్.. 15 బంతుల్లోనే 4 భారీ సిక్సర్ల సాయంతో 34 పరుగులతో నాటౌట్గా నిలిచాడు.

## వరల్డ్కప్ గెలిచినంత ఆనందంగా ఉంది



పాకిస్తాన్పై ఆఫ్ఘనిస్తాన్ చారిత్రక విజయం సాధించింది. ఈ విజయంతో ఆఫ్ఘన్ ఆటగాళ్లంతా సంబరాలు చేసుకున్నారు. పాకిస్తాన్పై గెలవడం ఎంతో ఆనందంగా ఉందంటూ మైదానంలోనే డ్యాన్సు కూడా చేశారు. ఇక ఆ జట్టు స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అయితే ప్పా గెలుపు వరల్డ్ గెలిచినంత ఆనందాన్నిచ్చిందన్నాడు. సోమవారం పాకిస్తాన్తో జరిగిన మ్యాచ్లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు అద్భుత విజయం సాధించి వరల్ కప్ టోర్నీలో చరిత్ర సృష్టించింది. పాకిస్తాన్పై ఇది ఆఫ్ఘన్ జట్టుకు వన్డేల్లో తొలి విజయం. ఇక ఈ గెలుపు వరల్కప్ లాంటి పెద్ద టోర్నీలో రావ డంతో ఆఫ్ఘనిస్తాన్ ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. మైదా నంలోనే ఆటగాళ్లంతా తిరుగుతూ సెలబ్రేట్ చేసుకున్నారు. డ్రెస్సింగ్ రూంలో కూడా డ్యాన్సులు చేస్తూ రచ్చరచ్చ చేశారు. ఈ విజయంపై స్పందించిన ఆఫ్ఘన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్.. పాక్పై గెలవడంతో ప్రపంచకప్ గెలిచినట్లు అనిపిస్తోందన్నాడు. 'ఈ మ్యాచ్కు ముందు మేము పాకిస్తాన్ జట్టుతో 7 మ్యాచ్లు ఆడాం. ఒక్కటీ గెలవలేదు. కానీ సోమవారం జరిగిన మ్యాచ్లో పాక్పై సూపర్ విక్టరీ సాధించాం. ఈ గెలుపు మాకు ప్రపంచకప్ గెలిచినంద ఆనందాన్ని స్తోంది. ఈ విజయంతో మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది' అని రషీద్ చెప్పుకొచ్చాడు. తొలుత ఆఫ్ఘన్ బౌలర్ల దెబ్బకు పాకిస్తాన్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 282 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆ తర్వాత టార్గెట్ ఛేజింగ్లో ఆఫ్ఘన్ బ్యాటర్లు అదరగొట్టారు. ఓపెనర్లు ఇబ్రహీం జద్రాన్ (87), రహమానుల్లా గుర్బాజ్ (65) సూపర్ ఓపెనింగ్ ఇవ్వగా.. రహమత్ షా (77 నాటౌట్) చివరి వరకు క్రీజులో పాతుకుపోయి జట్టుకు విజయా న్నందించాడు. దీంతో 283 పరుగుల టార్గెట్ను కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 49 ఓవర్లలో ఆఫ్ఘన్ ఛేదించింది. కాగా.. ఆఫ్ఘన్ జట్టు 30వ తేదీన పూణే వేదికగా శ్రీలంకతో తలపడబోతోంది.

## నాలుగేండ్ల నుంచి అతడు నేర్చుకుంది శూన్యం..
## పాక్ సారథిపై మాజీల ఆగ్రహం



అఫ్గానిస్తాన్పై ఓటమి పాకిస్తాన్ క్రికెట్లో తీవ్ర చర్చకు దారి తీసింది. కెప్టెన్ బాబర్ ఆజమ్ లక్ష్యంగా మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పిస్తున్నారు. బాబర్ సారథ్యంపై ఆ జట్టు మాజీ సారథులు వసీం అక్రమ్, మిస్బా ఉల్ హక్, షోయబ్ మాలిక్, మోయిన్ ఖాన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేండ్ల నుంచి బాబర్ పాకిస్తాన్ జట్టుకు సారథిగా ఉంటున్నా ఓటముల నుంచి అతడు నేర్చుకున్నది శూన్యమని విమర్శించారు. కెప్టెన్సీ రోల్కు అతడు ఎంతమాత్రమూ అర్హుడు కాదని వాపోయారు. పాకిస్తాన్ ఓటమి తర్వాత పాకిస్తాన్లోని 'ఎ స్పోర్ట్స్' ఛానెల్లో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న అక్రమ్ మాట్లాడుతూ.. ' పీసీబీ ఛైర్మన్, సెలక్టర్లు, కోచ్లు.. అందరూ ఈ ఓటమికే బాధ్యులే..' అని చెప్పాడు. షోయబ్ మాలిక్ స్పందిస్తూ.. 'ఒక జట్టుకు కెప్టెన్ అంటే చాలా బాధ్యతగా వ్యవహరించాలి. బ్యాటర్గా బాబర్ ఆజమ్ బాగానే ఆడుతున్నాడు. అందులో ఏ సందేహమూ లేదు. కానీ సారథిగా మాత్రం అతడు పనికిరాడు..' అని కామెంట్స్ చేశాడు. మరో మాజీ సారథి, వికెట్ కీపర్ బ్యాటర్ అయిన మోయిన్ ఖాన్ మాట్లాడుతూ.. 'బాబర్ గత నాలుగేండ్లుగా జట్టును నడిపిస్తున్నాడు. దాదాపు పెద్ద ఈవెంట్స్లో అతడు సారథిగా వ్యవహరిస్తున్నా ఒక్కటంటే ఒక్క విషయం కూడా తన తప్పుల నుంచి నేర్చుకోవడం లేదు..' అని చెప్పాడు. ఇక మ్యాచ్లో భాగంగా ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి తెచ్చి వారిని ఔట్ చేసే వ్యూహాలను అమలుచేయడంలో బాబర్ విఫలమవుతున్నాడని మిస్బా ఉల్ హక్ అన్నాడు. 'కొత్త బ్యాటర్ క్రీజులోకి వచ్చినప్పుడు అతడిపై ఒత్తిడి పెంచేందుకు గాను పటిష్టమైన వ్యూహాలతో ముందుకు వెళ్లాలి. కానీ బాబర్ మాత్రం అలాంటిదేమీ చేయడం లేదు. బ్యాటర్ చుట్టూ ఫీల్డర్ల మోహరింపు లేదు. అలాంటి వ్యూహాలను కచ్చితంగా అమలు చేయాలి. అఫ్గానిస్తాన్తో మ్యాచ్లో బాబర్ వ్యూహాల లోపం స్పష్టంగా కనిపించింది..' అని మిస్బా తెలిపాడు. వ్యూహాల గురించి చర్చ రాగా మిస్బా చెప్పినదానికి కొనసాగింపుగా అక్రమ్ మాట్లాడుతూ..'అఫ్గాన్తో మ్యాచ్లో 45వ ఓవర్లో స్పిన్నర్తో బౌలింగ్ వేయించడం చెత్త ఆలోచన. అప్పటికీ షహీన్తో పాటు హరీస్కూ తలా రెండు ఓవర్లున్నాయి. హసన్ అలీకి ఒక ఓవర్ ఉంది. కానీ బాబర్.. బంతిని స్పిన్నర్కు ఇచ్చాడు. ఒసామా మిర్ ఆ ఓవర్లో 11 పరుగులిచ్చాడు..' అని ఆగ్రహం వ్యక్తం చేశాడు. అప్పుడు మిస్బా స్పందిస్తూ.. 'స్పిన్నర్లే కాదు. మన పేసర్లు కూడా ధారాళంగా పరుగులిస్తున్నారు. హరీస్ రౌఫ్ లయ కోల్పోయి దాదాపు అతడు వేసిన ప్రతి ఫస్ట్ ఓవర్లో 18 నుంచి 25 పరుగులు సమర్పించుకున్నాడు' అని అన్నాడు.

## శ్రీదేవిలా శ్రీలీల..
## దిల్ రాజు ఫిదా




మనం సినిమా
manamcinema



## అందుకే చిత్ర పరిశ్రమ స్పందించలేదు

చిత్ర పరిశ్రమకు చెందిన వారంతా కళాకారులే తప్ప రాజకీయ నాయకులు కాదని, రజనీకాంత్లాంటి వారు కూడా రాజకీయ పరిణామాలపై మాట్లాడలేరని, ఒకవేళ వారు మాట్లాడితే చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురవుతాయని ప్రముఖ హీరో, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. హైదరాబాద్లో మంగళవారం నిర్వహించిన ఓ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్లో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై చిత్ర పరిశ్రమ ఎందుకు స్పందించలేదనే ప్రశ్నకు ఆ వేదికపై సమాధానమిచ్చారు. ప్రపంచంలో చోటు చేసుకునే ప్రతి సంఘటనపై చిత్ర పరిశ్రమ అభిప్రాయాలు కావాలని చాలామంది కోరుతుంటారని, అది తేలికైన విషయం కాదని పేర్కొన్నారు. వినోదం లేకుండా జీవితం లేదని, అందులో సినిమా సింహభాగం తీసుకుంటుందని పేర్కొన్నారు. సినిమా సమాజాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. రఘుపతి వెంకయ్య నాయుడు, గూడవల్లి రామబ్రహ్మంలాంటి సినీ పెద్దల ప్రతిభ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## వశిష్ఠ-చిరంజీవి మెగా 156 మూవీ లాంఛ్..



మెగా 156 టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో సినిమా ప్రకటించాడని తెలిసిందే. అయితే ఇప్పటివరకు మెగా 157గా వార్తల్లో నిలిచిన ఈ ప్రాజెక్ట్ ఇక నుంచి మెగా 156గా మారింది. దసరా శుభాకాంక్షలతో ఈ మూవీని పూజా కార్యక్రమాలతో ఘనంగా లాంఛ్ చేశారు. దర్శకేంద్రుడు కే.రాఘవేంద్రరావు ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి, డైరెక్టర్ వశిష్ఠ, చంద్రబోస్, నిర్మాతలతోపాటు డైరెక్టర్లు వివి వినాయక్, మారుతి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ఫొటోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఓపెనింగ్ డేన మ్యూజిక్ సిట్టింగ్ పనులు కూడా మొదలయ్యాయి. స్టూడియోలో కీరవాణి, చంద్రబోస్ మ్యూజిక్ సిట్టింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాలో ఆరు పాటలుంటాయన్నారు ఎంఎం కీరవాణి. ఈ మూవీ నుంచి ఇప్పటికే కాన్సెప్ట్ పోస్టర్ లాంఛ్ చేయగా.. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సోషియా ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయని చాలా రోజుల క్రితమే అప్డేట్ అందించారు. మీ అందరికీ సినిమాటిక్ అడ్వెంచర్ను అందించడానికి మేమంతా సిద్ధం.. అంటూ డైరెక్టర్ వశిష్ఠ సినిమా అనౌన్స్మెంట్ నుంచి సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు. ఈ మూవీని లీడింగ్ బ్యానర్ యూవీ క్రియేషన్స్ తెరకెక్కిస్తోంది. మెగా 156 చిత్రానికి చోటా కే నాయుడు డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ.. కాగా యూవీ క్రియేషన్స్ బ్యానర్పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.

ఈ మూవీకి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అంది స్తున్నారు. ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్ రోల్లో ఎవరు కనిపించబోతున్నారన్నది క్లారిటీ రావాల్సి ఉంది. చిరం జీవి మరోవైపు బంగార్రాజు ఫేం కళ్యాణ్ కృష్ణ కురసాల దర్శకత్వంలో ఓ సినిమాకు సైన్ చేశాడని తెలిసిందే. ముందుగా వచ్చిన వార్తల ప్రకారం చిరంజీవి కూతురు సుస్మిత హోం బ్యానర్లో చేస్తున్న మరో సినిమాకు మెగా 156 వర్కింగ్ టైటిల్ పెట్టగా.. ఈ టైటిల్ కాస్తా వశిష్ఠ మూవీకి మారింది. ఈ నేపథ్యంలో సుస్మిత కొణిదెల –విష్ణు ప్రసాద్ హోం బ్యానర్ గోల్ బాక్స్ ఎంటర్టైన్మెంట్లో చిరు చేయబోతున్న సినిమాకు మెగా 157పేరు ప్రచారంలోకి రానుందని తెలుస్తోంది.

నందమూరి బాలకృష్ణ భగవంత్ కేసరి ప్రస్తుతం థియేటర్స్లో సందడి చేస్తోంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లు రాబడుతోంది. భగవంత్ కేసరి పాత్రలో బాలయ్య ప్రేక్షకులని అలరిస్తే విజ్జి పాప పాత్రలో శ్రీలీల సర్ ప్రైజ్ చేస్తోంది. ముఖ్యంగా శ్రీలీల నటనకు చాలా మంది ఫిదా అవుతున్నారు. తాజాగా నిర్మాత దిల్ రాజు ఈ చిత్రం విజయోత్సవ వేడుకలో పాల్గొని శ్రీలీలపై ప్రసంశలు కురిపించారు. నటిగా శ్రీలీలకు మంచి భవిష్యత్తు ఉంది. ఈ సినిమా విడుదలకు ముందు వరకు శ్రీలీల అంటే డ్యాన్స్ అనేవారు. కానీ, ఇందులోని ఆమె నటన జయసుధ, జయప్రద, శ్రీదేవిలను గుర్తు చేసింది. హీరోయిన్గా శ్రీలీల గొప్ప స్థాయికి వెళుతుంది అని చెప్పుకొచ్చారు దిల్ రాజు. ఇక ఈ ఈవెంట్లో దర్శకుడు అనిల్ రావిపూడి భగవంత్ కేసరి సీక్వెల్పై క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ సినిమాకి సీక్వెల్ తీసే ధైర్యం నాకు లేదు. ఈ బరువు మోసినందుకే చాలా నలిగిపోయా. సీక్వెల్ తీయగలిగే శక్తిని బాలకృష్ణ గారు నాకిస్తే వెంటనే తీస్తా అని చెప్పారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.